# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 108 | గురువారం 17 -04 -2025 | పేజీలు : 12 | వెల-6


## అమరావతికి రూ. 47,000 కోట్లు అవసరం

### ఆంధ్రప్రదేశ్ అవసరాలు

1. పోలవరం-బనకచర్ల అనుసంధానం
2. తాగునీటి ప్రాజెక్టులు
3. ఐదు పర్యాటక హబ్‌లు(అమరావతి, విశాఖపట్నం, అరకు, తిరుపతి, రాజమహేంద్రవరం) ఐఐటీ తిరుపతిలో ఇంక్యుబేషన్ సెంటర్, బుద్ధిస్ట్ సర్క్యూట్, అమరావతిలో జాతీయ మ్యూజియం, విశాఖపట్నంలో వరల్డ్ క్లాస్ కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు
4. నాలెడ్జ్ ఎకానమీలో భాగమైన క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టు, స్కిల్ డెవలప్మెంట్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, 100 శాతం అక్షరాస్యత
5. పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు, మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కులు, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు, ఇన్‌ల్యాండ్ వాటర్ వేలు, రహదారులు
6. అమరావతి, విశాఖపట్నం, తిరుపతి రీజనల్ గ్రోత్ సెంటర్లు... ఈ ప్రాజెక్టులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి గ్రాంట్లు ఇచ్చేలా సిఫార్సులు చేయాలని ఆర్థిక సంఘాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు.




రాజధాని అమరావతికి ఇంకా రూ. 47వేల కోట్లు అవసరమవుతాయని 16వ ఆర్థిక సంఘానికి సీఎం చంద్రబాబు వెల్లడించారు. రాజధానిలో మౌలిక సదుపాయాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు రూ. 77,249 కోట్లు అవసరం కాగా... వరల్డ్ బ్యాంక్, హడ్కో కేఎఫ్‌డబ్ల్యూ డెవలప్మెంట్ బ్యాంక్ ద్వారా ఫండింగ్ రూ. 31,000 కోట్లు సమకూరాయని తెలిపారు. ఇంకా కావాల్సిన నిధులు రూ.47,000 కోట్లు అని వివరించారు

## గంటా శ్రీనివాసరావుకు టీడీపీ హైకమాండ్ హెచ్చరిక

విశాఖ నుంచి విజయవాడకు హైదరాబాద్ మీదుగా రావాల్సి వచ్చిందన్న గంటా

అమరావతికి హైదరాబాద్ మీదుగా వెళ్లాల్సి రావడం బాధాకరమని వ్యాఖ్య

ఇదీ విశాఖ విమాన ప్రయాణికుల దుస్థితి అని ఆవేదన



2లో



## టీసీఎస్ గేమ్ చేంజర్

### రాష్ట్ర ఐటీ రంగానికి చోదక శక్తి
### ఐటీ హబ్‌గా విశాఖపట్నం
### ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాలు: లోకేశ్

ఐటీ రంగంలో రాష్ట్ర గేమ్ చేంజర్‌గా టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్) మారుతుందని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. విశాఖలో 21.6 ఎకరాల భూమిని టీసీఎసకు కేటాయించడంతో రాష్ట్ర ఐటీ రంగానికి ప్రత్యేక శక్తి వచ్చిందన్నారు. ఐటీ హబ్‌గా విశాఖ రూపుదిద్దుకుంటోందని పేర్కొన్నారు. రానున్న ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ఐటీ రంగాన్ని విస్తృతం చేసే చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. ఎన్నికల సమయంలో రాష్ట్రంలో ఐదేళ్లలో 20 లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని చంద్రబాబు ఇచ్చిన హామీని నెరవేరుస్తామని తెలిపారు. ఇందులో భాగంగా ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు కార్యాచరణను రూపొందిస్తున్నామని లోకేశ్ పేర్కొన్నారు. గడచిన ఐదేళ్లు రాష్ట్రంలో ఐటీ రంగం ఉనికి లేకుండా పోయిందని, కూటమి హయాంలో రాష్ట్రంలో సాంకేతిక రంగాన్ని విస్తరిస్తామని తెలిపారు.



## దార్శనికుడు చంద్రబాబు

### సమస్యలపై ఆయనలా ప్రజంటేషన్ ఇచ్చే నాయకులు అరుదు
### నిధుల పంపిణీపై ప్రతిపాదనలు ఇచ్చారు
### జనాభా ప్రాధాన్యం తగ్గించాలని కోరారు
### ప్రత్యేక హెూదాకు ఇప్పుడు స్థానం లేదు
### అరవింద్ పనగారియా వెల్లడి

2లో

"మీ ముఖ్యమంత్రి దార్శనికుడు. వచ్చే పాతికేళ్లలో దేశం ఎలా ఉండాలనేది ఆయన కలలుగంటారు. 2047నాటి స్వరా?ంధ్రప్రదేశ్‌ను ఇప్పుడే చంద్రబాబు ఊహిస్తారు" అంటూ 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగారియా వ్యాఖ్యానించారు. విజయవాడకు వచ్చిన ఆయన బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. "గత తొమ్మిది నెలలుగా పలు రాష్ట్రాల్లో పర్యటిస్తున్నాం. ఇప్పుడు ఏపీకి వచ్చాం. మా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రితో సమావేశమయ్యాం. అమరావతి రాజధాని, దాని చరిత్ర, ప్రాజెక్టుల గురించి సమగ్రంగా ఆయన ప్రజంటేషన్ ఇచ్చారు. నేను 2015లో

## పవన్ కల్యాణ్, మార్క్ శంకర్‌పై అసభ్య పోస్టులు

2లో

పోలీసుల అదుపులో

కర్నూలు జిల్లా వాసి

నిందితుడు అల్లు అర్జున్ అభిమానిగా గుర్తింపు



## తూర్పున అతలాకుతలం

ఒంగోలును ముంచెత్తిన వాన

ఇతర ప్రాంతాల్లోనూ మోస్తరు నుంచి భారీగా

ఉరుములు, మెరుపులతో పిడుగులు

భయకంపితులైన జనం

దర్శి ప్రాంతంలో నేలవాలిన పంటలు

200 గ్రామాల్లో ఉపాధి పనులకు బ్రేక్

2లో





## రుణ సంబరం

ఒంగోలులోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం

ఎస్సీ కార్పొరేషన్ ద్వారా యూనిట్ల ఏర్పాటు

1,305 మంది లబ్ధిదారులు

రూ.54.61 కోట్ల రుణాలు

నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించే దిశగా అడుగులు

జనరిక్ మందుల దుకాణాలు.. డ్రోన్లు, రవాణా వాహనాలు

ప్రారంభమైన దరఖాస్తు ప్రక్రియ

2లో

రాష్ట్రంలో కూటమి సర్కారు అధికారంలోకి రాగానే గత వైసీపీ ప్రభుత్వం రద్దుచేసిన పథకాలన్నింటినీ పునఃప్రారంభిస్తోంది. అందులో భాగంగానే ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించే ప్రక్రియను చేపట్టింది. గత వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి

## రేషన్ బియ్యం అక్రమ గోదాములపై బుధవారం రాత్రి 9.30 గంటల సమయంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్వయాన అధికారులతో కలిసి మెరుపు దాడి



## జపాన్ చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డి

ఘనస్వాగతం పలికిన ప్రవాస తెలంగాణ వాసులు

భారత ఎంబసీలో రేవంత్ బృందానికి విందు

రాయబారి షిబు జార్జ్‌తో ముఖ్యమంత్రి భేటీ

నేడు హైదరాబాద్ మెట్రోపై జైకాతో సమావేశం



# గంటా శ్రీనివాసరావుకు టీడీపీ హైకమాండ్ హెచ్చరిక

విశాఖపట్నం విమాన ప్రయాణికుల దుస్థితిపై మాజీ మంత్రి, టీడీపీ నేత గంటా శ్రీనివాసరావు చేసిన ట్వీట్ చర్చనీయాంశంగా మారింది. విమాన సర్వీసులపై గంటా చేసిన వ్యాఖ్యలు వైసీపీ చేతికి ఆయుధాన్ని అందించినట్టయింది. 'ఆంధ్ర %శీ% ఆంధ్ర %జఖు% తెలంగాణ' అంటూ గంటా ట్వీట్ చేశారు. ఈ వ్యాఖ్యలపై టీడీపీ హైకమాండ్ సీరియస్ అయింది. ఏదైనా ఉంటే పార్టీ ద ృష్టికి తీసుకురావాలని... లేనిపక్షంలో విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా మనవారే కదా... ఆయనకు ఫోన్ చేయవచ్చు కదా అని ప్రశ్నించింది. ఇలాంటి ఘటనలు మరోసారి పునరావ ృతం కాకుండా చూసుకోవాలని హితవు పలికింది.

**గంటా చేసిన ట్వీట్ ఇదే:**

**"ఆంధ్ర తెలంగాణ.** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధాని విశాఖ నుంచి ఆంధ్రప్రదేశ్ పరిపాలన రాజధాని అమరావతికి చేరాలంటే తెలంగాణ రాజధాని హైదరాబాద్ మీదుగా వెళ్లాల్సి రావడం బాధాకరం. ఉదయం 8 గంటలకు విశాఖ ఎయిర్ పోర్టుకు వచ్చిన నేను... విమానంలో హైదరాబాద్ ఎయిర్ పోర్టుకు చేరి అక్కడి నుంచి విజయవాడ విమానం క్యాచ్ చేసి గన్నవరం ఎయిర్ పోర్టులో దిగేసరికి మధ్యాహ్నం 1 గంట అయ్యింది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారితో సాయంత్రం సమావేశం కావడానికి విశాఖ నుంచి బయలుదేరిన సీఐఐ, ఫిక్కీ వంటి ట్రేడ్ ప్రతినిధులు కూడా నాలానే హైదరాబాద్ మీదుగా విజయవాడ చేరారు. విశాఖ – విజయవాడ మధ్య ఉదయం వేళల్లో నడిచే రెండు విమానాలు రద్దు చేయడంతో ఈ పరిస్థితి వచ్చింది. దురద ృష్టవశాత్తు ఈరోజు మంగళవారం కావడంతో వందేభారత్ రైలు కూడా లేకపోవడంతో రెండు విమానాలు మారి విజయవాడ చేరాల్సి వచ్చింది. ఇదీ విశాఖ విమాన ప్రయాణీకుల దుస్థితి" అని గంటా ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ పై హైకమాండ్ సీరియస్ అయింది.

# తూర్పున అతలాకుతలం

జిల్లాలోని తూర్పుప్రాంతాన్ని బుధవారం ఉదయం అకాల వర్షం ముంచెత్తింది. ఒంగోలు, సంతనూతలపాడు, కొండపి నియోజకవర్గాల్లోని పలు మండలాలతోపాటు దర్శి ప్రాంతంలోనూ ఒక మోస్తరు నుంచి భారీవాన కురిసింది. ఒంగోలు నగరంలో తెల్లవారుజామున వర్షం దంచికొట్టింది. దర్శి ప్రాంతంలో పంటలు దెబ్బతిన్నాయి. జిల్లాలో పదిరోజుల నుంచి ఎండల తీవ్రత పెరిగింది. అదేసమయంలో నిత్యం ఏదో ఒక ప్రాంతంలో వర్షం, గాలులు అధికంగా ఉంటున్నాయి. ఈక్రమంలో బుధవారం తెల్లవారుజామున జిల్లా తూర్పుప్రాంతంలో దాదాపు రెండు, మూడు గంటల పాటు పెద్దఎత్తున ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన వర్షం పడింది. ఒంగోలు నగరాన్ని అయితే వాన ముంచెత్తింది. జిల్లాలో సగటున బుధవారం ఉదయం 10.50 మి.మీ వర్షపాతం నమోదైంది. అందులో అత్యధికంగా ఎస్ఎన్పాడు మండలంలో 60.8 మి.మీ కురవగా ఒంగోలులో 55.4, తాళ్లూరులో 45.8, దర్శిలో 40.80, టంగుటూరులో 28.0, జరుగుమల్లిలో 24.2, కొండపి 22.2, కొత్తపట్నంలో 20.4, మద్దిపాడులో 20.2, ఎన్జీపాడులో 18.4 మి.మీ కురిసింది. మరికొన్ని మండలాల్లో జల్లులు పడ్డాయి.

**నగరం జలమయం**

బుధవారం తెల్లవారుజామున అందరూ నిద్రలేచే సమయంలో ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన వాన కురిసింది. దీంతో జనం భయకంపితులయ్యారు. ప్రత్యేకించి ఒంగోలు నగరంలో తెల్లవారేసరికి ప్రధాన వీధులన్నీ జలమయమయ్యాయి. ప్రధానమైన రోడ్లపై రెండు, మూడు అడుగుల ఎత్తులో నీరు పారింది. మరోవైపు దర్శి నియోజకవర్గంలో ప్రత్యేకించి దర్శి, కురిచేడు మండలాల్లోని పలు గ్రామాల్లో ప్రస్తుతం పొలంలో ఉన్న వరి, మొక్కజొన్న, సజ్జ వంటి పంటలు నేలవాలాయి. చీమకుర్తి, ఎస్ఎన్పాడు, కొత్తపట్నం, సింగరాయకొండ, ఎన్జీపాడు మండలాల్లో కూడా పొలంలో ఉన్న కూరగాయలు, ఇతర పశుగ్రాస పంటలకు నష్టం వాటిల్లినట్లు సమాచారం. అలాగే విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది.

**ఉపాధి పనులకు ఆటంకం**

ఈ వర్షంతో జిల్లాలో ఉపాధి హామీ పనులకు తీవ్ర అంతరాయం కలిగింది. అనేక గ్రామాల్లో బుధవారం పనులు నిలిచిపోయాయి. జిల్లాలోని 715 పంచాయతీల్లో నిత్యం సుమారు లక్షా 10వేల మంది ఉపాధి పనులకు హాజరవుతున్నారు.

బుధవారం వర్షం కారణంగా 212 గ్రామాల్లో పనులు ఆగిపోయాయి. మిగిలిన గ్రామాల్లో సుమారు 84వేల మంది పనులకు వచ్చినట్లు సమాచారం. అంటే వర్షంతో దాదాపు 25వేల మంది ఉపాధి కూలీలు పనులకు వెళ్లే అవకాశం లేకుండా పోయింది


# జపాన్ చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డి

పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా జపాన్‌కు వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేత ృత్వంలోని ప్రతినిధుల బ ృందం బుధవారం ఉదయం టోక్యోకు చేరుకుంది. వారికి విమానాశ్రయంలో అక్కడి ప్రవాస తెలంగాణవాసులు, తెలంగాణ పారిశ్రామికవేత్తలు ఘనంగా స్వాగతం పలికారు. ముఖ్యమంత్రితోపాటు హెచ్ఎండీఏ కమిషనర్ సరఫరాజ్ అహ్మద్, టీజీఐఐసీ మేనేజింగ్ డైరెక్టర్ విష?వర్ధన్‌రెడ్డి, సీఈవో మధుసూదన్‌తోపాటు పలువురు అధికారులు ఈ బ ృందంలో ఉన్నారు. వీరికి జపాన్‌లోని భారత రాయబారి షిబు జార్జ్ బుధవారం విందు ఇచ్చారు. వందేళ్లకుపైగా చరిత్ర కలిగిన టోక్యోలోని ఇండియా హౌస్‌లో జరిగిన ఈ విందుకు కాంగ్రెస్ ఎంపీ రఘువీరారెడ్డితోపాటు తమిళనాడు నుంచి వెళ్లిన డీఎంకే ఎంపీలు కనిమొళి, నెపోలియన్ కూడా హాజరయ్యారు. విందు సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తమిళనాడు ఎంపీలతో పలు అంశాలపై మాట్లాడారు. రాయబారి షిబు జార్జ్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తెలంగాణలో పెట్టుబడుల అనుకూలతలు, సులభతర వాణిజ్య విధానాలను వివరించారు. ఈ నెల 13 నుంచి అక్టోబరు 13 వరకు ఆరు నెలలపాటు జపాన్‌లోని ప్రముఖ నగరం ఒసాకాలో ఎక్స్‌పో-2025 జరుగుతుండగా.. 160కి పైగా దేశాలు ఇందులో పాల్గొంటున్నాయి. ఈ ఎక్స్‌పోలో తెలంగాణ తొలిసారిగా ప్రత్యేక పెవిలియన్ ఏర్పాటు చేసింది. దీనిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. తెలంగాణలో పెట్టుబడుల అవకాశాల గురించి ఈ పెవిలియన్‌లో విదేశీ ప్రతినిధులకు వివరించనున్నారు.

**నేడు 'జైకా'తో మెట్రో మీటింగ్..!** సీఎం రేవంత్‌రెడ్డి బ ృందం గురువారం జపాన్ బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ కో ఆపరేషన్ (జైకా) ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం కానుంది. హైదరాబాద్ మెట్రో రెండో దశ ప్రాజెక్టును పర్యవేక్షిస్తున్న హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి కూడా ఈ సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా మెట్రో రెండో దశ ప్రాజెక్ట్ నిర్మాణంలో అతి పెద్ద భాగస్వామ్యమైన ప్రపంచ బ్యాంకులు సాయం అందించాలని కోరనున్నారు. రెండో దశ ప్రాజెక్ట్‌లో పార్ట్ -ఏ కింద 76.4 కిలోమీటర్ల మేర ఐదు కారిడార్లను నిర్మిస్తున్న విషయం తెలిసిందే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాయింట్ వెంచర్‌గా దీనిని చేపడుతున్నాయి. ఈ ప్రాజెక్ట్‌కు రూ.24,269 కోట్లను కేటాయించారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా 30 శాతం నిధులు రూ.7,313 కోట్లు ఇస్తుండగా, కేంద్ర ప్రభుత్వం 18 శాతం వాటాగా రూ.4,230 కోట్లు భరిస్తుంది. మరో 48 శాతం నిధులను కేంద్ర ప్రభుత్వం పూచీకత్తుగా ఇచ్చే సావరీన్ గ్యారంటీతో జైకా, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ), న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఎన్డీబీ), వంటి ఇంటర్నేషనల్ మల్టీ లేటరల్ సంస్థల నుంచి రూ.11,693 కోట్ల రుణాలను సేకరించనున్నారు. మిగతా 4శాతం పెట్టుబడి రూ.1033 కోట్లను పీపీపీ విధానంలో సమకూర్చుకుంటున్నారు. మొదటి దశ ప్రాజెక్ట్ నిర్మాణంలో ఎల్అండ్‌టీ సంస్థకు రూ.3 వేల కోట్ల వరకు జైకా రుణ సాయం చేసినట్లు తెలిసింది. అయితే కేవలం 2 శాతం వడ్డీతో రుణసాయం అందించే జైకా నుంచి ఎక్కువ మొత్తంలో రుణాలు సేకరించి ప్రాజెక్టును కొనసాగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జపాన్ టూర్‌లో జైకా ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమవుతున్నారు.

# మనసును దోచే రాష్ట్రం సిక్కిం రైల్వే స్టేషన్ లేని రాష్ట్రమిది

మంత్రాలయం ఏప్రిల్16 (నందిదినపత్రిక ప్రతినిధి) అధునాతన కాలంలో టెక్నాలజీనే శాసించే స్థాయిలో ఉండి కూడా ఎందుకు ఆ రాష్ట్రంలో రైల్వే నిర్మాణం సాధ్యం కాలేదని సందేహాలు మెదలుతున్నాయి కదూ..! అందుకు కారణం కూడా లేకపోలేదు లెండీ. భారతదేశం అత్యంత ప్రశంసనీయమైన రైల్వే నెట్ వర్కును కలిగి ఉన్న దేశం. అలాంటి దేశంలో రైల్వే లైన్లు లేని రాష్ట్రం కూడా ఉందంటే నమ్మశక్యంగా లేదు కదా! ఈ రాష్ట్రం మన హిమాలయాల ఒడిలో ఉంది. సినిమా వాళ్ళ ఫేమస్ లొకేషన్ పాయింటు కూడా ఇదే. మంచు కొండల్లో పాట అనగానే మనవాళ్ళు చకచకా వచ్చి వాలిపోయే రాష్ట్రం. అదే నండీ సిక్కిం. ఈరాష్ట్రం చూడటానికి ఎంతో అందంగా ఉంటుంది. ఇక్కడ ఉండి ప్రక ృతి రమ్యతకు ఎలాంటి వారైనా పరవశించి పోవాల్సిందే. అంతలా మంత్రముగ్ధులను చేస్తుంది. పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉండే ఈ రాష్ట్రానికి ఎందుకు రైల్వే సౌకర్యం లేదంటే... అక్కడ ప్రతికూల వాతావరణమే ఇందుకు ప్రధాన కారణం. ఇక్కడి భూభాగంలో అనేక రకాల ప్రక ృతి సవాళ్ళు ఉన్నాయి. నిటారుగా ఉండే లోయలు, ఇరుకైన మార్గాలు, ఎత్తైన పర్వతాల వల్ల రైల్వే లైన్లు నిర్మించడం కాలేదు. అదిగాక ఇక్కడ తరచుగా కొండచరియలు విరిగి పడతాయి. ఇక్కడ ఈ ప్రమాదం అత్యంత సర్వసాధారణం. ఈపరిస్థితుల ద ృష్ట్యా ఇంతవరకు రైల్వే నిర్మాణం ఏర్పాట్లు చేయడం సాధ్యం కాలేదు. అయితే ఇప్పుడు అక్కడ పరిస్థితి క్రమంగా మారింది. 2024లో భారత ప్రధాని మోదీ అక్కడ రైల్వే స్టేషన్ నిర్మాణానికి శంకు స్థాపన చేశారు. నిర్మాణదశలో ఉన్న ఈ సిక్కిం రైల్వే స్టేషన్‌ను టూరిజం, రక్షణ ప్రయోజనాలకు కోసం ఉపయోగిస్తామని రైల్వే మేనేజరు అమర్జిత్ అగర్వాల్. ఇక్కడ సరస్సులు ప్రత్యేక ఆకర్షణ. తప్పక సందర్శించాల్సిన టూరిజం స్పాట్లు కూడా ఈ సరస్సులే. రత్నాలవంటి భూమిలో పొదిగిఉన్న ఆ సరస్సుల సహజ సౌందర్యం మనల్ని కట్టిపడేస్తుంది. పర్యాటకుల వల్ల ఈ రాష్ట్రానికి అధిక ఆదాయం కూడా వస్తోంది. రైల్వేస్టేషన్ లేకపోవడం పర్యాటకులు కూడా దూరప్రాంతాల నుంచి రావాలంటే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయటం వల్ల ఈ రాష్ట్ర ఆదాయం కూడా మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి.



# శ్రీరాముడికి అక్క ఉందా...?

## -ఆమె ఎక్కడ పెరిగింది...? పురాణాల్లో ఆమే గురించి ఏముంది...?

మంత్రాలయం ఏప్రిల్16 పల్లె వెలుగు (ప్రతినిధి) రాముడు, సీత, లక్ష్మణుడు, ఆంజనేయుడు, రావణుడు ఇలా రామాయణంలోని ప్రతిపాత్రల నేపథ్యం గురించి దాదాపు అందరికి తెలిసే ఉంటుంది. కానీ రాముడికి ఓ అక్క ఉందన్న విషయం చాలా తక్కువ మందికి తెలిసి ఉండవచ్చు. అమె పేరు శాంతి. దశరథుడు-కౌసల్యకు పుత్రకామేష్టియాగం కంటే ముందు జన్మించిన సంతానం ఆమె. అంగవైకల్యంతో పుట్టిన ఆ పాపకు శాంత అని పేరు పెట్టి మహర్షుల సలహామేరకు



అంగదేశపు రాజైన రోమపాదుడికి దత్తత ఇచ్చాడు దశరథుడు. అక్కడ సరైన వైద్యంతో శాంత మాములు స్థితికి వస్తుంది. శాంత చాలా అందగత్తె. వేదాలు, హస్తకళలను నేర్పించాడు. యుద్ధ విద్యల్లో ఆరితేరింది. ఇలా ఉండగా ఒకానొక సమయంలో అంగదేశంలో భయంకరమైన కరువు సంభవించింది. అప్పుడు ఆమె రుష్యశ ృంగ మహర్షిని వివాహం చేసుకొంది. ఆయన నిర్వహించిన యజ్ఞంతోనే అంగదేశం కరువు కోరల్లో నుంచి బయట పడింది. వశిష్ట రామాయణం ఆదిపర్వంలో శాంతాదేవి గురించి ప్రస్తావించారు. వాల్మీకి మహర్షి హిమాచల్ ప్రదేశ్ కులు దగ్గర బంజారా ప్రాంతంలో రిష్యశ ృంగుడి ఆలయం ఉంది. ఈ ఆలయంలో శాంతాదేవి విగ్రహం పూజలు అందుకుంటోంది.

# దార్శనికుడు చంద్రబాబు

నీతిఆయోగ్‌లో ఉన్నప్పుడు, చంద్రబాబు స్వఛభారత్ మిషన్‌కు ప్రాతినిధ్యం వహించారు. డిజిటలైజేషన్ కమిటీకి నాయకత్వం వహించారు. బీమ్ అప్లికేషన్, యూపీఐ సిస్టం ఆయన హయాంలోనే అభివ ృద్ధి చెందాయి. ఆర్థిక సంఘం ఎదుట విస్త ృతమైన ప్రజెంటేషన్లు ఇచ్చే ఇద్దరు, ముగ్గురు నాయకుల్లో చంద్రబాబు ఒకరు" అని వివరించారు. ఏపీకి కేంద్రం నుంచి ఇచ్చే వాటా 41శాతం నుంచి 50శాతం వరకు పెంచాలని ఆయన కోరారని తెలిపారు. ప్రత్యేకహోదా అనేది ప్రణాళికాసంఘం ఉన్నప్పుడు ఉండేదన్నారు. ఇప్పుడు దేశంలో ఎక్కడా ప్రత్యేక హోదా ఇవ్వడం లేదని విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొంటున్న సవాళ్లను గుర్తించామన్నారు. రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్న విషయాన్ని సీఎం తమ ద ృష్టికి తెచ్చారని తెలిపారు. ఏపీ సహా రాష్ట్రాల ప్రతిపాదనలపై ఇంకా నిర?యాలు తీసుకోలేదని, విస్త ృత సంప్రదింపుల ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. సమావేశంలో ఆర్థికసంఘం సభ్యులు మనోజ్ పాండా, అన్నే జార్జ్ మాథ్యూ, రాష్ట్ర ఆర్థికశాఖ అదనపు కార్యదర్శి జె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కల్యాణ్, మార్క్ శంకర్‌పై అసభ్య పోస్టులు

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఆయన కుమారుడు మార్క్ శంకర్‌పై సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టులు పెట్టిన కేసులో కర్నూలు జిల్లా గూడూరుకు చెందిన పుట్టపాశం రఘు అలియాస్ పుష్పరాజ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం గుంటూరు జిల్లా ఎస్పీ సతీశ్‌కుమార్ తెలిపిన వివరాలు.. ప్రత్తిపాడుకి చెందిన సాంబశివరావు ఫిర్యాదు మేరకు రఘుని రెస్టు చేశామన్నారు. రఘు.. అల్లు అర్జున్‌కు వీరాభిమాని అని తెలిపారు. 2024 ఎన్నికల సమయంలో అర్జున్ నంద్యాలకు వచ్చి వైసీపీ అభ్యర్థికి మద్దతు తెలిపారు. దీంతో మెగా అభిమానులు అర్జున్‌ని విమర్శించారు. దీంతో రఘు.. మెగా కుటుంబంలోని వ్యక్తులపై అసభ్యకర పోస్టులు పెట్టేవాడని ఎస్పీ పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఈ నెల 8న పవన్ కల్యాణ్ చిన్నకుమారుడు మార్క్ శంకర్‌కు సింగపూర్‌లో అగ్ని ప్రమాదం జరిగిందని, ఇదే అదునుగా మెగా కుటుంబంపై ద్వేషాన్ని వెళ్లగక్కుతూ అనుచిత వ్యాఖ్యలు పోస్టు చేశాడని తెలిపారు.

# రుణ సంబరం

రాగానే ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అప్పటి వరకూ టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన అనేక పథకాలను అటకెక్కించింది. సంస్థను కేవలం బోర్డుకే పరిమితం చేసింది. బడ్జెట్‌లో రూపాయి కూడా కేటాయించకుండా బడుగులకు మొండిచేయి చూపింది. ప్రస్తుత ప్రభుత్వం ఒక్కో పథకాన్ని పునఃప్రారంభిస్తోంది. అందులో భాగంగా జిల్లాలో రూ.54.61 కోట్లతో ఎస్సీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతతో యూనిట్లను ఏర్పాటు చేయించేందుకు ఈనెల 14 నుంచి దరఖాస్తుల స్వీకరణను ప్రారంభించింది. వచ్చేనెల 13వతేదీ వరకూ కొనసాగనుంది. ఈ యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ సొమ్మును విడుదల చేయగా బ్యాంకుల నుంచి మిగిలిన మొత్తాన్ని రుణంగా అందజేస్తారు. యూనిట్ విలువలో 40 శాతం సబ్సిడీగా, 55 శాతం బ్యాంకు నుంచి రుణంగా ఇస్తారు. లబ్ధిదారుడి వాటాగా కేవలం ఐదు శాతం మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది.

**లక్ష్యాలు ఇలా...**

యూనిట్ విలువ రూ.3లక్షలతో 246 మందికి ఆటోలు ఇవ్వనున్నారు.

రూ.8లక్షల యూనిట్ విలువైన నాలుగు చక్రాల ఆటోలు 50 మందికి మంజూరు చేయనున్నారు.

రూ.10లక్షల యూనిట్ విలువ కలిగిన గూడ్స్ ఆటోలు 50మందికి ఇవ్వనున్నారు.

రూ.10 లక్షల యూనిట్ విలువ కలిగిన కార్లు 50మందికి అందజేయనున్నారు.

రూ.10లక్షల యూనిట్ విలువ కలిగిన డ్రోన్లు ఐదుగురు సభ్యులుగా ఉండే 12 గ్రూపులకు అందజేయనున్నారు.

గరిష'ంగా రూ.20లక్షలు ఈవీ చార్జింగ్ యూనిట్‌ను ప్రయోగాత్మకంగా ఒకరికి ఇస్తారు.

జనరిక్ మెడికల్ దుకాణాలు 23మందికి, మెడికల్ ల్యాబ్‌లు 24మందికి, బ్యూటీపార్లర్లు 16 మందికి రూ.5లక్షల యూనిట్‌గా అందజేయనున్నారు. రూ.4లక్షల యూనిట్ విలువతో 41మందికి ఫొటో స్టూడియో, కొబ్బరి పీచుతో వస్తువుల తయారీ యూనిట్లు 41 మందికి, ఆయుర్వేదిక్ మందుల దుకాణాలు 33 మందికి మంజూరు కానున్నాయి. రూ.3.95 లక్షలతో సోలార్ ప్యానెల్ అసెంబ్లింగ్ యూనిట్లను 33మందికి ఇవ్వనున్నారు. జూట్ బ్యాగ్‌ల తయారీ యూనిట్లు 41 మందికి, సోలార్ ఉత్పత్తుల విక్రయం, అమర్చడం యూనిట్లు 33 మందికి రూ.3.95 లక్షలతో అందించనున్నారు. రూ.4లక్షల నుంచి రూ.2.50 లక్షల వరకు యూనిట్ విలువగా పలు యూనిట్లు వందల సంఖ్యలో మంజూరు చేయనున్నారు.

# మహాలక్ష్మి ట్రేడర్స్ లో దొంగతనానికి పాల్పడిన వ్యక్తి, సొత్తు స్వాధీనం.

## వివరాలు వెల్లడించిన డిఎస్పీ తిరుపతి రావు.



కేసముద్రం, ఏప్రిల్ 16(పల్లె వెలుగు: ఏప్రిల్ 8 అర్ధ రాత్రి సమయంలో కేసముద్రం మెయిన్ రోడ్ లోని ఏ మార్ట్ పక్కన గల మహాలక్ష్మి ట్రేడర్స్ కంపెనీలో దొంగతనం జరగగా బుధవారం నిందితుడు, అతని దగ్గర సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు తెలిపారు. బుధవారం ఉదయం బోడ మంచ్య తండ సమీపంలో వాహన తనిఖీలు చేస్తుండగా దొంగతనం చేసిన నేరస్తుడు నెల్లికుదురు మండలం రత్తిరాం తండాకు చెందిన గుగులోతు నవీన్ అను వ్యక్తిని పట్టుకొని సదరు దొంగ నుండి రూ.5 లక్షల కు పైగా నగదు, కొత్త పల్సర్ బైక్, రెండు బంగారం రింగులు, ఒక వెండి బ్రాస్లెట్, ఒక మొబైల్ ఫోను స్వాధీనపరచుకొని నిందితుడిని రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పీ తెలిపారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు, రూరల్ సిఐ సర్వయ్య, సిసిఎస్ సిఐ హతిరాం, సిసిఎస్ ఎస్ఐ తాహేర్ బాబా, కేసముద్రం ఎస్ఐ లు మురళీ ధర్, కరుణాకర్, రాంచందర్, కానిస్టేబుల్ లను జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ అభినందించారు.

# రేషన్ బియ్యం అక్రమ గోదాములపై బుధవారం రాత్రి 9.30 గంటల సమయంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్వయాన అధికారులతో కలిసి మెరుపు దాడి

పాణ్యం మండలం కాటసాని రాంభూపాల్ రెడ్డి గోరుకల్లు తాండ లో అక్రమంగా నిల్వ ఉంచిన 500 రేషన్ బియ్యం,అలాగే తమ్మరాజుపల్లె గ్రామం లో కూడా అక్రమంగా నిల్వ ఉంచిన 1000 క్వింటాల్ల రేషన్ బియ్యం అక్రమ గోదాములపై బుధవారం రాత్రి 9.30 గంటల సమయంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్వయాన అధికారులతో కలిసి మెరుపు దాడి చేశారు.

1500 క్వింటాళ్ల అక్రమ రేషన్ బియ్యం సిజ్, పాణ్యం ఎం ఆర్ ఓ కు స్వాధీనం చేసిన అక్రమ రేషన్ బియ్యం

**సివిల్ సప్లయ్ స్టేట్ డైరెక్టర్ మహేష్ నాయుడు**

పాణ్యం ఎస్ ఐ నరేంద్ర కుమార్ రెడ్డి, సుగాలి మెట్ట విఆర్వో బిరేంద్ర ల సమక్షంలో గోదాముల తాళాలు తీసిన అధికారులు, అక్రమ బియ్యం స్థాక్ నిల్వలు చూసి అవాక్కు అయిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

# డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ధర్నా

**అనంతపురం అర్బన్ ఏప్రిల్ 16 పల్లె వెలుగు** "డీఎస్సీ అంటేనే చంద్రబాబు, చంద్రబాబు అంటే డిఎస్సీ, జాబు రావాలంటే బాబు కావాలి. ఇది ప్రజలు లో నాటుకు పోయినా బలమైన నమ్మకం. ఇదే నమ్మకం మీద చాలామంది నిరుద్యోగ ఉపాధ్యాయులు ఉద్యోగాలు వదిలి, వడ్డీకి అప్పుచేసి,టీచర్ ఉద్యోగుల కోసం ప్రిపేర్ అయ్యారు. మాటిమాటికి డీఎస్సీ నోటిఫికేషన్ వాయిదా వేయడం వల్ల, నిరుద్యోగ ఉపాధ్యాయులలో నమ్మకం సన్నగిల్లి ఓపిక నశించి, తల్లిదండ్రుల కు భారం కాలేక, చిన్న కప్పుకు తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక మానసికంగా చాలా ఒత్తిడిలకు గురి అవుతున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే రాత్రి పగలు ఒకటైన సరిపోవు." అని నిరుద్యోగ ఉపాధ్యాయులు వాబోయరు. మరి కొందరు ఆ బాధను చెప్పుకోలేక, భరించలేక, అటు చావను లేక బ్రతకను లేక జీవించే వాళ్ళని బతికేస్తున్నారు. ఇందులో భాగంగానే నిరుద్యోగ ఉపాధ్యాయులల్లో ఓపిక నశించి రోడ్డున పడ్డారు. సీఎం చంద్రబాబు పెట్టిన మొదటి సంతకం పథకాన్ని అమలు చేసేది ఎప్పుడని డీ. వై.యఫ్. ఐ. కార్యదర్శి రామన్న ప్రశ్నించారు? అనంతపురం జిల్లాలో పోస్ట్ పెంచాలని డిమాండ్ చేశారు. స్టేషన్ షెడ్యూల్ ను వెంటనే ప్రకటించాలన్నారు. ఏకోపాధ్యాయ ఉపాధ్యాయ(సింగల్ టీచర్ )పాఠశాలలో ద్వితీయ ఉపాధ్యాయ నియామకం తక్షణమే చేపట్టాలన్నారు. బాబు వచ్చారు జాబ్ రాలేద... ఇంకెప్పుడు




ఇంకెప్పుడు డీఎస్సీ ఎప్పుడని నినాదాలు చేశారు. నిరుద్యోగ ఉపాధ్యాయుల సమస్యను ఎప్పుడూ తీర్చేదని, తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

# కుందన్ సిల్వర్ జ్యువలరీ షాప్ ప్రారంభం





## -ఎంపీ బైరెడ్డి శబరి,ఎన్ఎండి ఫయాజ్

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 16 .పల్లె వెలుగు**

):నంద్యాల స్థానిక పద్మావతి నగర్ లో న్యూక్లియస్ జూనియర్ కాలేజీ ఎదురుగా నూతనంగా నూనెపల్లె మాజీ కౌన్సిలర్ మంచాల విజయభాస్కర్ రెడ్డి అల్లుడు గూడ అమర్నాథ రెడ్డి ఏర్పాటు చేసిన కుందన్ సిల్వర్ జ్యువలరీ షాప్ ను నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి , టిడిపి రాష్ట్ర యువనాయకులు ఎన్ఎండి ఫయాజ్ , మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు ..

అనంతరం వారు మాట్లాడుతూ సిల్వర్ జ్యువలరీలో తక్కువ ధర కి నాణ్యతతో కూడిన జ్యువలరీ ఇక్కడ లభిస్తుందని .. మంచి మంచి డిజైన్స్ కోసం కర్నూలు హైదరాబాద్ కు వెళ్లాల్సిన అవసరం లేదని అలాంటి డిజైన్స్ నంద్యాలలో కూడా కుందన్ సిల్వర్ జ్యువలరీలో లభించును అని ఈ అవకాశాన్ని నంద్యాల పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు .... ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాంపల్లె రామిరెడ్డి , కేవీల్ దీపక్ రెడ్డి , మంచాల అవినాష్ రెడ్డి , అశోక్ , చాంద్ రెబల్ తదితరులు పాల్గొన్నారు





# డ్రైనేజీ కాలువ పనులు త్వరగా పూర్తి చేయండి.





## కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరో ఏప్రిల్ 16 పల్లె వెలుగు** కొర్లగుంట బైపాస్ రోడ్డులో ప్రజలు, వాహన చోదకులకు ఇబ్బందికరంగా ఉన్న డ్రైనేజీ కాలువ పనులు త్వరగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం 33 వ వార్డులోని స్కావెంజర్స్ కాలనీ, కొర్లగుంట ఆరోగ్య ఫార్మసీ వద్ద జరుగుతున్న డ్రైనేజీ కాలువల నిర్మాణం, రోడ్ల గుంతల పూడిక పనులను కార్పొరేటర్ దూది కుమారి, హెల్త్, ఇంజినీరింగ్, అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కొర్లగుంట వద్ద డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు ఆలస్యంగా జరుగుతున్నాయని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు ఆప్కాన్స్ సంస్థ ప్రతినిధులతో కలసి పనులు వేగంగా పూర్తి చేయించాలని అన్నారు. స్కావెంజర్స్ కాలనిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని అన్నారు. నగరంలో చెత్తకుప్పలు లేకుండా నిత్యం శుభ్రం చేయాలని అన్నారు. దోమలు పెరగకుండా ప్రతిరోజూ పాగింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. రాజు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు.

# సోనియా,రాహుల్ పై యిడి ఛార్జ్ షీట్ రాజకీయ కక్ష సాధింపు . తులసి రెడ్డి.

**ప్రొద్దుటూరు. పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 16** సోనియా గాంధీ,రాహుల్ గాంధీ పై ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్ట రెట్ ఢిల్లీ లోని రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టులో మంగళవారం ఛార్జ్ షీట్ వేయడం గర్హ నీయం. ఇది మోడీ ప్రభుత్వ రాజకీయ కక్ష కు పరాకాష్ట. రాజ్యాంగ వ్యవస్థలను మోడీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని స్పష్టంగా తెలుస్తోంది. మోడీ ప్రభుత్వ తాటాకు చప్పుళ్లకు, ఉడత ఊపులకు కాంగ్రెస్ భయపడదు. ప్రజా స్వామ్య పరంగా,చట్టపరంగానే ఈ సమస్య పై పోరాడుతాం.

**రాజధానికి మళ్ళీ శంఖు స్థాపనా!** చెయ్యాలి చెల్లి పెళ్లి మళ్ళీ మళ్ళీ అన్నట్లుంది ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వ్యవహార శైలి అని తులసి రెడ్డి ఎద్దేవా చేశారు. 2015 అక్టోబర్ 22 వ తేదీన ,విజయ దశమి నాడు ప్రధాన మంత్రి హొదాలో మోడీ గారు అమరావతి ప్రాంతం లో ఉద్దండ రాయుని పాలెం వద్ద రాజధాని నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఢిల్లీ నుంచి పార్లమెంటు మట్టిని,యమునా నది నీటిని తెచ్చి అట్టహాసంగా ప్రజల సమక్షమున శంఖు స్థాపన చేశారు.

మళ్ళీ 2025 మే 2 వ తేదీన శంఖు స్థాపన చేయబోతుండడం విడ్డూరం. గత 10 సంవత్సరాలలో రాష్ట్రం లో 2019 వరకు చంద్ర బాబు ప్రభుత్వం,తర్వాత 2024 వరకు జగన్ ప్రభుత్వం వుండగా కేంద్రం లో మోడీ ప్రభుత్వమే




వుంది. రాజధాని నిర్మాణ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా వుండిపోయాయి. విభజన చట్టం లో సెక్షన్ 94 ప్రకారం రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాల్సి ఉండగా మోడీ ప్రభుత్వం ఇవ్వలేదు.రాజధానికి కావలసింది నిధులు.మళ్ళీ మళ్ళీ శంఖు స్థాపన లు కాదని తులసి రెడ్డి అన్నారు. మీడియా సమావేశంలో తులసి రెడ్డి తో పాటూ సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు పూల నజీర్,అలీ,సుజీత్,బాబా,ఖాజా,అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,జయరామ్ రెడ్డి,రమణ, నాగరాజు, వినయ్, పాల్గొన్నారు.

## ఇస్వి పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా డాక్టర్ నాయక్ బాధ్యతలు స్వీకరణ



**ఆదోని ప్రతినిధి, ఏప్రిల్ 16, పల్లె వెలుగు :** ఆదోని ఇస్వి పోలీస్ స్టేషన్ ఎస్ఐగా డాక్టర్ నాయక్ పదవి బాధ్యతలు చేపట్టడం జరిగింది. బదిలీలో భాగంగా ఆదోని ఇస్వి ఎస్సైగా బుధవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మిగనూరు పట్టణ ఎస్సైగా ఇక్కడికి బదిలీ మీద వచ్చానని తెలిపారు. ఇస్వి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలు పాల్పడితే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అలాగే గ్రామాల్లో మట్కా,సారా, పేకాట తదితర కార్యక్రమాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా వుంచి చర్యలు చేపడతామని ఆయన తెలపడం జరిగింది

## ఇంటర్ విద్యార్థినిని నారా లోకేష్ ఘన సన్మానం




**పామిడి అనంతపురం జిల్లా 16 ఏప్రిల్ పల్లె వెలుగు ప్రతినిధి** కొంతమంది కష్టపడి చదువుతారు, ఇష్టపడి చదువుతారు. కష్టపడి చదివితే కేవలము నంబర్స్ మాత్రం వస్తాయి. కానీ ఇష్టపడితే జ్ఞానము మరియు దాంతోపాటు మార్కు వస్తతాయి. ఇందులో భాగంగానే ప్రభుత్వ కాలేజీలో చదివి ఇంటర్లో 987 మార్కులు సాధించిన ధ ృతి కాబాయి పామిడి యువతి ధ ృతి కాబాయి ని మంత్రి నారా లోకేష్ సన్మానించారు. లాప్ టాప్, గోల్డుమెడల్ అందజేశారు. ధ ృతికాబాయి ఎమ్మిగనూరు లోని వనవాసి గురుకుల జూనియర్ కళాశాలలో చదివారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో టాపర్లు గమనించిన విద్యార్థులు ప్రభుత్వ విద్యా పరువు ను కాపాడారని మంత్రి అన్నారు. ప్రతిభ అనేది ఏ ఒక్కరు సొత్తు కాదని ధ ృతికాబాయ్ ఇలాంటి విద్యార్థులు మరోసారి నిరూపించారు.

## ఏపి రాజ్యసభ ఎంపీ స్థానం ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదల

### విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ..

### 22న నోటిఫికేషన్, మే 9న పోలింగ్

**విజయవాడ చీఫ్ బ్యూరో ఏప్రిల్ 16 పల్లె వెలుగు** ఏపీలో ఖాళీగా ఉన్న ఒక రాజ్యసభ ఎంపీ స్థానానికి ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. వైఎస్సార్సీపీ రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయిరెడ్డి రాజీనామా చేయడంతో ఖాళీగా ఉన్న ఈ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించనున్నట్లు ఈసీ పేర్కొంది. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం.. ఈ నెల 22న నోటిఫికేషన్ జారీ చేస్తారు. 29 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 30న నామినేషన్ల పరిశీ లన ఉంటుంది. మే 2 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. మే 9న ఉదయం 9 నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ ఉంటుంది. అదేరోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్లు లెక్కిస్తారు. 13వ తేదీలోపు ఈ ఎన్నికల ప్రక్రియ పూర్తికానుంది.

## ప్రధానరోడ్ల విస్తరణ జరుపండి, ప్రొద్దుటూరును అభివృద్ధి పరచండి

### - ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని కోరిన ప్రొద్దుటూరు టిడిపి నేతలు



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 16** నేడు వెలగపూడి రాష్ట్ర సచివాలయం నందు ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు గారిని కలసిన ప్రొద్దుటూరు %మీూా% నంద్యాల వరదరాజులరెడ్డి ,పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసులరెడ్డి అనంతరం ప్రొద్దుటూరులో జరగవలసిన ప్రధానరోడ్లు విస్తరణ, గత ప్రభుత్వంలో ఆగిపోయిన అభివ ృద్ధి పనులపై విన్నవించడమైనది, ప్రొద్దుటూరు అభివ ృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, రోడ్ల విస్తరణ జరపాలని కోరడమైనది గారితో పాటు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ,రాజుపాలెం మండల మాజీ జెడ్పిటిసి తోట మహేశ్వరరెడ్డి , పార్టీ పరిశీలకుడు ప్రసాద్ , నాయకులు ముక్తియార్, ఇవి సుధాకర్ రెడ్డి, వద్ది బాలుడు ఉన్నారు

## పేదలకు చీరలు పంపిణి కార్యక్రమం



**డోన్, పల్లె వెలుగు ఏప్రిల్ 16** రాబోయే ఈస్టర్ పండుగ కానుక గుడ్ ఫ్రైడే తర్వాత ఆదివారం క్రైస్తవ లోకమంతా ఈస్టర్ పండుగ జరుపు కుం టారు.ఈ పండుగ శుభ సంద ర్భంగా పేదలకు చీరలు పంపిణి ఈ కార్యక్రమానికి డోన్ సి ఎస్ ఐ చర్చి సభ్యుడు ఆశీ ర్వాదం పౌడర్ ఫ్యాక్టరీ ప్రోపరేటర్ ఆర్థిక సహాయంతో తెల్లవారకముందే మన వీధిలో రోడ్లు కాలువలు శుభ్రం చేసే మున్సిపల్ పరిశుద్ధ కార్మికులు నూతన వస్తువులు ఇవ్వడం ఎంతో సంతో షంగా ఉంది పండుగలు అంటే మన సంతోషం కాకుండా మన చుట్టూ ఉన్న వారిని జ్ఞాపకం చేసుకొని వారికి సహాయం చేయడమే నిజమైన పండుగ చీరలు తీసుకున్న తల్లులు దాత ఆశీర్వాదం వారి కుటుంబం చల్లగా ఉండాలని దీవించిం మీ జానప్రభాకర్ ప్రార్థన సమయం మినిస్ట్రీ

## కొత్తపల్లి పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్సైగా ఆర్ జయశేఖర్

**కొత్తపల్లి పల్లె వెలుగు** కొత్తపల్లి పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్సైగా ఆర్ జయ శేఖర్ బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు ఆయన ఆదోని పట్టణం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై వచ్చానన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపల్లి మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలు పాల్పడితే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామాల్లోని ప్రజలు అల్లర్లకు గొడవలకు పోకుండా అన్నదమ్ముల వలె జీవించాలన్నారు గ్రామాల్లో నాటు సారా పేకాట రాయుళ్లపై ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు



# ఉపాధి కూలీల వేదనపై ప్రభుత్వానికి చలనం లేదంటే ఉద్యమమే మా మార్గం

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి విరుపాక్షి రెడ్డి

**నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 17** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారి ఆదేశాల మేరకు ఉపాధి కూలీలకు జరిగిన అన్యాయం గురించి మన ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని మూడు మండలాలు నందవరం, ఎమ్మిగనూరు, గోనెగండ్లల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (%చీ=జు+గా%) కింద పనిచేసిన వేలాది మంది కూలీలు, గత మూడు నెలలుగా వేతనాలు లేక తీవ్రంగా బాధపడుతున్నారు. ఎండలను లెక్క చేయకుండా రోజూ కూలీలు పనులకు హాజరవుతున్నారు. మధ్యతరగతి, పేద కుటుంబాలకు చెందిన వారు కేవలం ఈ ఉపాధి పనులపై ఆధారపడుతూ తమ జీవనోపాధిని కొనసాగిస్తున్నారు. కానీ వారు చేసిన పనులకు వేతనాలు మాత్రం ఈ కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు చెల్లించలేదంటే, అది ఎంత దారుణమైన వైఫల్యమో ప్రజలందరికీ తెలుసాలి. నందవరం,ఎమ్మిగనూరు,గొనెగండ్ల మండలాల్లో దాదాపు రూ.3 కోట్లు పైగా ఉపాధి కూలీల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. వేతనాలు లేకపోవడంతో పేదలు కుటుంబాల్ని పోషించలేని స్థితిలో జీవనం గడుపుతున్నారు. ఈ ప్రభుత్వం గర్వంతో ప్రచారాలు చేసుకుంటూ పేదల కష్టాన్ని పూర్తిగా విస్మరించింది. ఇది కేవలం నియోజకవర్గ స్థాయి సమస్య కాదు ఇది రాష్ట్రవ్యాప్తంగా వందలాది గ్రామాల్లోని ఉపాధి కూలీల సమస్య. పథకాలు ఉండాలి కానీ వాటి అమలులో న్యాయం జరగాలి. వేతనాల డబ్బులు కేంద్రం నుంచి వచ్చినా సరే, రాష్ట్ర ప్రభుత్వం వాటిని పేదలకు చెల్లించకపోవడం అత్యంత బాధాకరం. కాబట్టి, ప్రభుత్వం వెంటనే స్పందించి %--% పెండింగ్‌లో ఉన్న ఉపాధి వేతనాలను విడుదల చేయాలి. లేకపోతే ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక ఆదేశాలతో, నందవరం, ఎమ్మిగనూరు, గోనెగండ్ల మండల ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ఉపాధి



కూలీలతో కలిసి భారీ ఎత్తున ధర్నా నిర్వహిస్తాం. కూటమి ప్రభుత్వ తీరును ప్రజల ముందుకు తేవడం మా బాధ్యతగా భావిస్తున్నాం. పేదల కష్టాన్ని విస్మరించిన ఈ దుష్ట కూటమి ప్రభుత్వం తన బాధ్యతను గుర్తించాలి. లేకపోతే ప్రజల ఆగ్రహానికి తలొగ్గాల్సిందే. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రాఘవరెడ్డి సోమశేఖర్ రెడ్డి తారకరాముడు రాజు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధిని చూసి టీడీపిలో చేరికలు





**వైసీపీని వీడి టీడీపీలో భారీ చేరికలు,**

**ఎమ్మెల్యే బీవీ సమక్షంలో టీడీపిలో చేరిన 2 వేల మంది**

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 17** కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధిని చూసి టీడీపీలోకి వైసీపీ నాయకులు చేరుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే స్వగృహంలో వైసీపీ పార్టీకు చెందిన మల్లెల గ్రూప్స్ అధినేత మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు, మునిసిపల్ కో ఆప్షన్ మెంబర్ గట్టు హసీనా, గట్టు ఖాజా, తెలుగు రాముడు, సురేష్ చౌదరి మోనే శ్రీరాములు, మాల రాజేష్, మాజీ కౌన్సిలర్ లచ్చన్న, రవి, నరేష్ కదిరికోట అనిల్ కుమార్, మర మోహన్ వీరితోపాటు వారి అనుచరులు దాదాపు 2000 మంది టీడీపీ తీర్థం తీసుకున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి వారిని పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి చేస్తున్న నియోజకవర్గం అభివృద్ధిని చూసి పార్టీలోని చేరుతున్నామని, నమ్ముకున్న వారిని న్యాయం జరగాలంటే ఒక్క బీవీ కుటుంబంతోనే సాధ్యం అవుతుందని నమ్మకం ఉందన్నారు. వారు చేస్తున్న మంచి పనులకు తాము తోడుగా నిలిచేందుకు పార్టీలోకి చేరామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి మద్దతుగా గెలిచేందుకు పార్టీలకు వచ్చిన వారికి ఆయన అభినందనలు తెలిపారు. ఎమ్మిగనూరు అభివృద్ధిని తన తండ్రి బీవీ మోహన్ రెడ్డి చేసిన దానికంటే మరింత అభివృద్ధి చేసి తీరుతానని స్పష్టం చేశారు. వాటిలో చేరిన వారు పార్టీ బలోపతానికి కృషిచేసి ప్రతి ఒక్కరు కలిసి మెలిసి పోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి కి వారు భారీ గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పార్టీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.





## ఇసుకస్టాక్ పాయింట్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి ఇన్చార్జి కలెక్టర్ ధాత్రి రెడ్డి

**ఏలూరు చీఫ్ బ్యూరో , ఏప్రిల్, 16 :పల్లె వెలుగు** జిల్లా అవసరాలకు అనుగుణంగా ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద ఇసుక లభ్యత ఉండేలా పటిష్టమైన ప్రణాళికను రూపొందించాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి గనుల శాఖ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో బుధవారం జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం ఇంచార్జి కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ధాత్రిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఉచిత ఇసుక విధానం ద్వారా ప్రజల అవసరాలకు, వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి, నిర్మాణ పనులను అవసరమైన ఇసుక ను అందుబాటులో ఉంచేవిధంగా ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద నిల్వ ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. డీస్లిటేషన్ పాయింట్, స్టాక్ పాయింట్ల నుండి వినియోగదారుల వద్దకు చేర్చేందుకు రవాణా చార్జీలు ఖరారు చేయాలనీ రవాణా శాఖాధికారులను ఆదేశించారు. డీస్లిటేషన్ పాయింట్, స్టాక్ పాయింట్ల వద్ద సిసి కెమెరాలతో పటిష్టమైన నిఘా పెట్టి ఇసుక అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. స్టాక్ పాయింట్ నుండి వినియోగదారులకు సరఫరాకు వినియోగించే వాహనాలకు తప్పనిసరిగా జిపిఎస్ విధానం ఉండాలని, వాహనాల కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలన్నారు. వేసవి దృష్ట్యా గోదావరి నదిలో నీటి ప్రవాహం తక్కువగా ఉంది ఇసుక లభ్యత ఎక్కువగా ఉంటుందని, జిల్లాలో రాబోయే వర్షాకాలం సీజన్లో ఇసుక అవసరాలను దృష్టిలో ఉంచుకుని అందుకు అనుగుణంగా స్టాక్ పాయింట్ల వద్ద ఇసుకను నిల్వ చేయాలన్నారు.

ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, ఉప రవాణా కమీషనర్ షేక్ కరీం, ఆర్టీఓ లు కృషా?రావు, మదానీ, గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ బి.రవికుమార్, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ త్రినాధ్ బాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ బీటీ నాయుడుకు సభ్యత్వం కార్డు అందజేత



**ఆదోని ప్రతినిధి,ఏప్రిల్ 16, పల్లె వెలుగు :** ఎమ్మెల్సీ బీటీ నాయుడుకు టిడిపి సభ్యత్వ కార్డును ఆదోని ఐదవ టిడిపి ఇన్చార్జ్ అమర ప్రకాష్ అందజేశారు. బుధవారం ఉదయం బీటి నాయుడు స్వగృహంలో అమర్ ప్రకాష్ వెళ్లి కార్డును అందజేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తమ వార్డులో నివాసముంటున్న బీటి నాయిడుకు స్వయంగా సభ్యత్వం అదించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో రెండవసారి ఎమ్మెల్సీగా బిటి నాయుడుకు అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, మంత్రి నారా లోకేష్ కి ఆదోని నియోజకవర్గ ప్రజల తరఫున అమర్ ప్రకాష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీని నమ్ముకుంటే కష్టపడిన కార్యకర్తలకు ఎప్పుడు కూడా ప్రత్యేక గుర్తింపు ఉంటుందని బీటి నాయుడు చూస్తే అర్థమవుతుందన్నారు.

## ఐఎన్టిఎస్ఓ పరీక్షలో ప్రతిభ చాటిన విద్యార్థులు



**ఆదోని ప్రతినిధి, ఏప్రిల్ 16, పల్లె వెలుగు :** ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ (ఐఎన్టిఎస్ఓ)లెవెల్-2 పరీక్షలో శ్రీచైతన్య-1 ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటారు.బుధవారం ప్రతిభను చాటిన విద్యార్థులను పాఠశాల ఆవరణంలో ప్రిన్సిపల్ గౌసియా ఖానమ్ అభినందించారు.ప్రిన్సిపల్ గౌసియా ఖానమ్ మాట్లాడుతూ 387 మంది విద్యార్థులకు గాను 303 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరచడం హర్షించదగ్గ విషయం అన్నారు.మొదటి బహుమతిగా ట్యాబ్ శ్రీ చైతన్య పాఠశాలలో ఆరవ తరగతి విద్యార్థిని జె.ధాత్రి కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. ద్వితీయ బహుమతి 2, తృతీయ బహుమతికి 2, నాలుగో బహుమతికి 2, ఐదవ బహు మతికి 3, ప్రత్యేక బహుమతులు 8, కన్సలేషన్ బహుమతులు 200,ప్రశంస పత్రాలు 303 విద్యార్థులు గెలుచుకోవడం జరిగిందన్నారు. పాఠశాల ఏజీఎం సురేష్, ఆర్ఐ రంగారెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, ఏవో అశోక్, అకాడమిక్ డీన్ అశోక్,ఇన్చార్జి అన్నపూర?, ఐఎన్టిఎస్ఓ ఇంచార్జి సద్దాం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## చైర్మన్ చొరవతో తాగునీటి సమస్య పరిష్కారం.



**బేతంచెర్ల ఏప్రిల్ 16 పల్లె వెలుగు )** బేతంచెర్ల :పట్టణంలోని సంజీవ నగర్ కాలనీలో, వేసవి కాలం ప్రారంభం నుంచి సుమారుగా 150 కుటుంబాలకు అరకొరగా తాగునీరు వస్తుండటం వల్ల, సంజీవ నగర్ కాలని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను కాలనీవాసులు బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్. చలం రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో, ఆయన సొంత నిధులు వెచ్చించి, గతంలో ఉన్న బోరుబావి నుంచి,పైపులైను ఏర్పాటు చేయడంతో, తాగునీటి సమస్య పరిష్కారమైంది. ఈ సందర్భంగా కాలనీవాసులు నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగభూషణం రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి,రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఖాజా హుస్సేన్, వైయస్సార్సీపి జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు వైయస్సార్సీపి జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష?, వైఎస్ఆర్సిపిబేతంచెర్ల మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర రెడ్డి,బేతంచెర్ల పట్టణ వైసిపి కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్,గొర్మానుకొండ గ్రామ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ మల్లికార్జున,వైఎస్ఆర్సిపి నాయకులు పిక్కిలి మనోహర్ నాయుడు, టైలర్ ఆనంద్, నాగరాజు, రంగనాయకులు, తిరుమలేష్, అజంతుల్లా, లక్ష్మీకాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదల కు సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరం

**ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి**



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 17** పేదలకు అపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరమని కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు టీడీపీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన 15 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.28లక్షల 73 వేల739 విలువ గల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 నెలలలో 32 మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా 50లక్షల చెక్కులు అందించినట్లు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి తెలిపారు

**లబ్ధిదారుల పేర్లు**

1). కమర్తి విజయకుమార్ - %=o%.238552 - ఎన్.టి.ఆర్. కాలనీ, ఎమ్మిగనూరు

2). బోయ బంగారు రాజు - %=o%.35251 - ఎం.ఎస్. నగర్, ఎమ్మిగనూరు

3). తక్కశిల లలితమ్మ - %=o.80000 - ఎదీూ% కాలనీ, ఎమ్మిగనూరు

4). మాల శకుంతలమ్మ %జ/గా% మాల బాలముని - %=o%.41609 - బి అగ్రహారం, గోనెగండ్ల 5). దివంగత షేక్ శాక్షావలి - %=o%.136369 - సున్నంబట్టి వేధి, ఎమ్మిగనూరు

6). బోయ సురేష్ - %=o%.124100 - మునేప్ప నగర్, ఎమ్మిగనూరు

7). రంగమ్మ - %=o%.181806 - నాగిరి వీధి, గోనెగండ్ల

8). బోయ లింగన్న - %=o%.51398 - కడివెళ్ల గ్రామం, ఎమ్మిగనూరు

10). జగతాప్ సుధాకర్ - %=o%.202492 - బనవాసి గ్రామం, ఎమ్మిగనూరు

11). పి.వీర రాఘవులు - %=o%.180150 - ఇబ్రహీంపురం కొట్టాల గ్రామం, నందవరం 12). కటికే మైబూబ్ - %=o%.123892 - కబరస్థాన్ వీధి, ఎమ్మిగనూరు

13). బండి ఇక్బాల్ - %=o%.186352 - కౌడల్‌పేట్ స్ట్రీట్, ఆదోని

14). పల్ల రాజు - %=o%.854542 - ఏడ్గా నగర్, ఎమ్మిగనూరు

బి15). మోనే హరి కృష? - %=o%.350000 - ముఘటి పేట, ఎమ్మిగనూరు ఈ కార్యక్రమంలో నందవరం నాయకులు మండల క్లస్టర్ ఇంచార్జి కాసిం వలి, ఇబ్రహీంపురం శంకరమ్మ, గోనెగండ్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు



## చైన్ స్నాచింగ్ ముఠా అరెస్ట్ :జిల్లా యాస్పీ జగదీశ




**అనంతపురం అర్బన్ ఏప్రిల్ 16పల్లె వెలుగు**

కష్టపడి పని చేయలేక ఈజీ మనీ కి అలవాటు పడి దొంగతనాలు,దోపిడీ చేయడం, సర్వసాధారణమైపోయింది. వందేళ్లు బతికిన గద్ద కూడా ,ఒక్క గాలివానకి చచ్చినట్లు, ఎన్ని దొంగతనాలు చేసినా ఏదో ఒక రోజు దొరికిపోవడం ఖాయం. ఆరోజు, దాచుకుంది, దోచుకుంది మొత్తం వెళ్ళిపోతుంది. అదేవిధంగా మూడేళ్లు వరసగా చైన్ స్నాచింగ్ కి పాల్పడుతున్న ముఠాను అనంతపురం జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. బుధవారం జిల్లా ఎస్పీ జగదీష్ వివరాలను వెల్లడించారు. నిందితులను అరెస్ట్ చేసి వారి నుంచి ?32.40 లక్షల విలువచేసే 36 తులాల బంగారం, మూడు బైకులను స్వాధీనం చేసుకున్నామన్నారు. మీరు 90 చైన్ స్నాచింగ్ పాల్పడినట్లు తెలిపారు. కేసులో కీలకంగా వ్యవహరించిన పోలీసులను జిల్లా ఎస్పీ అభినందించారు. మన చెట్టాలో ఉన్న బొక్కలను ఆధారం చేసుకొని దొంగతనాన్ని దోపిడీ ఎక్కువవుతున్నాయని కొంతమంది ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే.. జయసూర్య

**జూపాడుబంగ్లా ఏప్రిల్ 16 పల్లె వెలుగు** మండలం తుడిచెర్ల గ్రామానికి చెందిన లబ్దిదారుడు బోకూరి దావీదు గారికి 52,295/- రూపాయలు, పారుమంచాల గ్రామానికి చెందిన జాదవ్ లింగేశ్వరరావు గారి కుటింబానికి 1,16,390/- రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన చెక్కులను నియోజకవర్గ ఎమ్మెల్యే జయసూర్యగారు లబ్ధిదారులకు అందించడం జరిగినది. కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు యాదవ్, వెంకటరమణారెడ్డి, సర్పంచ్ బాలమద్దిలేటి, రాముడు పాల్గొన్నారు.



# ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సుడిగాలి పర్యటన



### తర్తూరు శ్రీ లక్ష్మి రంగనాధస్వామికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విశేష పూజలు

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 16 .పల్లె వెలుగు :నంద్యాల పార్ల మెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి బుధవారం నంద్యాల పార్లమెంట్ పరిధిలో సుడిగాలి పర్యటన చేశారు.బుధవారం ఉదయం 10.15 గంటలకు కర్నూలు నగరం సమీపంలోని వెంకాయపల్లె వద్ద ఉన్న బి ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో బసవేశ్వర గౌడ్ ఆహ్వానం మేరకు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆశీర్వదించారు .అదేవిధంగా 11.15 గంటలకు నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ లో కుందన్ సిల్వర్ జ్యువెలరీ షాప్ ను ఎంపీ బైరెడ్డి శబరి ప్రారంభించి నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, ఏపీ మార్క్ ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్, సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి, టీడీపీ నాయకులు ఎన్ ఎం డి ఫయాజ్, నరహరి విశ్వనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు మండలం తిప్పాయిపల్లె గ్రామంలోని వీర ప్రతాప్ రెడ్డి, గ్రామస్తుల పిలుపు మేరకు గ్రామ జాతరలో పాల్గొని గ్రామ దేవతను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దర్శనం చేసుకున్నారు. తిప్పాయిపల్లెలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఘనంగా స్వాగతం పలికారు. సాయంత్రం 4.30 గంటలకు నందికొట్కూరు నియోజకవర్గం జూపాడుబంగ్లా మండలం తర్తూరు తిరునాళ్లకు నందికొట్కూరులోని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఇంటి నుంచి భారీ వాహనాల కన్వాయితో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వెళ్ళగానే గ్రామ సర్పంచ్ పి ఎం నాగిరెడ్డి, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున ఎంపీకి ఎదురేగి ఘనంగా స్వాగతం పలికారు. ఆలయం వద్ద అర్చకులు ఎంపీ శబరికి పూర?కుంభ స్వాగతం పలికి అర్చన, అభిషేకం తదితర విశేష పూజలు తర్తూరు శ్రీలక్ష్మి రంగనాథస్వామికి చేశారు. శ్రీలక్ష్మి రంగనాథస్వామి వార్లను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దర్శించుకున్న అనంతరం తర్తూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తర్తూరు గ్రామ సర్పంచ్ పి ఎం నాగిరెడ్డి, జూపాడుబంగ్లా ఎం పి పి సువర?మ్మ, టీడీపీ సీనియర్ నాయకులు మాజీ జడ్ పి టీ సి తరిగోపుల నాగేశ్వరావు, బి ఎస్ ఎన్ ఎల్ ( టెలీకామ్ ప్రభుత్వ సంస్థ ) సలహా కమిటీ సభ్యులు కురువ రమేష్, నెహ్రూనగర్ కె. శ్రీనివాస నాయుడు, పోతులపాడు శివా నందరెడ్డి, చంద్రుడు తదితరులు పాల్గొని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి అపూర్వ స్వాగతం పలికారు.





## తాడూరు లో సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమం



పల్లె వెలుగు ఏప్రిల్ 16 డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మరియు మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ యువ నాయకులు కోట్ల రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు డోన్ మండలం తాడూరు గ్రామం లో టిడిపి సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమం 7వ బూత్ నాయకులు వెంకట రమణయ్య గౌడ్ , బోయ గోవిందు ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సభ్యత్వ కార్డుల వలన కలిగే ప్రయోజనాల గురించి తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో చనుగొండ్ల శ్రీరాములు తాడూరు గ్రామ నాయకులు మరియు కార్యకర్తలు పరమేశ్వరయ్య గౌడ్, నాగ మద్దయ్య, మాదవయ్య గౌడ్,బూత్ ఇన్చార్జి వీరాంజనేయులు, కమాల్,ఉబ్బ లక్ష్మన్న,బన్నూరు దస్తగిరి,బన్నూరు సిద్దయ్య,పెద్ద మదార్,మూలింటి మస్తాన్,మోహన్,ఖాసిం, మూలింటి పెద్ద రాజు,అశోక్, మెట్టుపల్లి మల్లికార్జున, చిన్న బొజ్జన్న, వడ్డే సుంకన్న, గోపాల్ పాల్గొన్నారు.

## నవధాన్యాలతో విత్తనాల కిట్ తయారీ

### ఏఈఓ నాగశ్రీ



కొత్తపల్లి పల్లె వెలుగు మండలంలోని శివపురం, లింగాపురం గ్రామంలో బుధవారం ప్రక ృతి వ్యవసాయంలో భాగంగా పిఎండిఎస్ నవధాన్యాల సాగులో పచ్చిరొట్ట ఎరువుల విత్తనాల కిట్ ను తయారుచేశారు ఇందులో త్రణ ధాన్యాలు, పప్పు దినుసులు, చిరుధాన్యాలు, పచ్చిరొట్ట ఎరువులు ,ఆకుకూరలు, కూరగాయలు, తీగ జాతి రకాలు 30 రకాల విత్తనాలను అన్నిటిని కలిపి ఒక ఎకరానికి 8 కేజీల నవధాన్యాల కిట్లను తయారు చేయడం జరిగింది.ప్రతి ఒక్క రైతు తమ యొక్క పొలాలలో నవధాన్యాలు సాగు చేసుకోవాలని మరియు పచ్చి రొట్టె ఎరువులను వేసుకొని భూసారాన్ని పెంచుకోవాలని అవగాహన కల్పించడం జరిగింది.ఈ నవధాన్యల వల్ల భూమిలో కావలసినటువంటి సూక్ష్మజీవులకు వేరు వ్యవస్థ ద్వారా ఆహారాన్ని అందించడం అలాగే 30 రకాల వేరు వ్యవస్థ నుండి భూమికి పోషకాలు ఖనిజ లవణాలను అందించడం ప్రధాన పంటకు రోగ నిరోధక శక్తిని అందించడంలో భూతాపాన్ని కురికాకుండా చేయడంలోనూ మరియు భూమిలో ఉండే కర్బన్ శాతాన్ని గాలిలో ఆవిరి కాకుండా ఉండేలా ఈ నవధాన్యాల పంటలు రైతుకు మరియు భూమికి ఉపయోగపడతాయని నాగరాజు ,సయ్యద్ బాష తెలిపారు ఏఈఓ నాగశ్రీ గారి ఆధ్వర్యంలో రైతులకు మరియు మహిళా సంఘం సభ్యులకు నవధాన్యాల కిట్లను పంపిణీ చేయడం రైతులు విత్తనాల కిట్లను సద్వినియోగం చేసుకోవాలి.ప్రతి గ్రామం లోని రైతు సేవా కేంద్రం దెగ్గర విత్తన కిట్ తయారీ చేయడము జరుగుతుంది.విత్తనల కిట్ కావలిసిన రైతులు ప్రక ృతి వ్యవసాయ సిబ్బంది లేక రైతు సేవా కేంద్రం సిబ్బంది కి తెలియచేయాలి అని మరియు కౌలు కి పొల్లం వేసుకుంటున్న రైతులు కౌలు హక్కు పత్రం తీసుకోవాలని తెలియచేసారు. సిసిఆర్సి కార్డు తీసుకోవడం వల్ల పంట నష్టం,అన్నదాత సూఖిభావ ,బీమా వంటి వివిధ పథకాలకు అర్హులు అవుతారు అని తెలియచేశారు కార్యక్రమంలో భాగంగా ప్రక ృతి వ్యవసాయ సిబ్బంది ఎన్ఎఫ్ఏ నాగరాజు,మోడల్ ట్రైనిస్ సయ్యద్ భాష యూనిట్ ఇన్చార్జ్ రాజు నాయక్ ఐ సి ర్ పి లింగస్వామి ఈర్లయ్య, ఐ సి ర్ పి ఈశ్వరమ్మ ,సుంకిరెడ్డి వెలుగు సిబ్బంది పుల్లారెడ్డి గారు పాల్గొన్నారు.



# అక్రమంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి




నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 16 . పల్లె వెలుగు ):నంద్యాల జిల్లా వ్యాప్తంగా అక్రమంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ డిమాండ్ చేశారు. బుధవారం నాడు సాయిబాబా నగర్ లో ఉన్న పి డి ఎస్ యు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్త ఉన్న కార్పొరేట్ విద్యా సంస్థలైన నారాయణ భాష్యం శ్రీ చైతన్య వంటి మరియు కొన్ని ప్రైవేటు విద్యా సంస్థలు 2025 -26 విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ముందస్తు అడ్మిషన్లు ప్రారంభించారని అన్నారు. కార్పొరేట్ సంస్థల వారు బహిరంగంగా కరపత్రాలు, ఫ్లెక్సీలు వేసి అడ్మిషన్ల కొరకు ఎలక్షన్ ప్రచారం రీతిలో కార్పొరేట్ విద్యా సంస్థలు ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ది ఢిల్లీ పబ్లిక్ స్కూల్, దిక్రీడో ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ ,ఇంటర్నేషనల్ స్కూల్, అని ప్రచారం నిర్వహిస్తూ ఐఐటి ట్రిబుల్ ఐటీ ఫౌండేషన్ లాంటి కోర్సులు ఎల్కేజీ నుండే ప్రారంభిస్తున్నామని తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి ప్రజలను దోచుకుంటున్నారని విమర్శించారు. ఆర్థికమే ధ్యేయంగా పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు రాష్ట్ర వ్యాప్తంగా సరైనటువంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వహించి,చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థ యాజమాన్యాలు ముందస్తు అడ్మిషన్ల పేర్లతో పిఆర్ఓ లను ,ఉపాధ్యాయులను ఏర్పాటు చేసి ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యా సంవత్సరం ఇంకా ప్రారంభం కాకముందే ముందస్తు అక్రమ అడ్మిషన్ ఫీజులతో పాటు,స్పెషల్ ఫీజు,పుస్తకాల ఫీజులని విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా అక్రమంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న పాఠశాలలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో పాఠశాలలో ఉద ృతమైన ఆందోళన నిర్వహిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు షైక్.షాహీద్, జిల్లా నాయకులు మధు కిరణ్,బాలాజీ,వినోద్,కిరణ్,నాయక్,రవి తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాను అక్షరాస్యతలో అగ్రగామీగా నిలపాలి



### డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ

కర్నూలు పల్లె వెలుగు ......జిల్లాలోని నిరక్షరాస్యులు అందరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్ది కర్నూలు జిల్లా ను అక్షరాస్యతలో అగ్రగామిగా నిలపాలని డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ తెలిపారు... బుధవారం జిల్లా రెవెన్యూ అధికారి ఛాంబర్ లో వయోజన విద్య శాఖ ఆధ్వర్యంలో "ఉల్లాస్" కార్యక్రమం అమలుపై డిఆర్ఓ జిల్లా స్థాయి కన్వర్జెన్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ "ఉల్లాస్" కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు... గత ఏడాది "ఉల్లాస్" కార్యక్రమం మొదటి స్పెల్ లో 28 వేల 872 మందికి గాను 27 వేల 200 మంది ఎఫ్ఎల్ఎన్ఏ (ఫండమెంటల్ లిటరసీ అండ్ న్యూమరసి అసెస్మెంట్ టెస్ట్) కి హాజరయ్యారని అందులో 25 వేల 257 మంది సక్సెస్ అయ్యారన్నారు... అదే విధంగా ఈ ఏడాది 30, 005 మందికి అక్షరాస్యతను నేర్పించాలని లక్ష్యాన్ని నిర్దేశించారన్నారు. అర్బన్ లో 50 శాతం రూరల్ లో 50 శాతం మందిని గుర్తించాలని వారిని గుర్తించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ డిఆర్డిఎ, మెప్మా అధికారులను ఆదేశించారు.. ఉల్లాస్ కార్యక్రమం కింద ఏప్రిల్ 16 నుండి ఏప్రిల్ 24 వరకు 9 రోజులపాటు సర్వే మొదలుపెట్టి నిరక్షరాస్యులను గుర్తించాలన్నారు...అనంతరం వారిని గుర్తించిన తర్వాత మే 05 వ తేది నుండి సెప్టెంబర్ 18 వరకు టీచర్లతో క్లాస్ లు నిర్వహించి సెప్టెంబర్ 21 వ తేదీన ఎఫ్ఎల్ఎన్ఏ (ఫండమెంటల్ లిటరసీ అండ్ న్యూమరసి అసెస్మెంట్ టెస్ట్) నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.. ఇందుకోసం అంగన్ వాడి కేంద్రాలు, కమ్యూనిటీ సెంటర్లను సాయంత్రం రెండు గంటల పాటు అక్షరాస్యత కేంద్రాల కోసం వినియోగించాలన్నారు... వయోజన విద్య శాఖ డిడి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం కింద స్వయం సహాయక బ ృందం (ఎస్.హెచ్.జి) సభ్యులు, వంటవారు, సహాయకులు, ప్రభుత్వ రాత్రి వాచ్మెన్, ప్రభుత్వ సహాయక పాఠశాలలు, అంగన్వాడీ సహాయకులు/ ఆయాలు మరియు ఎన్ఆర్ఈజీఎస్ కార్మికులలో క్రియాత్మక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత మరియు డిజిటల్ అక్షరాస్యత సాధించడంపై ద ృష్టి సారించి ఈ కార్యక్రమం వినూత్నంగా అమలు చేయబడుతోందన్నారు. 2025-26లో జిల్లాలో మొత్తం 30,005 మందికి అక్షరాస్యతను నేర్పించాలని లక్ష్యంను నిర్దేశించడం జరిగిందన్నారు. అందుకు అనుగుణంగా లక్ష్యాన్ని చేరుకునేందుకు తగిన సహాయ సహకారాలను అన్ని శాఖల వారు అందించాలన్నారు. ఉల్లాస్ కార్యక్రమం మే 5వ తేదీ నుంచి సెప్టెంబర్ వరకు అక్షరాస్యత నేర్పించే కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమం ఐదు నెలల పాటు రోజుకు 2 గంటల పాటు అమలు అయ్యేలా రూపొందించబడిందన్నారు. ఉల్లాస్ కార్యక్రమాన్ని సజావుగా, విజయవంతంగా అమలు చేయాలని ఆయా శాఖల అధికారులను కోరారు.. సమావేశంలో సమాచార శాఖ ఉప సంచాలకులు కె.జయమ్మ, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, డీఆర్డీఏ ఏపిడి శ్రీధర్ పాల్గొన్నారు..



# ఘనంగా వ్యాది నిరోధక టీకాల కార్యక్రమం



### జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు

కర్నూలు పల్లె వెలుగు ఎన్టిఆర్ కాలనీ పరిధిలోని ఎన్టిఆర్ కాలనీ సచివాలయం లో జరుగుతున్న వ్యాది నిరోధక టీకాల కార్యక్రమాని జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు తనిఖీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భవతులు, 5సం%××% లోపు పిల్లలకు ఇవ్వవలసిన టీకాలను క్రమం తప్పక ఇవ్వాలని తెలిపారు. టీకాలు వేసిన పిల్లలు , గర్భిణీ స్త్రీ ల వివరాలు %ఖ-ఔ×చీ% పోర్టల్, ఆర్సిహెచ్ పోర్టల్ లో నమోధు చేయాలని తెలిపారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖలో మాతా శిశు సేవలు బలోపేతం చేయుటలో భాగంగా " కిల్కారీ మెసేజ్ విధానము" ప్రారంబించనున్నట్లు తెలియచేసారు. ఈవిధానం లొ గర్భిణీ స్త్రీలకు 4 వ మాసము నుండి కాన్పు తరువాత ఒక సంవత్సరం వరకు వారానికి ఒక సారి చొప్పున మొత్తం 72 వాయిస్ మెసేజ్ ( 1.30 నిమిషాలు ) 01244451660 నెంబర్ నుండి కాల్స్ వచ్చునని తెలిపారు. ఏదేని కారణం వల్ల గర్భిణీ / తల్లి ఆ వాయిస్ మెసేజ్ వినలేకపోయినచో తరువాత 14423 నెంబర్ కు కాల్ చేసి వాయిస్ మెసేజ్ ను వినడానికి అవకాశమున్నదని, ఈ కాల్స్ పూర్తిగా ఉచితమని ఎలాంటి కాల్ చార్జెస్ ఉండవని వారు తెలిపారు. ఈ వాయిస్ మెసేజ్ ల ద్వారా ముఖ్యంగా 4 అంశాల ( మాత ృ ఆరోగ్య సేవలు, శిశు ఆరోగ్య సేవలు, వ్యాది నిరోధక టీకాలు,కుటుంబ నియంత్రణ సేవలు ) గురించి సలహాలు మరియు సూచనలు ప్రీ రికార్డేడ్( డాక్టర్ అనిత ) వాయిస్ మెసేజ్ రూపంలో వచ్చునని తెలియచేసారు. ఈ విధానం ద్వారా గర్భిణీ స్త్రీలు మరియు 1 సం//రం లోపు పిల్లలు గల తల్లులు మాతా శిశు సేవలను సమయాను సారంగా ఉపయోగించుకొనడానికి దోహదపడునని తద్వారా మాతా శిశు మరణాలు తగ్గునని వారు తెలిపారు. ఏఎన్ఎం మరియు ఏ ఎస్ హెచ్ ఏ కార్యకర్తలు కిల్కారీ మెసేజ్ విధానము పై ప్రతి గర్భిణీ స్త్రీ కి, తల్లులకు అవగాహన కల్పించాలని తెలియచేసారు. అనంతరం గర్భిణీ స్త్రీలు, తల్లులకు కిల్కరి కార్యక్రమము యొక్క పామ్ ప్లేట్స్ ఇవ్వడం జరిగింధి. ఈ కార్యక్రమములో డిసిఎం ప్రసాద్ , ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు , గర్భిణీ స్త్రీలు , పాలిచ్చు తల్లులు మొదలగు వారు పాల్గొన్నారు.



## ప్లేస్‌మెంట్‌లో పెద్ద విజయం నేషనల్ డిగ్రీ కళాశాల నుంచి 70 మంది మల్టీనేషనల్ కంపెనీలకు ఎంపిక

**-విద్యార్థుల ప్రతిభకు రుజువు: టీసీఎస్, విప్రో, అమెజాన్ వంటి దిగ్గజాల్లో ఉద్యోగాలు**

**-డిగ్రీతో పాటు ఉద్యోగం లక్ష్యం నేషనల్ కళాశాల దిశగా విజయమైన అడుగులు**

**-ప్లేస్‌మెంట్ ఘనవిజయం సాయి కుమార్, వేణుగోపాల్ కు అభినందనలు**

**-భవిష్యత్ బలంగా నేషనల్ డిగ్రీ కళాశాల విద్యార్థులు**

**-ఉద్యోగాలుగా విజయగాథ %--% నేషనల్ డిగ్రీ విద్యార్థుల ప్రాభవం**

**-మల్టీనేషనల్ కంపెనీలకు నేషనల్ డిగ్రీ స్టూడెంట్స్ హాట్ పిక్స్**

పల్లె వెలుగు వ్యవసాయ విలేఖరి ఏప్రిల్ నేషనల్ డిగ్రీ కళాశాల కు చెందిన ఫైనల్ ఇయర్ విద్యార్థులు 70 మంది వివిధ మల్టీ నేషనల్ కంపెనీ లలో ఉద్యోగాలు సాధించినట్లు నేషనల్ విద్యా సంస్థల అధినేత డా. యస్. ఇంతియాజ్ అహ్మద్ పేర్కొన్నారు.. బుధవారం నాడు కళాశాల ప్రాంగణం లో ప్లేసెమెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజేతల అభినందన కార్యక్రమం నకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024..2025 విద్యా సంవత్సరంలో తమ కళాశాలలో బి. సి. ఏ., బి . యస్. సి(కంప్యూటర్స్)., బి. కామ్. (కంప్యూటర్స్) త ృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు విప్రో టెక్నాలజీస్.. 16, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ( %ఐజూ%).. 27, ఫాక్సకాన్ కంపెనీ.. 10, అమెజాన్.. 3, డాలాయిట్.. 2 ఇనోసేస్.. 2, కాల్క్ టెక్నాలజిస్.. 5, ట్రూ ప్రాజెక్ట్స్.. 10..అలసెట్ బిజినెస్ సొల్యూషన్స్.. 4..ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు.. 1994 లో కళాశాల స్థాపించిన నాటి నుండి నేటి వరకు తమ కళాశాల విద్యార్థులు ప్రతీ సంవత్సరం వందల మంది విద్యార్థులు ప్రముఖ బహుళ జాతి సంస్థలు నిర్వహించే ప్రాంగణ ఎంపికలలో తమ ప్రతిభ కనబరచి ఉద్యోగాలను సాధిస్తూ, కళాశాల కీర్తిని ఇనుమడింప జేసినట్లు తెలిపారు... తమ కళాశాలలో చదివే ప్రతీ విద్యార్థికి డిగ్రీ పట్టా తో పాటు కనీసం ఒక కంపెనీ లో ఉద్యోగాన్ని కల్పించాలనే సంకల్పం తో తాము చేస్తున్న క ృషికి ఈ రోజు మా విద్యార్థులు సాదించిన ఈ అదుతే ఫలితాలు నిదర్శనం గా నిలుస్తాయని అన్నారు.. ఇంకో 45మంది విద్యార్థులు వివిధ కంపెనీల ఇంటర్వ్యూ లకు హాజరై, తుది ఫలితాల కొరకు ఎదురు చూస్తున్నారని తెలిపారు.. ఉద్యోగాలు సాధించిన ప్రతీ విద్యార్థికి కంపెనీ ద్వారా వచ్చిన నియామక పత్రాలను ఆయన అందజేశారు.. ఇంత భారీ సంఖ్యలో ఉద్యోగాలు సాధిచేలా విద్యార్థులకు కావలసిన నైపుణ్యాలను అందించి, వారిని విజేతలు గా నిలపడంలో నిరంతర క ృషి చేసిన డిగ్రీ కళాశాల ప్లేసెమెంట్ అధికారి సాయికుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ లను ఆయన అభినందించారు..



# ఏపీ నుంచి హజ్ కు 1630 మంది యాత్రికులు

**-ఈనెల 29 నుండి ప్రయాణాలు ప్రారంభం**
**-ప్రభుత్వం తరపున ప్రత్యేక వసతి ఏర్పాట్లు**
**-రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి**

అమరావతి .ఏప్రిల్ 16 . పల్లె వెలుగు : హజ్ -2025 యాత్ర కు ఆంధ్రప్రదేశ్ నుండి యాత్రికుల ప్రయాణాలు ఈనెల 29వ తేదీ నుంచి ప్రారంభం అవుతున్నట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. బుధవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో హజ్ యాత్ర ప్రయాణాలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ నుండి మొత్తం 1630 మంది ఈ ఏడాది హజ్ యాత్రకు వెళ్తున్నట్లు తెలిపారు. ఇందులో 1170 మంది యాత్రికులు హైదరాబాద్ ఎంబార్కేషన్ నుండి బయలుదేరుతున్నారని తెలిపారు. వివిధ దశల్లో హజ్ యాత్ర ప్రయాణ ప్రణాళిక ఖరారు అయిందని తెలిపారు. ఇందులో భాగంగామొదటి విడతలోమొత్తం 236 మంది ఈనెల 29వ తేదీ నుండి మే 11 తేదీ వరకు హైదరాబాద్ నుండి మదీనా మునవ్వరా కు బయలుదేరుతారని పేర్కొన్నారు.రెండవ విడతలో 934 మంది మే 19 వ తేదీ నుండి 27 తేదీ వరకు హైదరాబాద్ నుండి జెద్దా కు యాత్రికులు బయలుదేరనున్నట్లు వెల్లడించారు.అలాగే బెంగళూరు ఎంబార్కేషన్ నుండి 452 మంది హజ్ యాత్రికులు ఈ నెల 30 తేదీ నుండి మే 15 వ తేదీ వరకు బెంగళూరు నుండి మదీనా మునవ్వరాకు బయలుదేరుతారని తెలిపారు.హైదరాబాద్ ఎంబార్కేషన్, బెంగళూరు ఎంబార్కేషన్ ల నుండి హజ్ యాత్ర కు బయలుదేరుతున్న ఆంధ్రప్రదేశ్ హజ్ యత్రికులకు వసతీ సౌకర్యాలు కల్పించే విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందని మంత్రి ఫరూక్ తెలిపారు.తమ ఆరోగ్యరీత్యా హజ్ నిబంధనల మేరకు ప్రభుత్వం తరపున యాత్రికులు తప్పనిసరిగా టీకాలు వేయించు కోవాలని సూచించారు.హజ్ యాత్రకు బయలుదేరుతున్న వారందరికీ మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్ శుభాకాంక్షలు తెలిపారు.



# మన మిత్ర పేరుతో వాట్సాప్ గవర్నెన్స్ నెంబరు 9552300009



**-ప్రతి పౌరుడు చరవాణిలో మన మిత్ర పేరిట వాట్సాప్ గవర్నెన్స్ నెంబరు సేవ్ చేసుకోండి**
**-ఇంటింటికి వెళ్లి వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజల్లో విస్తృత అవగాహన**
**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 16 .పల్లె వెలుగు ):మనమిత్ర పేరుతో వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం అధికారిక వాట్సాప్ నంబర్ 95523 00009 ప్రభుత్వం కేటాయించడం జరిగిందన్నారు. పౌరసేవలు అందివ్వడంతో పాటు ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు, వారికి అవసరమైన సమాచారాన్ని చేరవేసేందుకు వీలుగా వాట్సప్ గవర్నెన్స్ ను ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 254కి పైగా సేవలు అందిస్తుందన్నారు. జూన్ నెలకు 500కు పైగా సేవలందించాలనే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. తదుపరి దశలో వెయ్యికి పైగా సేవలందించాలన్నది ప్రభుత్వం లక్ష్యమని కలెక్టర్ తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా వాట్సాప్ గవర్నెన్స్ ను ఐటీ, రియల్ టైం గవర్నెన్స్ శాఖ అందుబాటులోకి తెచ్చిందని కలెక్టర్ తెలిపారు. పౌరులందరూ తమ మొబైల్ ఫోన్లో మనమిత్ర పేరిట 95523 00009 అనే నంబర్ను సేవ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. చదువురాని వారు కూడా కేవలం వాయిస్ మెసేజ్ ద్వారా కూడా పనిచేసేలా చాట్ బాట్ ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ వాట్సాప్ గవర్నెన్స్ వినియోగించుకునేలా సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. పరీక్షల హాల్ టికెట్లు కూడా విద్యార్థులు వాట్సాప్ ద్వారా పొందవచ్చన్నారు. ప్రస్తుతం తెలుగు, ఆంగ్ల భాషల్లో సేవలందిస్తున్నామన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజల్లో విస్తృత అవగాహన తీసుకొచ్చేందుకు ఇంటింటికి కరపత్రాలను కూడ పంపిణీ




చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పౌరులు ఇంటి నుంచి బయటకు రావాల్సిన అవసరం లేకుండా ఒకే వాట్సప్ మెసేజ్ తో పౌర సేవలను అందుబాటులోకి తీసుకొని రావడమే మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ప్రధాన ఉద్దేశ్యమన్నారు.ఓబీసీ, ఈడబ్ల్యూఎస్, ఆదాయ, నో ఎర్నింగ్,, ఇలా వివిధ శాఖలకు సంబంధించిన అనేక సర్టిఫికెట్లు వాట్సప్ ద్వారా పొందవచ్చని తెలిపారు. అలాగే విద్యుత్తు బిల్లులు. ఆస్తి పన్నుల వంటివి ఈ అధికారిక వాట్సప్ ద్వారా చెల్లించవచ్చన్నారు. ట్రేడ్ లైసెన్సులు, రెవెన్యూ శాఖకు సంబంధించి ల్యాండ్ రికార్డులు, వివిధ సర్టిఫికెట్లు పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. ఏపీఎస్ఆర్టీసీ టికెట్ బుకింగ్, క్యాన్సిలేషన్, జర్నీ రిమైండర్, ట్రాకింగ్ సర్వీసు, రిఫండ్, పీడ్బ్యాక్ తదితర సేవలు వాట్సప్ ద్వారా పొందవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రెవిన్యూ అధికారులు అన్నిరకాల జీవోలు, చట్టాలపై అవగాహన పెంచుకోవాలి..!

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**
**అన్ని మండలాల రెవెన్యూ అధికారులకు**
**రెవెన్యూ అంశాలపై వర్క్ షాప్**

కడప, చీఫ్ బ్యూరో ఏప్రిల్ 16: పల్లె వెలుగు ంవిన్యూ అధికారులు అన్నిరకాల జీవోలు, చట్టాలపై అవగాహన పెంచుకుని.. తమ పనితీరు మెరుగుపరచుకొని బాధ్యతాయుతంగా, జవాబుదారి తనంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని సభా భవన్ లో కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల రెవెన్యూ డివిజన్ల పరిధిలోని తహసీల్దార్లు, డీటీలు, వీఆర్వో, మండల సర్వేయర్ల తో వివిధ రకాల రెవెన్యూ అంశాలపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం (వర్క్ షాప్) జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యులుగా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, ఆర్డీవోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ%౮ా% రెవిన్యూ సేవలలో వేగం, నాణ్యత, పారదర్శకత ముఖ్యమన్నారు. పనితీరులో ప్రమాణాలు పెంచుకోవాలన్నారు. ప్రజలతో కలిసి మెలిసి మమేకం కావాలని, చట్ట ప్రకారం మార్గదర్శకాలు మేరకు పని చేయాలని సూచించారు. వ్యవస్థలో లోపాలు సరిదిద్దుకొని ముందుకు వెళ్లగలిగినప్పుడే శాఖకు మంచి పేరు వస్తుందని అన్నారు. ఏలాంటి సమస్య అయినా కాలాతీతం చేయకుండా వేగంగా స్పందించి చట్టప్రకారం చర్యలు చేపట్టి నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులను ఆయా గ్రామాల వారిగా క్రోడీకరించుకోవాలని సూచించారు. ప్రతి వారం పిజిఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం పై ముఖ్యమంత్రి కార్యాలయం సమీక్ష చేస్తోందన్నారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించడమే మన బాధ్యత అని తెలియజేశారు. సమస్యలపైన అవగాహన పెంపొందించడానికి తహశీల్దార్లు ప్రతి రోజు ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని, ఆ గ్రామంలోని సమస్యలపై ద ృష్టిసారించి పరిష్కార మార్గాలను వెదుకుతూ విజయవంతంగా మండల స్థాయిలో రెవెన్యూ సేవల పనితీరును మెరుగు పరచడం జరుగుతోందన్నారు. వేగంగా స్పందించి క్షేత్రస్థాయిలో వాస్తవాలను విచారణ చేసి చట్టప్రకారం చర్యలు తీసుకొని అర్జీలను నాణ్యతగా సమస్యను పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం చేయడం, నిర్లక్ష్యం వహిస్తే మాత్రం చర్యలు తప్పవని హెచ్చరించారు. భూముల అంశంలో నిబంధనలను ద ృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. గ్రామస్థాయిలో గుర్తించిన అర్జీలను పరిష్కరించడానికి నిరీ?త షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాల్లో రెవెన్యూ అధికారులు వారంలో నాలుగు రోజులు విజిట్ చేసి పూర్తి అవగాహనతో పరిష్కరించాలన్నారు. రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ ఎంక్వయిరీలు నిర్వహించేటప్పుడు సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో కలసి పనిచేయాలన్నారు. అలాగే ప్రభుత్వ భూముల ఆక్రమించుకునే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు రెవెన్యూ



అధికారులు అసైన్డ్ భూములు, ఆర్ఓఆర్, పట్టాదారు పాస్ పుస్తకాలు, చట్టాలు తదితర అంశాలపై పూర్తి అవగాహన కలిగి పని చేయాలన్నారు. 1142 జీవో ప్రకారం ఎలాంటి భూములను ఎవరికి అసైన్ చేయాలి అనే అంశానికి సంబంధించి విధివిధానాలపై, రీ సర్వే, వెబ్ లాండింగ్, మ్యుటేషన్స్ మొదలైన అంశాల్లో క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులకు ఎదురయ్యే సమస్యలు, అనుభవాలపై సమీక్ష నిర్వహించి, ఆయా రెవెన్యూ డివిజన్ అధికారులకు, తహసీల్దార్లకు పునశ్చరణ అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, చిన్నయ్య, ల్యాండ్స్ సర్వే ఎడి మురళీక ృష?, నాలుగు రెవిన్యూ డివిజన్ల తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, సర్వేయర్లు, వీఆర్వో లు, తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సంస్కరణల మధ్య ఆధునికతకి మరో అడుగు

## ఎఐఎంఎల్ ల్యాబ్ ప్రారంభం

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 16 . పల్లె వెలుగు ):శాంతి రామ్ ఇంజినీరింగ్ కళాశాలలో సిఎస్సి (ఎఐఎంఎల్) శాఖ ఆధ్వర్యంలో అత్యాధునిక సాంకేతికతతో నిర్మించిన ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్ (ఎఐఎంఎల్) ల్యాబ్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. ఎం. శాంతిరాముడు , ఛైర్మన్, ఆర్జీఎమ్ శాంతి రామ్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ హాజరై ల్యాబ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

"ప్రపంచం వేగంగా మారుతున్న డిజిటల్ యుగంలో, విద్యార్థులకు ఆధునిక టెక్నాలజీలపై అవగాహన అవసరం. ఎఐఎంఎల్ లాంటి సాంకేతిక రంగాల్లో నైపుణ్యం కలిగి ఉండటం విద్యార్థుల భవిష్యత్తుకు కీలకం. ఈ ల్యాబ్ ద్వారా విద్యార్థులు స ృజనాత్మకతను అభివ ృద్ధి చేసుకొని పరిశోధనల్లో భాగస్వాములవుతారు. ఇలాంటి ల్యాబ్ ఏర్పాటుకు తోడ్పడిన విభాగాధిపతులు, బోధన సిబ్బంది అందరికీ అభినందనలు"



అన్నారు.ప్రిన్సిపాల్ డా. ఎం. వి. సుబ్రమణ్యం మాట్లాడుతూ,

"ఈ ల్యాబ్ ద్వారా విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ పెరుగుతుంది. కొత్త పద్ధతుల్లో నేర్చుకునే అవకాశాలు ఏర్పడతాయి. ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తయారుచేసే దిశగా ఇది ఒక పెద్ద ముందడుగు."డా. డి. వి. అశోక్ కుమార్ , డీన్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ మాట్లాడుతూ,ఎఐఎంఎల్ ల్యాబ్ విద్యార్థులలో పరిశోధనాత్మక ఆలోచనల్ని పెంపొందించేందుకు, నూతన ఆవిష్కరణల దిశగా ప్రోత్సహించేందుకు ఉపయోగ పడుతుంది." అని తెలిపారు.ఈ ప్రారంభ కార్యక్రమానికి కళాశాల డీన్లు, విభాగాధిపతులు, బోధన సిబ్బంది, ముఖ్యంగా ఎఐఎంఎల్ విభాగం బ ృందం హాజరై విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తమ నైపుణ్యాలను మెరుగుపర్చాలని వారు ఆకాంక్షించారు.



## ఘనంగా వీరేశలింగం పంతులు జయంతి



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 16 . పల్లె వెలుగు ):తెలుగు జాతికి వెలుగు బాటలు వేసిన కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి సందరరేగా బాల అకాడమీ పాఠశాలలో సందేశాత్మక కార్యక్రమం నిర్వహించారు ఇందులో భాగంగా కందుకూరి వీరేశలింగం చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఆయనకు అందరూ నీరా జనాలు అర్పించారు. పాఠశాల ప్రిన్సిపల్ మాధవీలత కరస్పాండెంట్ ఎంజెఎఫ్. లయన్. ఎం.జి.వి. రవీంద్రనాథ్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రిన్సిపల్ మాధవీలత మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం తెలుగు పండితులు, బహుముఖ ప్రజ్ఞాశాలి, స్త్రీవిద్య వ్యాప్తి కోసం క ృషి చేశారు. సమాజంలోని దురాచారాలను అరికట్టి, బాల్యవివాహాలను అడ్డుకొని, వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించినటువంటి గొప్ప సంఘసంస్కర్త,'రాజశేఖర్ చరిత్ర'వంటి నవలలు రాసిన సాహితీవేత్త, 'హితకారిణి'సమాజాన్ని స్థాపించి తన ఆస్తి మొత్తం దానం చేసిన దానకర్త అని ఆయన జీవితం అందరికీ ఆదర్శం'అంటూ ఉపన్యాసంలో తెలియజేశారు. అంతేకాకుండా చిన్నారులు కందుకూరి వీరేశలింగం వేషధారణలో వచ్చి అందరినీ ఆకట్టుకున్నారు.

## హెడ్ పోస్ట్ మాస్టర్ పద్మావతమ్మకు రాష్ట్రస్థాయి పురస్కారం



పల్లె వెలుగు ఏప్రిల్ 16 డోన్ హెడ్ పోస్ట్ ఆఫీస్ నందు రాష్ట్ర ఉద్యోగ సంఘాల మాజీ ఉపాధ్యక్షులు ఆలా లక్ష్మీకాంతరెడ్డి ఆధ్వర్యంలో కర్నూల్ రివిజన్ నుండి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉద్యోగ పురస్కారం తిరుపతిలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి పురస్కారాల కార్యక్రమంలో డోన్ నుండి పోస్ట్మాస్టర్ పద్మావతమ్మ అవార్డు పురస్కారమును అందుకున్న సందరరేగా డోన్ పోస్ట్ ఆఫీస్ నందు ఇన్చార్జి పోస్టుమాస్టర్ నాగరాజు అధ్యక్షతన మెమొంటో తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ ఉమ్మడి జిల్లాల ఉద్యోగ సంఘాల మాజీ అధ్యక్షులు కాంత రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు పోస్టల్ ఉద్యోగులు రాజేష్ నాయక్, రామ శివయ్య, మహేష్, వెంకటేష్, ఏబీపీఎం లక్ష్మి, బిపిఎం సంఘాల నాయకులు చంద్రకాంత్, పోస్ట్ మాన్ వేణు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్ మరియు ఓపెన్ డ్రింకింగ్ తనిఖీలు

**కర్నూల్ మూడవ పట్టణ పోలీసులు.**



కర్నూలు పల్లె వెలుగు . కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూల్ మూడవ పట్టణ పోలీసులు ఈ రోజు డ్రంకెన్ డ్రైవ్ , ఒపెన్ డ్రింకింగ్ తనిఖీలు నిర్వహించారు. డ్రంకెన్ డ్రైవ్ లో 5 మంది పట్టుబడ్డారు. వీరందరి పై కేసులు నమోదు చేసి కోర్టులో హజరు పరిచారు. కర్నూలు జెఫ్ సి ఎం కోర్టు వారు ఒక్కొక్కరి పై రూ. 10 వేల జరిమానా విధించారు. బహిరంగప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై 18 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేశారు. కర్నూలు జె ఎఫ్ సి ఎం కోర్టు వారు ఒక్కొక్కరిపై రూ. 1000 జరిమానా విధించారు.

## పంచాయతీరాజ్ శాఖలో సంస్కరణలో ఇలాంటి ఒకటవకలు జరగలేదు



కర్నూలు పల్లె వెలుగు . ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు నేత ృత్వంలో పంచాయతీరాజ్ శాఖ మాత్యులు, ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ పర్యవేక్షణలో పంచాయతీ రాజ్ కమిషనర్ మైలవరపు క ృష? తేజ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అతి పెద్ద శాఖ అయిన పంచాయతీరాజ్ శాఖలో సంస్కరణలో భాగంగా పంచాయతీల విస్తరణాధికారి పోస్టును డిప్యూటీ ఎంపీడీవో గా మార్పు చేస్తూ ఎంపీడీవో పదోన్నతులలో ఈవో లకు 60% చేస్తూ %+.ా మీా చీా% 35 విడుదల చేసిన పై ప్రభుత్వ పెద్దలకు అందరికీ, పంచాయతీల విస్తరణ అధికారులు కర్నూలు జిల్లా కల్లూరు మండలము %ణఎ%. ఎంపీడీవో, మరియు పంచాయతీ కార్యదర్శులు కర్నూలు జిల్లా కల్లూరు మండలము. వారు క ృతజ్ఞతాభి వందనములు తెలియజేయుచున్నారు. అంతేకాకుండా సదరు %+.ా మీా చీా% 35 లో ఎంపీడీవో పదోన్నతులలో ఏవో లకు 34% మాత్రమే అవకాశం కల్పించడం పై ఏవో లకు అన్యాయము జరిగినదని తమకు 50% హోదా కల్పించాలని వినతిపత్రములు సమర్పించు చున్నారు. అందుపై ప్రభుత్వ పెద్దలు తీసుకున్న నిర?యం సబబుగా ఉన్నదని గ్రామపంచాయతీలలో బిల్ కలెక్టర్, జూనియర్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు గ్రేడ్ నుండి గ్రేడ్ %ఎ×% వరకు మరియు పంచాయతీ విస్తరణాధికారులు వారి సంఖ్య బలము ఎక్కువగా ఉండుటవలన మండల పరిషత్ మరియు జిల్లా పరిషత్ లలో జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, టైపిస్టులు, ఏవోసంఖ్య బలం తక్కువ ఉండుటవలన పైవిధంగా పదోన్నతుల కోట నిర?యించియున్నారని ఈ పత్రికాముఖముగా తెలియపరచుకొనుచు ఏవోలు చేస్తున్న చర్యలను తీవ్రముగా ఖండించడం జరుగుతున్నది. ఏవోలు కేడర్ స్ట్రెంత్ ప్రకారము 784 ఈవో కిడర్ స్ట్రెంత్ 660 గా ఉదహరిస్తున్నారు కానీ ప్రభుత్వ ఉత్తర్వులు 347 %+ూ% ప్రకారము ఏవో లకు 10% మాత్రమే ప్రోమోషన్ కోట కల్పించియున్నారు. తదుపరి 330 %+ూ% ప్రకారము ఏవోలకు 34% పెంచడం జరిగియున్నది. గత 20 సంవత్సరములగా ప్రభుత్వముతో పోరాడగా మా కెడర్ స్ట్రెంత్ ప్రకారము 66% బదులుగా 60% ఇచ్చుట జరిగినది. ఈ విషయములో ఎవరికి అన్యాయము జరిగలేదని ప్రభుత్వముకు విన్న వించుకొనుచున్నాము.

## వైభవంగా శ్రీ వాగీశ తీర్థుల ఆరాధన





మంత్రాలయం, ఏప్రిల్ 16 న్యూస్ : కర్నాటక రాష్ట్రం, నవబ ృందావన గడ్డపై వెలిసిన వాగీశ తీర్థుల ఆరాధన వేడుకలు వైభవంగా జరిగింది. బుధవారం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో, వాగీశతీర్థుల ఆరాధన వేడుకలను పురస్కరించుకుని, వాగీశ తీర్థుల బ ృందావనానికి విశేష పంచామ ృతాభి షేకం, ఫల పుష్పాభి షేకం తదితర ప్రత్యేక పూజలు చేసి హారతి ఇచ్చారు. భక్తులు స్వామి బ ృందావనాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు శ్రీ మూల రామ దేవతలకు వివిధ అభిషేకాలతో పూజలు చేసి ధూప దీప నైవేద్యాలను సమర్పించి మంగళహారతులు ఇచ్చారు. అనంతరం పీఠాధిపతి శ్రీ సుభుదేంద్ర తీర్థులు భక్తులకు ఫల మంత్రాక్షితలు ఇచ్చి, ముద్రదారణ చేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మఠం అర్చకులు మురళి స్వామి ద్వారపాలక ఆనంతస్వామి , తదితరులు ఉన్నారు.

# హెూంగార్డుల సంక్షేమం పై ప్రత్యేక దృష్టి



## సదరన్ రీజియన్ హెూంగార్డు కమాండెంట్ ఎం. మహేష్ కుమార్.

**కర్నూలు పల్లె వెలుగు**......హెూంగార్డుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి చర్యలు చేపట్టామని సదరన్ రీజియన్ హెూంగార్డు కమాండెంట్ ఎం. మహేష్ కుమార్ తెలిపారు. ఈ సంధఠరేగా బుధవారం కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలోని హెూంగార్డు ఆఫీసులో 8 జిల్లాల హెూంగార్డు ఇంచార్జ్ పోలీసు అధికారులతో కమాండెంట్ ఎం. మహేష్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సంధఠరేగా సదరన్ రీజియన్ హెూంగార్డు కమాండెంట్ మాట్లాడుతూ. ..హెూంగార్డుల సంక్షేమం పై తీసుకోవలసిన చర్యల గురించి ఆరా తీసి, అడిగి తెలుసుకున్నారు. అందరి ఒకే విధమైన నిబంధనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మ ృతి చెందిన కుటుంబాల పిల్లలకు కారుణ్యనియమాకాల ఉద్యోగాలు , ఎక్స్ గ్రేషియా గురించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ముఖ్యంగా హెూం గార్డ్స్ ఇంచార్జ్ లు మరియు ఆర్ ఐలు, హెూం గార్డ్స్ అందరూ వారి యొక్క విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. హెూంగార్డులు క్రమశిక్షణతో ఉండే విధంగా మరియు దుర అలవాట్లకు లోను కాకుండా వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని , సత్ప్రవర్తన తో పోలీస్ శాఖ కి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పెండింగ్ లేకుండా అన్ని పనులు సక్రమంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎఆర్ క ృష? మోహన్, అడిషనల్ ఎస్పీ ఇంటెలిజెన్స్ ఆర్. రాఘవేంద్ర , హెూంగార్డ్స్ డిఎస్పీలు %ఖ. ఎ. ఎ. ూ. ఎ%.ప్రసాద్, %ఖజీవీ% చిరంజీవి, భాస్కరరావు, ఆర్ ఐ జావేద్, హెూం గార్డ్స్ ఆర్ ఐలు సోమశేఖర్ నాయక్, పోతలరాజు తదితరులు పాల్గొన్నారు.




# మంత్రాలయం నీళ్ళే మా గ్రామానికి అందించండి

## -కల్లుదేవకుంట గ్రామ సర్పంచ్ ,గ్రామస్తులు

## ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ పద్మజా వినతి



**మంత్రాలయం, ఏప్రిల్ 16 న్యూస్:** మంత్రాలయం నుంచి వచ్చే తాగునీరే మా గ్రామానికి అందించాలని కల్లుదేవకుంట గ్రామ సర్పంచ్ రవీంద్ర రెడ్డి, గ్రామ పెద్దలు గ్రామస్తులు ఆర్డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఈఈ పద్మజా, ఆర్డబ్ల్యూఎస్ ఎఈ వెంకటరమణను కోరారు. బుధవారం కల్లుదేవకుంట గ్రామ సర్పంచ్ అధ్వర్యంలో గ్రామం నుంచి మూడు బొలోరో లు నాలుగు ఆటోలో ఆదోని ఆర్డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం దగ్గరకు వెళ్ళారు. అయితే ఎగ్జిక్యూటివ్ ఈఈ పద్మజ ను కలిసి తాగునీటి సమస్యను వివరించారు. అయితే ఆమె సూగూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నుంచి కల్లుదేవకుంట, చిలకలడోణ గ్రామాలకు తాగునీటిని సరఫరా చేయిస్తామన్నారు. అయితే కల్లుదేవకుంట గ్రామస్తులు సూగూరు నుంచి వచ్చే నీరు మాకొద్దు అని మాకు మంత్రాలయం నుంచే తాగునీటిని సరఫరా చేయాలని కోరారు. అందుకు ఏఈఈ పద్మజ కల్లుదేవకుంట గ్రామస్తుల నిర?యం మేరకు మంత్రాలయం నుంచి తాగునీటిని సరఫరా చేయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే నీరు రావడం లేదని ఎద్దుల బండ్లపై రోడ్డు పైకి వచ్చి ఆందోళనలు చేస్తే తప్పకుండా మీకు సూగూరు నుంచి నీటిని మాత్రమే సరఫరా చేయాల్సి వస్తుందని సూచించారు. ఒక వేళ ఏదైన నీటి సమస్య వస్తే రెండు రోజులు ఓపికగా ఉండి నీటిని వ ృథా చేయకుండా గ్రామస్తులు సమన్వయం పాటించాలని సూచించారు. అందుకు కల్లుదేవకుంట గ్రామ సర్పంచ్ రవీంద్ర రెడ్డి తో పాటు గ్రామస్తుల అంగీకారం మేరకు ఎగ్జిక్యూటివ్ ఈఈ పద్మజ నీటిని సరఫరా చేసేందుకు వొప్పుకున్నాను.

## రాష్ట్ర మంత్రులను కలిసిన ఎం.పి బస్తిపాటి నాగరాజు



**కర్నూలు పల్లె వెలుగు0తంతంత** కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు బుధవారం విజయవాడలో పలువురు రాష్ట్ర మంత్రులను మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, మత్స్యశాఖల మంత్రి అచ్చెన్నాయుడు, మున్సిపల్, పట్టణాభివ ృద్ధి శాఖ మంత్రి నారాయణ , గనులు భూగఠ౯వనరులు , ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్రలను సచివాలయంలో ని వారి వారి కార్యాలయాల్లో కలిశారు.. ఈ సందఠరేగా జిల్లాలోని పలు అంశాలపై మంత్రులతో చర్చించిన ఎం.పి నాగరాజు, జిల్లా అభివ ృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు..



# సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలి

## కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన నగర పంచాయితి వర్కర్స్.

**బేతంచెర్ల ఏప్రిల్ 16( పల్లె వెలుగు** మున్సిపల్ కార్మికులకు గత సమ్మె కాలపు ఒప్పందాలను ప్రభుత్వం అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య కోరారు. బేతంచర్ల నగర పంచాయతి కార్యాలయం ఆవరణలో బుధవారం సిఐటియు నాయకులు వైబి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ. 26వేల రూపాయలు ఇచ్చి, విధులు నిర్వహిస్తూ మరణించిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, అలాగే పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యంతో పాటు బీమా సౌకర్యం కల్పించాలని, గత సంవత్సరం సమ్మె కాలపు సమయంలో, రాష్ట్ర ఉన్నత అధికారులతో సిఐటియు రాష్ట్ర నాయకత్వం చర్చించిన విషయాలలో మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ఉన్నతాధికారులు, అప్పటి పాలక ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. అయితే ప్రభుత్వం మారి,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో అప్పుడు ప్రతిపక్షంగా ఉన్న చంద్రబాబు సానుకూలంగా స్పందించి, అధికారంలోకి వచ్చిన తర్వాత, ఏ మాత్రం పట్టించుకోకపోవడం సరైనది కాదని వారన్నారు. చాలీచాలని వేతనాలతో జీవితాలు గడుపుతున్న మున్సిపల్ కార్మికులకు నెలనెలా జీతాలు ఇవ్వకపోగా,రెండు నుంచి నాలుగు నెలలు దాకా వేతనాలు ఇవ్వకపోవడం ఎంతవరకు న్యాయమని వారు ప్రశ్నించారు. అర్ధాకలితో రాత్రి పగలు తేడా లేకుండా ఊరు వాడలు శుభ్రపరచడంలో వేకువజామునే లేచి సేవ చేస్తున్న మున్సిపల్ కార్మికుల జీవితాలతో కూటమి ప్రభుత్వం స్పందించకపోవడం చాలా దుర్మార్గమని వారన్నారు. మున్సిపల్ కార్మికుల కుటుంబ పోషణ దుఠరమైన పరిస్థితిలో ఉందని పిల్లల చదువులు, రవాణా ఆరోగ్యం వంటి సమస్యల వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ కార్మికుల సమస్యలపై ప్రస్తుత కూటమి ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని వారి డిమాండ్ చేశారు లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో భవిష్యత్తులో ఉద్యమాలు ఉద్ధ ృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యల తో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్ హరి ప్రసాద్ కు సమర్పించారు. స్పందించిన కమిషనర్ మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలను ఉన్నత అధికారుల ద ృష్టికి తీసుకెళ్లి,న్యాయం జరిగే విధంగా క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి సంజీవ నాయుడు, మున్సిపల్ కార్మికులు నాగ ముని, ఆంజనేయులు, నాగరాజు, మద్దమ్మ, వెంకటలక్ష్మి, శివమ్మ, పద్మావతి, ఇందిరమ్మ, మహేశ్వరి, ఆదిలక్ష్మి, రామసుబ్బయ్య, రామాంజనేయులు, చిన్న ఓబులేసు, రంగడు, బాలమ్మ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.



## కర్నూలు నందు గల సాయి అనాధ ఆశ్రమాన్ని తనిఖీ చేసిన న్యాయమూర్తి

**కర్నూలు పల్లె వెలుగు** ..జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి , మరియు ఎల్ ఎస్ యు యం కమిటీ సభ్యులైన శివరాం, డిప్యూటీ చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్, రాయపాటి శ్రీనివాసులు, పారా లీగల్ వాలంటీర్ లు కలసి బుధవారం నాడు కర్నూలు బుధవారపేట నందు గల సాయి అనాధ ఆశ్రమాన్ని తనిఖీ చేయడం జరిగింది. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో తనిఖీ చేపట్టారు. ఆశ్రమంలోనీ నిరాశ్రయులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అనాధ ఆశ్రమంలో పరిశీలించడానికి సరైన రికార్డులు లేవని అలాగే పరిశుభ్రతను పాటించడం లేదని అక్కడి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు .అనాధాశ్రమానికి సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసుకోలేదని వారిని మందలించారు, ఇకనుంచైనా రికార్డులను మెయింటైన్ చేస్తూ అనాధ ఆశ్రమాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.



# శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం

**లోక కళ్యాణం కోసం శ్రీశైలంలో దేవస్థానం 16 పల్లె వెలుగు** సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. నాగా ప్రతి బుధవారం, సంకటహర చవితిరోజులు మరియు పౌర?మిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికీ ఈ విశ్లేషకాభిషేకం మరియు పూజాదికాలు దేవసానంసీవిగా నిర్మారిసేనగా: నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, వలుపలోసరాలతోనూ, హంద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం



వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం అభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోలను కోరికలు నెరవేరుతాయని ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని. ముఖ్యంగా విద్యార్థులలో ఆచిన శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షిత పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష‘తి ఉంది. భక్తులు దీక్షల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణనితిగా పేరొందాడు. చెక్కని వల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## జర్నలిస్టులకు మా వంతు సహకారం అందిస్తాము

## మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె ఏప్రిల్ 16 పల్లె వెలుగు** జర్నలిస్టులకు మా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. బుధవారం ఎపియుడబ్ల్యూజే రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన 2025 నూతన సంవత్సర డైరీని స్థానిక మీడియా విలేకరులు మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి అందజేశారు ఎపియుడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా నంద్యాల జిల్లా అధ్యక్షుడు 99 టీవీ మదార్, మండల శాఖ అధ్యక్షుడు బిగ్ టీవీ సయ్యద్ హుస్సేన్, గౌరవాధ్యక్షుడు, గ్రామీణ వార్త ఎడిటర్ ఉప్పు రాజశేఖర్ లు పట్టణంలోని ఆయన స్వగ ృహం నందు కలిసి డైరీ ని అందజేశారు.

# లక్ష్యాల సాధనకు బ్యాంకర్లు సహకరించాలి



## ప్రత్యేక డిసిసి బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశాలు జిల్లాలో ఎస్సి కార్పోరేషన్ ద్వారా 828 యూనిట్ల ఏర్పాటు

**వైయస్సార్ కడప, చీఫ్ బ్యూరో ఏప్రిల్ 16 : పల్లె వెలుగు** ప్రభుత్వం నిర్ధేశించుకున్న లక్ష్యాల సాధనకు బ్యాంకర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన ప్రత్యేక డిస్ట్రిక్ట్ కన్సల్టెటివ్ కమిటీ (%ణజజ%) బ్యాంకర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో.. జిల్లాలోని అన్ని బ్యాంకులకు ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిర్దేశించిన పలురకాల ఎళీళీణ లక్ష్యాలపై ఆయా బ్యాంకుల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందఠరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి కార్పొరేషన్ ద్వారా అర్హులైన నిరుద్యోగులకు వివిధ రకాల సెక్టార్ల ద్వారా ఉపాధి అవకాశాలను కల్పించేందుకు సబ్సిడీ రుణాలను అందిస్తోందన్నారు. అందులో భాగంగా పరిశ్రమల రంగం, ట్రాన్స్పోర్ట్ సెక్టార్, వ్యవసాయ రంగం విభాగాలలో 828 యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మొత్తం యూనిట్లకు రూ 34.40 కోట్లు లక్ష్యం నిర్దేశించడం జరిగిందన్నారు. ఇందులో లబ్ధి దారుల పెట్టుబడి 1.72 కోట్లు కాగా, బ్యాంకు రుణాల సాయం 19.11 కోట్లు, ప్రభుత్వం సబ్సిడీ రూ13.57 కోట్లు అందించనుందని తెలిపారు. గ్రౌండింగ్ కానున్న ఈ యూనిట్లపై బ్యాంకర్లు, సంబందిత ఫైనాన్స్ కార్పొరేషన్ల అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. %ూూాదీవీమీ% పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి, వారికి ఆర్థిక చేయుతనివ్వడంలో, ప్రభుత్వ ఆశయం నెరవేర్చడంలో బ్యాంకర్లు భాగస్వామ్యం కావాలన్నారు. గత ఆర్థిక సంవత్సరంకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధనకు క ృషి చేసిన బ్యాంకర్లను ఈ సందఠరేగా జిల్లా కలెక్టర్ అభినందించారు.

అలాగే ప్రస్తుత ఆర్థిక సం లో జిల్లా ఆర్థిక వ ృద్ధిరేటు 15.2% సాధించడానికి పశుసంవర్ధక,హార్టికల్చర్, పరిశ్రమ, సర్వీసుల రంగాలలో రైతులు అభివ ృద్ధి చెందేందుకు బ్యాంకర్స్ సహకరించాలని కోరారు. ఈనెల 29వ తేదీన కడప హార్టికల్చర్ కాంక్లేవ్ నిర్వహిస్తున్నట్లు ఇందులో బ్యాంకర్లు పాల్గొనాలని సూచించారు. అన్ని రకాల బ్యాంకు శాఖలు ఆయా పట్టణ, గ్రామీణ పరిధిలో రుణ పథకాలకు అర్హత పొందిన లబ్దిదారులకు పెండింగ్ లేకుండా రుణాలు అందించాలని



బ్యాంకు అధికారులను ఆదేశించారు. అర్హులైన యువ పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు లబ్ధి చేకూర్చేలా రుణ సదుపాయాలు కల్పించాలన్నారు. రైతులకు ఆయా బ్యాంకు శాఖలు పంట రుణాలను లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ముందుగా.. ... డిసిసి, సమావేశం కు సంబంధించిన అజెండా, వివరాలను జిల్లా లీడ్ బ్యాంకు చీఫ్ మేనేజర్ జనార్ధనం వివరించగా..అనంతరం ఎస్సీ కార్పోరేషన్ ఈడీ రాజ్యలక్ష్మి ఎస్సీ కార్పొరేషన్ కు సంబంధించి అజెండా వివరాలను కలెక్టర్ కి వివరించారు.

ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు చీఫ్ మేనేజర్ జనార్ధనం, నాబార్డ్ ఏజిఎం విజయ విహారి, కెనరా బ్యాంకు డి ఎం విలియమ్స్, ఎస్బిఐ ఎజిఎం వాణీ కిషోర్ కుమార్ రెడ్డి, ఏపీజిబి ఎజిఎం శ్రీనివాస ప్రసాద్, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ రాజ్యలక్ష్మి,డిఆర్డీఏ, మెప్మా పిడీలు ఆనంద్ నాయక్, కిరణ్ కుమార్,మైనారిటీ కార్పోరేషన్ ఈడీ డా. వి.బ్రహ్మయ్య, వ్యవసాయ శాఖ జేడి నాగేశ్వరరావు, జిల్లా ఉద్యాన అధికారిణి సుభాషిణి,పరిశ్రమల శాఖ జీఎం చంద్ బాషా,పశు సంవర్ధక శాఖ జేడి శారదమ్మ,వివిధ బ్యాంకుల ప్రతినిధులైన జిల్లా మేనేజర్లు, ఆర్.ఎం.లు, తదితరులు పాల్గొన్నారు.

## అంచనాల కమిటీ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 16 పల్లె వెలుగు** చిత్తూరు జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో బుధవారం నిర్వహించిన అంచనాల కమిటీ సమీక్ష సమావేశంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే, పంచనాల కమిటీ సభ్యురాలు భూమా అఖిలప్రియ పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ తో పాటు, అంచనాల కమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందఠరేగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ అంచనాల కమిటీ ద్వారా అమలు పరచాల్సిన అంశాలను గురించి సమీక్ష నిర్వహించారు.



# ఉపాధి కూలీల మరణం ఎంతో బాధాకరం...

**మొగల్తూరు హైవేలో అదుపుతప్పి ఉపాధి పని ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్న ఉపాధి కూలీలను ఢీకొని పంట బోదెలో పడిన వాహనం .. ఇద్దరు మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు... నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రి నందు చనిపోయిన మృతదేహాలను పరిశీలించి, క్షతగాత్రులను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్..**



మొగల్తూరు/నరసాపురం: చీఫ్ బ్యూరో ఏప్రిల్ 16, పల్లె వెలుగు బుధవారం ఉదయం సుమారు 8.00 గంటల సమయంలో మొగల్తూరు హైవే పక్కన నల్లవారి తోట ప్రాంతంలోని పంట బోదు పూడిక తీత పనులకు వచ్చి పని ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్న సమయంలో అకస్మాత్తుగా మినీ వ్యాన్ దూసుకువచ్చి గుద్దడంతో ఇద్దరు మహిళలు మొగల్తూరు మండలం నక్కవారిపాలెంకు చెందిన కడలి పావని (40 ), గుబ్బల గంగాదేవి (50) లు మ ృతి చెందగా, గుబ్బల మాణిక్యరావు (56), గుడాల సత్యనారాయణ (45) క్షతగాత్రులు అయ్యారు. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ హుటాహుటిన సంఘు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించిన అనంతరం, నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మ ృతదేహాలను చూసి, క్షతగాత్రులను పరామర్శించి, బాధిత కుటుంబాలను ఓదార్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, చనిపోయిన వారికి వెంటనే పోస్టుమార్టం పూర్తిచేసి కుటుంబ సభ్యులు అందజేయాలని ఆదేశించారు. మ ృతులకు, క్షతగాత్రులకు ప్రభుత్వపరంగా పరిహారం అందించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంలో నరసాపురం ఆర్డీవో దాసిరాజు, డి.ఎస్.పి శ్రీ వేద, తహాసిల్దార్, హాస్పిటల్ సూపరింటెండెంట్, తదితరులు ఉన్నారు.

## చౌడేశ్వరి అమ్మవారి ఆలయ అభివృద్ధికి రూ. 71000 చందా కానుక



నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం అభివృద్ధి కొరకు నందవరం గ్రామ వాస్తవ్యులు కొమ్మిరెడ్డి కోటేశ్వర రెడ్డి కూతురు శివమ్మ వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు 71,000/- రూ చందాను ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి సమక్షం లో ఆలయ అర్చకులకు అందచేశారు.

## పైపులైను మరమ్మత్తులు



కొత్తపల్లి- పల్లె వెలుగు : మండలంలోని గువ్వలకుంట్ల గ్రామంలోని ఎస్సీకాలనీలో పబ్లిక్ పైప్లాన్ లీకేజీ అయింది. ఈ విషయాన్ని కాలనీ వాసులు పంచాయతీ కార్యదర్శి చాందీనికి పిర్యాదు చేశారు. దీంతో బుధవారం ఆమె స్పందించి స్వచ్ఛభారత్ కార్మికులు, వాటర్ మ్యాన్లతో పైపు లైన్ కు మరమ్మత్తులు చేపట్టారు. దెబ్బతిన్న పైపుకు మరమ్మత్తులు చేయించి కొత్తపైపువేసి సమస్యను పరిష్కరించారు. వేసవికాలంలో నీటి కొరత లేకుండా చూస్తామని చెప్పారు

# పైపులైన్ పనులను నిలిపివేయాలని పట్టణ బంద్,



## స్వచ్ఛందంగా బంద్ పాటించిన వ్యాపారస్తులు.. జేఏసీ

నందికొట్కూర్ ఏప్రిల్ 16( పల్లె వెలుగు )పట్టణంలో వెళ్లే ఓర్వకల్ పైప్ లైన్ పనులను వెంటనే నిలుపుదల చేయాలని బుధవారం జేఏసీ ఆధ్వర్యంలో పట్టణ బంద్ చేపట్టారు.వ్యాపారస్తులు స్వఛరేదంగా బంద్ పాటిస్తూ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందరరేగా పటేల్ సెంటర్ కూడలిలో ఏర్పాటు చేసిన సమావేశంలో జేఏసీ నాయకులు ఎం నాగేశ్వరరావు, దాసి సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్ చాంద్ బాషా, రఘురాం మూర్తి, వై నరసింహులు, అల్వాల రమేష్, మన్సూర్, గౌరీ గణేష్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, దూదేకుల పండ్ల తిక్కయ్య పి, పక్కిరి సాహెబ్,శ్రీనివాసులు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుండి 56 కిలోమీటర్లు ఉన్న ఓర్వకల్లుకు 258 కోట్ల బడ్జెట్ తో దేవరాజ్ స్టీల్ ప్లాంటుకు మరియు పారిశ్రామిక హబ్ కు 8 అడుగుల వెడల్పు 8 అడుగులు లోతు లో పైప్ లైన్ ద్వారా నీటిని తీసుకువెళ్లేందుకు పైప్ లైన్ వేయడం జరుగుతుందన్నారు.ఈ పైప్ లైన్ పనులలో చాలా చోట్ల ప్రమాదాలు జరిగిన ప్రజలు వ్యతిరేకించిన పైప్ లైన్ తీసుకు వెళ్ళడం ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. ప్రస్తుతం పైపులైన్ నిర్మాణ పనులు బ్రహ్మంగారి మఠం దగ్గరికి రావడంతో అక్కడి నుండి 5 కిలోమీటర్లు పట్టణంలో పాత బస్టాండ్ మీదుగా మార్కెట్ యార్డ్ కు పైప్ లైన్ వేస్తుండగా అడ్డుకోవడం జరుగుతుందన్నారు. పట్టణంలో 8 అడుగులు వెడల్పు 8 అడుగులు లోతు పోతే షాపులు, ఇండ్లు, పడిపోయే ప్రమాదం ఉందనీ మంచినీటి పైపులు, విద్యుత్ తీగలు తెగిపోయి షాపులకు వాహనదారులకు పాదాచార్లకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుందన్నారు, ఇప్పటికే రోడ్డు వెడల్పు పేరుతో వ్యాపారస్తులకు నష్టం చేయడం జరిగిందనీ మరియు ఊరు చివర్ల నేషనల్ హైవే పోవడంతో వ్యాపారం లేక చేసిన అప్పులు తీర్చలేక త్రివ ఆందోళనకు గురవుతున్నారన్నారు.వీటికి తోడు పట్టణంలో పైప్ లైన్ నిర్మాణ త్రవ్వకాలు చేపడితే త్రివ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు,

కావున తక్షణమే ఎమ్మెల్యే గీత జయసూర్య, ఎంపీ బైరెడ్డి శబరిమ్మ,మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, టిడిపి నంద్యాల పార్లమెంటు ఇంచార్జి మంద్ర శివానందరెడ్డి, నందికొట్కూరు టిడిపి ఇన్చార్జి గౌరు వెంకట్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టి పైప్ లైన్ ఊరు చివరన వెళ్లేటట్లు కృషి చేయాలని వారు కోరారు,ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గోపాలక ృష?, బెస్తరాజు, ఎం కర?, ఎస్ ఉస్మాన్ భాష, డి బాబు, అబ్దుల్ రషీద్, బాలస్వామి, దిలీప్, రజితమ్మ, షాలుమియా, సలాం, కిరణం అసోసియేషన్, మెడికల్ అసోసియేషన్, క్లాత్ మార్కెట్ అసోసియేషన్, ఫర్టిలైజర్స్ అసోసియేషన్, ఫ్రూట్ వర్కర్స్ యూనియన్,జువెలరీ అసోసియేషన్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం విద్యార్థులకు అవార్డులు అందించిన మంత్రి నారా లోకేష్



చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు ) ఏప్రిల్ 16 : కుప్పం ప్రభుత్వ వ ృత్తి విద్యా జూనియర్ కళాశాలలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఒకేషనల్ అధ్యాపకులు జగదీష్ బాబు అభినందించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన షైనింగ్ స్టార్ - 2025 పేరుతో రాష్ట్ర ఐటి మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులు సుష్మిత, శ్రీనివాసులకు బంగారు పథకాలు, ల్యాప్టాప్ లు అందించి శాలువాలను కప్పి ఘనంగా సన్మానించారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రభుత్వం సహాయపడుతుందని పేర్కొన్నారు. వ ృత్తి విద్యా జూనియర్ కళాశాల సీనియర్ అధ్యాపకులు జగదీష్ బాబు మాట్లాడుతూ... తమ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడం సంతోషకరమన్నారు. ఇలాగే ప్రతి ఏట జరిగే పరీక్షలలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ సీనియర్ అధ్యాపకులు జగదీష్ బాబు, జిల్లా ఇంటర్ విద్యాధికారి సయ్యద్ మౌలా, ప్రిన్సిపల్ జ్యోతిష్వరన్, అధ్యాపకులు ఫక్రుద్దీన్, రిజ్వానుల్లా భాష, షాహిద్ తాజ్, అనిల్, రోజా, అర్చన తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.



# రైతులకు నాణ్యమైన పురుగుమందులను అందజేయడమే ప్రభుత్వ ధ్యేయం: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



తాడేపల్లిగూడెం చీఫ్ బ్యూరో : ఏప్రిల్ 16, పల్లె వెలుగు
రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు అందించే లక్ష్యంతో ఖచ్చితమైన ప్రయోగ ఫలితలను అందజేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

బుధవారం తాడేపల్లిగూడెంలోని ఎరువుల నియంత్రణ ఉత్తర్వుల ప్రయోగశాలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సందర్శించి, రాష్ట్రంలోనే మొట్టమొదటిగా తాడేపల్లిగూడెం ప్రయోగశాల నందు రూ.27 లక్షలతో ఏర్పాటుచేసిన అటోమిక్ అబ్సెర్షన్ స్పెక్ట్రో ఫోటోమీటర్ ను, రూ.21 లక్షలతో ఏర్పాటు చేసిన గ్యాస్ లిక్విడ్ చోరోమెటోగ్రఫీ మిషనరీని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రయోగ పరీక్షలు నిర్వహించే విధానాన్ని శిక్షణ పొందిన అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ యంత్రాల ద్వారా ఎరువులు, పురుగు మందులలో సూక్ష్మ, స్థూల పోషకాలను పరీక్షించేందుకు వినియోగించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రయోగశాలలో సంవత్సరానికి 3 వేలు ఎరువులు, 2 వేలు పురుగుమందుల శాంపిల్స్ ను తనిఖీ చేసి నివేదికలను అందజేయడం జరుగుతుందని, అలాగే విత్తనాలు, భూసార పరీక్షలు కూడా నిర్వహించడం జరుగుతుందని వారు వివరించారు. జిల్లా కలెక్టర్ అక్కడ పనిచేస్తున్న వ్యవసాయ శాఖ ఏడిఏ, వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడుతూ బాధ్యతగా పని చేసి ప్రయోగశాలకు మంచి పేరును తీసుకురావాలని సూచించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు అందించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రయోగశాలకు మధునాతన ప్రయోగ యంత్రాలను అందించడం జరిగిందన్నారు. ఈ యంత్రం ద్వారా ఎరువులలో జింకు, కాపర్, మెగ్నీషియం తదితర సూక్ష్మ పోషకాలు లభ్యత తెలుసుకోవటానికి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే నాణ్యమైన ఎరువులను పరిశీలించి రైతులకు అందుబాటులోనికి తేవటానికి ఈ యంత్రాలు ఉపయోగపడతాయని అన్నారు పురుగుమందుల ల్యాబ్ రేటరీ జి ఎల్ ఎస్ విశ్లేషణలో బాగా వస్తుందని అన్నారు. దేశ రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా తాడేపల్లిగూడెంలోనే రీజనల్ కోడింగ్ సెంటర్, ప్రయోగశాల ఉండటం చాలా గొప్ప విషయం అన్నారు. రాష్ట్రం మొత్తం ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు శాంపిల్స్లు సేకరించి



తాడేపల్లిగూడెం, అమరావతి, విశాఖపట్నం, తిరుపతి రీజనల్ కోడింగ్ సెంటర్లకు పంపడం జరుగుతుందని, అక్కడనుండి బాపట్ల తాడేపల్లిగూడెం అనంతపురం ప్రయోగశాలలకు పంపి పరీక్షల నిర్వహించి పరీక్ష ఫలితాలను తిరిగి డీకోడింగ్ సెంటర్ లకు పంపడం జరుగుతుందన్నారు. ప్రయోగ ఫలితాలలో నాణ్యత లోపిస్తే కేసులు బుక్ చేయడం జరుగుతుందని, తాడేపల్లిగూడెం సెంటర్లో నిర్వహించిన పరీక్ష ఫలితాలు సంబంధించి 101 కేసులను రిఫర్ చేయడం జరిగిందని తెలిపారు.అనంతరం వ్యవసాయ శాఖ కార్యాలయం ఆవరణలో మామిడి మొక్కను జిల్లా కలెక్టర్ నాటారు.ఈ సందరరేలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, ఏడిఏ జె.శశి బిందు, డిడి శ్రీనివాస్, ఏవోలు వై.ఇందిరా ఝాన్సీ, ఏడిఏ మురళీకృష?, తదితరులు ఉన్నారు.

## శుభకార్యాల్లోపాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



బనగానపల్లె ఏప్రిల్ 16 పల్లె వెలుగు మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి బుధవారం స్థానికుల పిలుపు మేరకు శుభకార్యాల్లో పాల్గొన్నారు ముందుగా అవుకు మండలం అన్నవరం గ్రామానికి చెందిన సి. మద్దిలేటి రెడ్డి మరియు సి. మధుసూదన్ రెడ్డి లు గుండ్ల సింగవరం గ్రామం కరెంట్ ఆఫీస్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సీ.ఎం.ఆర్ వారి మనశ్విని డైరీ మిల్క్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై ప్రారంభించారు. అదే విదంగా గుండ్లసింగవరం గ్రామంలో జరిగిన గొల్ల చిన్న మద్దులేటీ కుమారుడి వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు ఈ శుభ కార్యాల్లో ఆయన వెంబడి వైఎస్ఆర్ పార్టీ నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి ,అవుకు మండలం వైయస్సార్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి ఉన్నారు.

# ఆరోగ్యవంతమైన బిడ్డలు కలిగేందుకు గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుని, క్రమం తప్పక వైద్య పరీక్షలు చేయించుకోవాలి








## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం చీఫ్ బ్యూరో ఏప్రిల్ 16 పల్లె వెలుగు ఏడవ పౌష్టికాహార పక్షోత్సవాలు సందరరేగా బుధవారం భీమవరం మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరం నందు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా భీమవరం శాసనసభ్యులు, పిఎసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గరిణీ స్త్రీలు మంచి పౌష్టికాహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డలు బలంగా, ఆరోగ్యవంతంగా జన్మిస్తారన్నారు. ఆరోగ్యవంతమైన బావి పౌరులను అందించే బాధ్యత మీపై ఉందన్నారు. స్త్రీ గరరే దాల్చిన నాటి నుండి ప్రసవం అయ్యే వరకు వైద్యుల సూచనలు మేరకు మందులు, బలవత్తరమైన ఆహారం తీసుకుంటేనే బిడ్డ పుట్టిన తర్వాత ఎటువంటి అనారోగ్య సమస్యలు రావన్నారు.

ప్రతి గరిణీ స్త్రీ ఆసుపత్రిలో రిజిస్ట్రేషన్ చేయించుకుని డెలివరీ సమయం వరకు వైద్యుల సూచన మేరకు వైద్య పరీక్షలు చేయించుకుని దానికి అనుగుణంగా మందులు తీసుకోవాలన్నారు. గరిణీ స్త్రీలు బయట హెటల్స్ ఆహార పదార్థాలు, కూల్ డ్రింక్స్, చాక్లెట్స్ వంటి తినుబండారాలు తినకూడదని స్పష్టం చేశారు. మీకు ఏమైనా తినాలనిపిస్తే ఇంటి వద్దనే తయారు చేసుకుని తినాలన్నారు. భావి భారత పౌరులను అందించే బాధ్యత తల్లులు పై ఉందన్నారు. ఎప్పుడైతే తల్లులు మంచి పోషకాహార తీసుకుంటారో పుట్టే పిల్లలు బలంగా పుడతారని, మెదడు పెరుగుదల చురుగ్గా ఉంటుందని, అప్పుడే తెలివైన పిల్లలు కలుగుతారన్నారు.

భీమవరం శాసనసభ్యులు మరియు పి ఎస్ సి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యంగా ఉంటేనే అన్ని రంగాల్లో చక్కగా రాణించగలమన్నారు. గరిణీ స్త్రీలు ప్రతిరోజు పాలు, ఆకుకూరలు తప్పక తీసుకోవాలన్నారు. పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం మొత్తం ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు. గరిణీ స్త్రీలు మంచి పౌష్టికాహారం తీసుకుంటూ వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. గరిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేసుకునేలా వైద్యాధికారులు సిబ్బంది వారికి పూర్తి అవగాహన కల్పించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు 15 మంది గరిణీ స్త్రీలకు సామూహిక సీమంతల కార్యక్రమం నిర్వహించి, వివిధ రకాల ఫలాల కిట్ ను అందజేసి ఆశీర్వదించారు. అనంతరం ఏడవ పౌష్టికాహార పక్షోత్సవ సమాచార గోడ పత్రికను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, రాష్ట్ర పి ఏ సి చైర్మన్ మరియు స్థానిక శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు చేతుల మీదుగా ఆవిష్కరించారు. అంగన్వాడిలు తయారు చేసిన గరిణీ స్త్రీలకు అందించే పౌష్టికాహారం పదార్థాలను జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు రుచి చూశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి బి.సుజాత రాణి, జిల్లా వైద్య శాఖ అధికారి గీతాబాయి, సిడిపివోలు, ఐసిడిఎస్ సిబ్బంది, గరిణీ స్త్రీలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

మంత్రాలయం , ఏప్రిల్ 16, న్యూస్ ) : అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంత్రాలయం మండల పరిధిలోని సూగూరు గ్రామంలో చోటుచేసుకుంది. బుధవారం ఎస్ఐ శివాంజుల్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కురువ పెద్దయ్య (65) గత కాలం అప్పులతో పాటు దానికి వడ్డీలు కూడా చెల్లించకపోవడం , దీనికి తోడు కుమార్తె లు , కుమారుల వివాహాలకు చేసిన అప్పు కూడా తీర్చకపోవడంతో మనోవేదనకు గురై పక్షవాతంతో మంచనపడ్డాడు. అప్పులు మొత్తం కలిపి దాదాపు రూ. 15 లక్షల దాకా అయ్యిందని దీంతో తను పని చేయడానికి శరీరం సహకరించకపోవడంతో ఇక తన జీవించి నిరుపయోగమని భావించి అప్పుడప్పుడు తమతో ఆత్మహత్య చేసుకుంటానని చెప్పేవాడని మేము సర్ది చెప్పే వాళ్ళమని భార్య వీరనాగమ్మ తెలిపారు. మంగళవారం ఉదయం 6 గంటలకు మేము పొలం కు వెళ్లగా నా భర్త ఆయన కురువ పెద్దయ్య మరుగుదొడ్డిలో ఉన్న స్నానపు గదిలో ఉన్న యాసిడ్ బాటిల్లో సేవించి అస్మారకస్థితికి చేరుకోవడంతో కాలనీలోని యువకులు నా కుమారుడికి ఫోన్ ద్వారా తెలియజేశారని , వెంటనే ఇంటికి చేరుకున్న మేము 108 వాహనంలో ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని , అక్కడ వైద్యులు చికిత్స చేశారని , మెరుగైన వైద్యం నిమిత్తం కర్నూలుకు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించామని అక్కడ వైద్యులు చికిత్స చేస్తున్నగా కోలుకోలేక మ ృతి చెందడం జరిగిందన్నారు.భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



# రైతు సేవా కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి రైతులతో ముఖాముఖి



## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

తాడేపల్లిగూడెం చీఫ్ బ్యూరో : ఏప్రిల్ 16,పల్లె వెలుగు

రైతు సేవా కేంద్రం ద్వారా రైతులు ధాన్యాన్ని అమ్మి మద్దతు ధర పొందాలి, పిల్లలను బాగా చదివించాలి.. జిల్లా కలెక్టర్ నాగరాణి బుధవారం పెద్ద తాడేపల్లి రైతు సేవా కేంద్రమును జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా సందర్శించి రైతులతో మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు పనితీరు గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సకాలంలో జరుగు జరుగుచున్నవన, 24 గంటల వ్యవధిలో ఎకౌంట్లో డబ్బులు పడుతున్నాయని అని తెలుసుకున్నారు. గోనెసంచులు సరఫరాలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ఎటువంటి ఇబ్బందులు లేవని అధికారులు సకాలంలో సహకరిస్తున్నారని చెప్పారు. ఇంత త్వరగా డబ్బులు ఎకౌంట్లో జమ కావడం ఇంతకుముందు ఎన్నడూలేదని, డబ్బులు కోసం నెలలు తరబడి ఎదురుచూసిన పరిస్థితిఅని, ఇప్పుడు మిల్లుకు వెళ్లిన రోజునే డబ్బులు పడటం జరుగుతుందని చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు. సకాలంలో డబ్బులు పడితే ఆర్థిక భారం కూడా పడదని, లేకపోతే గతంలో డబ్బులు పడేలోపు వడ్డీకి తెచ్చుకునే పరిస్థితి ఉండేదని తెలిపారు. గంగాధర్ అనే రైతు దాన్యం పట్టుబడి జరుగుచున్న కల్లం వద్దకు వెళ్లి కలెక్టర్ ధాన్యం పట్టుబడిన పరిశీలించారు. రైతులతో మాట్లాడారు ఏ రకాలను సాగు చేశారు. ఎంత దిగుబడి వచ్చింది అడుగగా ఎం టి యు 1121 వరిసాగు చేయటం జరిగిందని, ఎకరాకు 50 నుండి 52 బస్తాల వరకు దిగుబడి వచ్చిందని జిల్లా కలెక్టర్ కు రైతు గంగాధర్ తెలిపారు. ధాన్యం కొనుగోలులో ఎటువంటి ఇబ్బందులు లేవని సంతృప్తి వ్యక్తం చేశారు. మీ పిల్లలు ఏమి చదువుతున్నారు. ఎక్కడ చదువుతున్నారు. అని రైతులను ఆరా తీయగా కొంతమంది రైతులు మా పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో



చదువుతున్నారని, చాలా తక్కువ మంది రైతులు ప్రైవేట్ స్కూల్లో చదువుతున్నారని తెలుపగా, కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలల, కళాశాలల్లో చదివించి ప్రభుత్వం నుండి వచ్చే అన్ని ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి రైతులతో అన్నారు.

ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు పి. మురళీకృష?, ఏడిఏలు శశి బిందు, హేమ కుమారి, ఎం ఏ ఓ ఆర్ఎస్ ప్రసాద్ వి ఏ ఏ అలేఖ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# కవులు, కళాకారుల పుట్టినిల్లు రాయలసీమ : బిసి రాజారెడ్డి

బనగానపల్లె ఏప్రిల్ 16 పల్లె వెలుగు కవులు కళాకారులకు రాయలసీమ పుట్టినిల్లని అరుణ భారతి సాహితీ సాంస్కృతిక సంస్థ చైర్మన్ బీసీ రాజారెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి సందర్భంగా కర్నూలులోని టిజివి కళాక్షేత్రం నందు అధ్యక్షులు పత్తి ఓబులయ్య ఆధ్వర్యంలో తెలుగు నాటక రంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా నవీన్ కుమార్ బృందం ఆధ్వర్యంలో సత్యహరిచంద్ర సీన్ , కె.వి.రమణ బృందం వారితో శ్రీకృష? రాయబారం నాటక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షులుగా మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ గౌరవ అతిథులుగా అరుణ భారతి అధ్యక్షులు బిసి రాజారెడ్డి , డాక్టర్ శంకర్ శర్మ , ఆంధ్రజ్యోతి బ్రాంచ్ మేనేజర్ ఆకుల లక్ష్మణ్ హాజరయ్యారు. ముందుగా అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యువ కళాకారుడు చల్లా నవీన్ కుమార్ బృందం ప్రదర్శించిన సత్య హరిచంద్ర నాటకం అందరినీ ఆకట్టుకుంది. అలాగే శ్రీకృష? రాయబారం పడక సీన్ ఆహుతులను అలరించింది. ఈ సందర్భంగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ జానపదం పుట్టింది ఆంధ్రప్రదేశ్ లోనే అన్నారు. కవులకు , కళాకారులకు రాయలసీమ పుట్టినిల్లు అని, అలాంటి గడ్డపై నేడు వారికి ఆదరణ కరువు అవుతుండడం బాధాకరం అన్నారు కర్నూలు జిల్లాలో కూడా ఎంతోమంది కళాకారులు ఉన్నారని వారికి సరైన ప్రోత్సాహం లేక కనుమరుగవుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం బలపడిందన్నా , తెలంగాణ రాష్ట్రం వచ్చిందన్నా అందులో 60 శాతం కీలకపాత్ర కవులు , కళాకారులదే అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకొని ఆంధ్రప్రదేశ్ లో కవులు , కళాకారులను ఆదరించి వారికి తగిన ప్రోత్సాహం అందించాలని బిసి రాజారెడ్డి కోరారు. నాటక రంగస్థలంపై యువ కళాకారుడు చల్ల నవీన్ కుమార్ మొదటిసారి అరంగేట్రం చేసి ప్రదర్శించిన సత్య హరిచంద్ర నాటకంలో అద్భుతమైన నటనతో , హావాభావాలతో అందరినీ ఆకట్టుకున్నారని కొనియా డారు. అనంతరం అరుణ భారతి సాహితి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో బిసి రాజారెడ్డి కళాకారులకు శాలువాలు కప్పి మెమొంటో అందజేసి పూలమాలతో ఘనంగా సత్కరించారు.



## తిరుపాడు గ్రామంలో టిడిపి సభ్యత కార్డులు పంపిణీ..



పల్లె వెలుగు గడివేముల. నంద్యాల జిల్లా గడివేముల మండల పరిధిలోగల తిరుపాడు గ్రామంలో టిడిపి సభ్యత నమోదు కార్డు పంపిని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ప్రత్యేక స్థానం ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , జాతీయ టీడీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారు కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేసి, ఎన్నో టీడీపీ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. టిడిపి సభ్యత్వం కలిగిన శ్రేణులుకు భీమా సౌకర్యంతో పాటు, పిల్లల చదువులకు, ఉద్యోగ కల్పన జరుగుతుంది. స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారు తెలుగుదేశం పార్టీని స్థాపించిన రోజు నుంచి కార్యకర్తల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు. అంతేగాకుండా సమాజంలో కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలియజేస్తూ ప్రజలకు కార్డులు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బివిఎన్ రాజు( ఐ టి డి పి నియోజకవర్గ ఉపాధ్యక్షులు ) దెరంగుల వెంకటరమణ పాల్గొన్నారు..

## నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎం పరమేష్ నాయక్



సి బెలగల్ పల్లె వెలుగు ఏప్రిల్ 16వ తారీకు సి బెలగల్ మండల పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా ఏం పరమేష్ నాయక్ బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండ ៸లంలోని శాంతిభద్రతలు పరిరక్షణకు ప్రజలందరూ సహకరించాలని ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా వచ్చి కలవచ్చని అన్నారు అసాంఘిక కార్యక్రమాలు జూదం అక్రమ మద్యం తదితర వాట ిపై ప్రత్యేక దృష్టి సాదిస్తామన్నారు పోలీస్ సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలియజేశారు సి బెళగల్ ఎస్సైగా విధులు నిర్వహించిన ఎం తిమ్మారెడ్డి కర్నూల్ 1కు బదిలీపై వెళ్లారు

## ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన... ఎంపీ బైరెడ్డిశబరి



జూపాడుబంగ్లా ఏప్రిల్ 16(పల్లె వెలుగు ) మండల పరిధిలోని తర్తూరు గ్రామంలో ఎంపీ నిధులతో ఏర్పాటు చేసిన ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ను బుధవారం ఎంపీ బైరెడ్డి శబరి ప్రారంభించారు. మహిళలు హారతి ఇచ్చి ఎంపీ బైరెడ్డి శబరికి స్వాగతం పలికారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఎంపీ బైరెడ్డి శబరి లాంఛనముగా ప్రారంభించారు. అనంతరం బిందెను నీటితో నింపి మహిళలకు అందజేశారు. గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా ఎంపీ నిధులతో శుద్ధ జల కేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు ప్రజలు ఆర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి, తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపీడీవో గోపికృష?, డిప్యూటీ తాసిల్దార్ సత్యదీప్, ఆర్డబ్ల్యూఏఈ నాగేంద్రబాబు, మండల టిడిపి నాయకులు షేక్ సరిపద్దీన్, ఆర్. బాల నారాయణ గౌడ్, గోవిందు, వీఆర్వోలు, రెవిన్యూ సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మొక్కజొన్న పంటను పరిశీలించిన జిల్లా అధికారులు



మంత్రాలయం , ఏప్రిల్ 16, న్యూస్ :- మంత్రాలయం మండల పరిధిలోని పరమాన్ దొడ్డి గ్రామానికి చెందిన పరమేష్ నాయక్ ,గణపతి నాయక్ అనే ఇద్దరు రైతుల నాశనమైన మొక్కజొన్న పంటను మండల వ్యవసాయ అధికారి జీరా గణేష్ నేతృత్వంలో జిల్లా వ్యవసాయ శాస్త్రవేత్తలు రామకృష? రావు , నంద్యాల ఆర్ఏఆర్ఎస్ అధికారి వెంకటరమణ ,సైంటిస్ట్ సుమిత్రమ్మ లు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వగరూర్ గ్రామానికి చెందిన అన్వర్ భాష అనే మధ్యదళారి యుపిఎల్ కంపెనీ మొక్కజొన్న విత్తనాలు బాగా పండుతాయి అని చెప్పి రైతులకు ఇప్పించడం జరిగిందని ఆ మొక్కజొన్న విత్తనాలు వల్ల పంట పూర్తిగా నాశనం అయిందని రైతులు ఫిర్యాదు చేశారని వారి ఫిర్యాదు మేరకు మొక్కజొన్న పంట ను పరిశీలించడం జరిగిందన్నారు. దాదాపు రెండు నుంచి మూడు లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని , నష్టపరిహాన్ని యుపిఎల్ ద్వారా ఇప్పించాలని వ్యవసాయ అధికారులకు రైతులు విన్నవించారు.

## వైఎస్ జగన్ ను క్షేత్రస్థాయిలోకి వెళ్లనీయకుండా ఆటంకాలు

మంత్రాలయం ఏప్రిల్ 17 పల్లె వెలుగు (ప్రతినిధి) ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటనలకు వచ్చే హెలికాప్టర్ సంస్థలకు బెదిరింపులు. కేంద్రమంత్రి రామ్మోహన్ ఆఫీస్ ద్వారా చౌకబారు రాజకీయం. వైఎస్ జగన్ కు హెలికాప్టర్ ఇవ్వొద్దని కేంద్రమంత్రి ఆఫీస్ నుంచి బెదిరింపులు ఇప్పటికే జగన్ కు ప్రత్యేక విమానం ఇవ్వకుండా అడ్డుకున్న టీడీపీ కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఇంపార్టెంట్ నోట్. ఇలా చేస్తే మా వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్న నడుచుకొంటూ ప్రజల దగ్గరకు వస్తాడు ప్రజా విశ్వాసం లేనివారు కుట్రలు మీద కుట్రలు చేస్తారు చంద్రబాబు గుండెలో రైళ్లు పరిగెత్తుతున్నాయి, జగన్ పై రామ్మోహన్ నాయుడుకి ఎందుకు అంత కోపమో తెలుసా. వెనుకబడిన ఉత్తరాంధ్ర ప్రాంతానికి పరిపాలనా రాజధానిని తీసుకురావడానికి జగన్ ప్రయత్నించాడు , విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగకుండా అడ్డుపడ్డాడు , శ్రీకాకుళం జిల్లాలో దశాబ్దాల తరబడి ఉన్న ఉద్దానం సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపాడు. అంతటితో ఆగక మూలపేటలో పోర్టుకు శ్రీకారం చుట్టాడు. మెడికల్ కాలేజీలు, గిరిజన యూనివర్సిటీలు , భోగాపురం ఎయిర్పోర్ట్ లాంటివి ఉత్తరాంధ్ర ప్రాంతానికి జగన్ తెచ్చాడు. ఉత్తరాంధ్ర వారికి డొక్క చింపితే అక్షరం ముక్క రాదని, గతంలో ఏబీఎన్ రాధాకృష? చౌదరి రామ్మోహన్నాయుడుతో చెబుతుంటే అప్పట్లో రామ్మోహన్ నాయుడు ఒక నవ్వు నవ్వాడు. ప్రజలు అలా ఉంటేనే కదా. మారాజకీయ నాయకుల ఆటలు సాగుతాయన్నది రామ్మోహన్ నాయుడు నవ్వుకి ప్రధాన కారణం) అలాంటిది జగన్ అధికారంలోకి వచ్చాక బడులను , ఆసుపత్రులను బాగు చేసి, పేదవాడికి ఉన్నత విద్యను, వైద్యాన్ని చేరువ చేశాడు.గ్రామసచివాలయాలు,వాలంటీర్ వ్యవస్థను తెచ్చి గ్రామ స్వరాజ్యాన్ని జగన్ సుసాధ్యం చేశాడు ఇలా అభివృద్ధి చేస్తే ఎలా ? ప్రజలు ఎప్పుడూ వెనుకబడి , పేదరికంలోనే ఉండాలి , అప్పుడే కదా రాజకీయ నేతల ఇళ్లచుట్టూ ప్రదక్షిణలు చేస్తారు ? అందుకే రామ్మోహన్ నాయుడుకి జగన్ పై అంత కోపం. ఒక్క రామ్మోహన్ నాయుడుకి మాత్రమే కాదు, పేదలు ఎదగడాన్ని చూసి తట్టుకోలేని ఎందరో కుహనా మేధావులకు, నీచరాజకీయ నాయకులకు జగన్ వంటి సంస్కర్త నచ్చడు. వైఎస్ జగన్ పర్యటనలకు వచ్చే హెలికాప్టర్ సంస్థలకు బెదిరింపులు. కేంద్రమంత్రి రామ్మోహన్ ఆఫీస్ ద్వారా చౌకబారు రాజకీయం వైఎస్ జగన్ కు హెలికాప్టర్ ఇవ్వొద్దని కేంద్రమంత్రి ఆఫీస్ నుంచి బెదిరింపులు

ఇప్పటికే జగన్ కు ప్రత్యేక విమానం ఇవ్వకుండా అడ్డుకున్న టీడీపీ కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు.

# శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం

## ఆలయప్రాంగణములోని వీరభద్రస్వామికి విశేష పూజలు



16 (పల్లె వెలుగు లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (06.042025) సాయంకాలం ఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామివారికి ఇవ్వాలా వీరభద్ర స్వామివారికి విశేషపూజలను నిర్వహిస్తోంది. ఆలయప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలాముకుటంతో పదిచేతులతో విశిష్ట రూపంలో దర్శనమిస్తాడు.శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి ఆహారవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడంకాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేష అభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది.ఈ పూజవలని లోకజాంతి, దురసేవారణ, భక్తుల ఆనుదున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది.కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజరు నిర్వహించబడుతుంది.తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గందోదకం, భస్మోదకం, పుష్పోదకం, అల్పోదకం హరిరో?దకంతోమా మరియు మల్లిక గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.ఈ అభిషేకాల తరువాతి విశేషంగా స్వామివారికి పుష్పార్చనను ఇరిపించబడుతుంది.

## ప్రొద్దుటూరు అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించండి





ప్రొద్దుటూరు ప్రతినిధి. ఏప్రిల్ 16 . పల్లె వెలుగు ):ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ని మర్యాదపూర్వకంగా కలిశారు.వెలగపూడి సచివాలయం నందు ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ని ప్రొద్దుటూరు శాసనసభ్యుడు నంద్యాల వరదరాజులరెడ్డి ,పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప శ్రీనివాసులరెడ్డి , టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి తో కలిసి నేను( ఏ వి ఆర్ ప్రసాద్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ప్రొద్దుటూరు అసెంబ్లీ పరిశీలకుడు) ముఖ్యమంత్రి ని కలిసాము. ప్రొద్దుటూరులో జరగవలసిన ప్రధానరోడ్లు విస్తరణ, గత ప్రభుత్వంలో ఆగిపోయిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే వరదరాజు రెడ్డి సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి వివరించారు. ప్రొద్దుటూరు అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, రోడ్ల విస్తరణ జరపాలని ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి సీఎంను కోరారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం మండల మాజీ జెడ్పిటిసి తోట మహేశ్వరరెడ్డి , టిడిపి రాష్ట్ర కార్యదర్శులు ముక్తియార్,ఈవీ సుధాకర్ రెడ్డి,నాయకులు వద్ది బాలుడు తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



సి బెలగ ల్ పల్లె వెలుగు ఏప్రిల్ 16వ తారీకు బెలగల్ మండలంలో, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు, కోడుమూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ %మీూా% బొగ్గుల దస్తగిరి.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులు కు సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.మరియు మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని, మండలములో అభివృద్ధి పనులు పెండింగ్ లేకుండా త్వరిత గతన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా వేసవి కాలంలో త్రాగునీటి పైన ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఈసందర్భంగా %మీూా% గారు అధికారులకు చెప్పడం జరిగింది.ఈకార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## మంటలు అంటుకొని గడ్డివాములు దగ్ధం



సి బెళగల్ పల్లె వెలుగు ఏప్రిల్ 16వ తారీకు సి బెలగల్ మండలం కే సింగవరం గ్రామంలో ప్రమాదవశాత్తు గడ్డివాము కాళీ బూడిదైన సంఘటన చోటుచేసుకుంది రైతు బోయ చిన్న అనుమంతు తెలిపిన వివరాలు సింగవరం గ్రామంలో పశువుల పాక దగ్గర పశువుల కోసం రెండు గడ్డివాములు వేసుకున్నగా ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయినాయి గడ్డివాములతో పాటు ఒక బైకు వ్యవసాయ పనిముట్లు పశువుల పాక ఖాళీ బూడిద అయినట్లు రైతు తెలియజేస్తూ సుమారు రెండు లక్షల 50 వేల రూపాయలు నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు

## జపాన్ చేరుకున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బృందం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందం జపాన్ చేరుకుంది. వారం రోజుల పాటు ఈ బృందం జపాన్‌లో పర్యటించనుంది. జపాన్‌లోని భారత రాయబారి శింబు జార్జ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఇతర అధికారులకు ఆతిథ్య విందు ఏర్పాటు చేశారు. జపాన్ రాజధాని టోక్యోలోని వందేళ్ల నాటి ఇండియా హౌజ్‌లో జరిగిన ఈ విందులో రేవంత్ రెడ్డితో పాటు పలువురు తమిళనాడు ఎంపీలు పాల్గొన్నారు.

రేపు టోక్యోలో సోని గ్రూప్, జపాన్ ఇంటర్నేషనల్ కో-ఆపరేషన్ ఏజెన్సీ, జపాన్ బయో ఇండస్ట్రీ అసోసియేషన్‌తో సహా వివిధ సంస్థలతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. గురువారం సాయంత్రం రాష్ట్ర బృందం తొషిబా ఫ్యాక్టరీని సందర్శించనుంది.

# వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ

## మైనార్టీ మరియు ప్రజాసంఘాల ఆద్వర్యంలో ధర్నా






**నంద్యాల (ప్రతినిధి. ఏప్రిల్ 16 .పల్లె వెలుగు ):**నంద్యాల పట్టణం గాంధీ చౌక్ నందు బుధవారం వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ.....మైనార్టీ మరియు ప్రజాసంఘాల ఆద్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. మైనార్టీ, ప్రజాసంఘాల నాయకులతో ఫక్స్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా బీజేపీ మరియు కూటమి ప్రభుత్వాల తీరును నిరసిస్తూ పెద్ద పెట్టున నినాదాలు, నిరసన గళాన్ని వినిపించారు. ధర్నా కార్యక్రమానికి వైఎస్సార్సీపీ నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మున్సిపల్ ఛైర్పర్సన్ మాబున్నీసా, వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్బాష, ముస్లిం జేఏసీ, క్రిస్టియన్ జేఏసీ, ఎసీపీఐ, ఎంఐఎం, సీపీఐ, సీపీఎం, వివిధ ప్రజాసంఘాల నాయకులు హాజరై తమ నిరసన గళాన్ని వినిపించారు.ధర్నాను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష మరియు ముస్లిం మైనార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ... భారత దేశం విభిన్న మతాలు, కులాలు, భాషలు కలిగి అందరు ఒకే కుటుంబంగా ఉన్న పరిస్థితుల్లో బీజేపీ ప్రభుత్వం ముస్లిం మైనార్టీల హక్కులను కాలరాసేందుకు వక్ఫ్ సవరణ బిల్లును ప్రవేశపెట్టి తీవ్రంగా అన్యాయం చేసిందన్నారు. ముస్లిం మైనార్టీలను కేవలం ఓటుబ్యాంక్ రాజీకీయం కోసం, అధికారం కోసం వాడుకుంటున్నారని విమర్శించారు. వక్ఫ్బోర్డులో ముస్లిమేతరులకు అవకాశం కల్పించడాన్ని తప్పుపట్టారు. దేశంలో అందరం కలిసి సోదరుల్లా ఉంటే బీజేపీ ప్రభుత్వం మతాల మధ్యం చిచ్చుపెట్టేందు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యదేశంలో స్వేఛకు భంగంల కలిగించడం, అన్యాయాన్ని ప్రశ్నిస్తే జైల్లో పెట్టడం, నిరసనలు, ధర్నాలు చేపట్టాలంటే అనుమతులు లేకుండా అడ్డుకోవడం ఎన్నడూ లేదని అన్నారు. ఇది కేవలం కూటమి ప్రభుత్వ వైఖరికి నిదర్శనం అని తెలిపారు. నంద్యాల ముస్లిం మైనార్టీ సంక్షేమశాఖ మరియు న్యాయశాఖ మంత్రి ఇలాకాలలో వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా మైనార్టీలకు అండగా నిలవాల్సిన పరిస్థితి ఉందని అందుకు వ్యతిరేకంగా మైనార్టీలకు న్యాయశాఖ మంత్రి న్యాయం చేయకుండా ఏవైపు ఉన్నాడో గ్రహించాలన్నారు. నాడు ఎన్నికల సందరరేగా చేసిన వాగ్దానాలు ఎక్కడికి పోయాయాని, పదవులుమాత్రమే కావాలా అని సూటిగా మంత్రిని ప్రశ్నించారు. వక్ఫ్ సవరణ బిల్లుకు వైసీపీ మద్దతుల ఇస్తే అపద్దపు ప్రచారాలు చేయడం తగదన్నారు. టీడీపీ గోబెల్ ప్రచారం చేస్తున్నారన్నారు. ముస్లిం మైనార్టీల కష్టం మాకష్టం అని అందరం సమైక్యంగా ఉద్యమించి వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిద్దామని పిలుపునిచ్చారు.

ఎన్నిశక్తులు వచ్చినా అడ్డుకున్నా మైనార్టీల పక్షాన నిలబడతామని పేర్కొన్నారు. మైనార్టీలకు నష్టం జరుగుతుంటే ముస్లిం పెద్దలు నోరు మెదపకపోవడం, ఉద్యమాన్ని నీరుగార్చేందుకు కుట్రలు చేయడం తగదన్నారు. వైఎస్సార్సీపీ ముస్లిం మైనార్టీలకు అండగా నిలబడి పోరాడుతుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎసీపీఐ నాయకులు, సీపీఐ, సీపీఎం, ముస్లిం జేసీ, ఎంఐఎం, ముస్లిం ప్రజాసంఘాల నాయకులు, నంద్యాల ముస్లిం మైనార్టీ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జిలు, వైఎస్సార్సీపీ మైనార్టీ నాయకులు, క్రిస్టియన్ జేఏసీ నాయకులు, ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...








# రాజుపాలెం పోలీస్ స్టేషన్ ఆవరణంలో చలివేంద్రం ప్రారంభించిన డి.ఎస్.పి భవన



**రాజుపాలెం మండలం పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 16** రాజుపాలెం పోలీస్ స్టేషన్ ఆవరణంలో చలివేంద్రం ప్రారంభించిన ప్రొద్దుటూరు డీఎస్పీ బావన... వేసవి కాలం దృష్ట్యా ప్రజల అవసరం కోసం చలివేంద్రం ఏర్పాటు చేసిన రాజుపాలెం ఎస్సై వెంకట రమణ... పోలీస్ వారి బృందం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు చలివేంద్రం ప్రారంభించి ఎస్సై, సిబ్బందిని అభినందించిన డీఎస్పీ భావన...




# పట్టువస్త్రాలు మరియు గాజుల సమర్పణ



**శ్రీశైలం ఏప్రిల్ 16 (పల్లె వెలుగు )**శ్రీ భ్రమరాంబా దేవి కి కుంభోత్సవం జరుగనున్న కుంభోత్సవాన్ని పురస్కరించుకుని రాత్రి తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం, జంగాలపల్లె గ్రామానికి చెందిన డాక్టర్ నైనారు పొన్నారావు, నైనారు బాలాజీ రావు, డాక్టర్ నైనారు పృథ్వి మరియు వారి కుటుంబ సభ్యుల శ్రీ స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలు మరియు అమ్మవారికి గాజులు, పసుపు కుంకుమలను సమర్పించారు. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, స్వామివారి ఆలయ ప్రధానార్చకులు వీరయ్యస్వామి పాల్గొన్నారు.

# శ్రీశైలంలో శాస్త్రోక్తంగా కుంభహారతి సమర్పణ



**శ్రీశైలం ఏప్రిల్ 16 పల్లె వెలుగు )**శ్రీశైల భ్రమరాంబికా దేవి అమ్మవారి వార్షిక కుంభోత్సవంలో భాగంగా.. మంగళవారం సాయంత్రం జగన్మాతకు శాస్త్రోక్తంగా కుంభహారతిని సమర్పించారు. స్వామివారికి ప్రదోషకాల పూజలు అనంతరం అన్నాభిషేకం నిర్వహించి, అమ్మవారి ఆలయానికి ఎదురుగా సింహ మండపం వద్ద వండిన అన్నం కుంభరాశిగా వేశారు. సంప్రదాయాన్ని అనుసరించి స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతిని సమర్పించగా రెండో విడత సాత్విక బలి, మహానివేదనను సమర్పించారు.

# పల్లె పండుగతో.... అభివృద్ధికి శ్రీకారం,- ఎమ్మెల్యే బుడ్డా,





**ప్రతి గ్రామానికి అభివృద్ధి చేయాలన్నది కూటమి ప్రభుత్వం ధ్యేయం,**

**నియోజకవర్గానికి అభివృద్ధిలో ఆదర్శంగా చేస్తా,**

**ప్రజా సమస్యల పరిష్కారానికి సైనికుడిలా పనిచేస్తా**

**ఆత్మకూరు ఏప్రిల్16 పల్లె వెలుగు** ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చేసి దేశానికి పట్టుకొమ్మల వలె గ్రామాలను తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పల్లెపండుగ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు, బుధవారం మండలంలోని వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే బుడ్డా ప్రారంభించారు, పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కరివేన గ్రామంలో, రూ 2.25 కోట్లతో నిర్మించిన సిసి రోడ్డును, వెంకటాపురం గ్రామంలో,రూ. 45,50 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును, వడ్ల రామాపురం గ్రామంలో,రూ, 35, లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు, పల్లె పండుగకు హాజరైన ఎమ్మెల్యే బుడ్డా కు ఆయా గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు ప్రజలు పుష్పగుచ్చాలు, పూల మాలలతో ఘన స్వాగతం పలికారు, కరివేన గ్రామంలో ప్రజా దర్బార్ కార్యక్రమానికి నిర్వహించిన ప్రజల నుంచి వినతులను స్వీకరించారు, ఈ సందరరేగా ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని అనే దాన్ని నిజం చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి పల్లె పండుగ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి అభివృద్ధి పనులు చేపడుతున్నారని అన్నారు, గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం దేశ అభివృద్ధి చెందుతుందని అన్నారు, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతామని అన్నారు, నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని పల్లె పండుగ పేరుతో అభివృద్ధి పనులు చేసి శ్రీశైలం నియోజకవర్గం ఆదర్శంగా తీర్చిదిద్దుతానని అన్నారు, ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యాయమని దానికి కట్టుబడి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నానని అన్నారు, వైసిపి ప్రభుత్వం లా ప్రజలపై కపట ప్రేమ చూపించమని అభివృద్ధి అంటూ గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ నాయకులు గ్రామాల్లో ఏమీ అభివృద్ధి చేశారో వారికే తెలియాలన్నారు, నియోజకవర్గ ప్రజలు తనపై నమ్మకంతో అధికారం అందించారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం ప్రజల కోసం ఓ సైనికుడిలా పని చేస్తూ ప్రజలకు అండగా ఉంటానని ఇది నా కుటుంబ నైజమని అన్నారు, ప్రజలే తమకు సరస్వమని ప్రజల కోసం అవిశ్రాంతంగా పనిచేసే ప్రజల ప్రతి కష్టంలోనూ వెంటండి పరిష్కరించి వారికి అండగా ఉంటానని అన్నారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

# భీమా చేయండి ధీమాగా ఉండండి...

## మడకశిర తపాల శాఖ అధికారి జిలాన్ భాషా



**అమరాపురం పల్లె వెలుగు న్యూస్ ఏప్రిల్ 17** :గ్రామీణ ప్రజల తపాల బీమా చేయడం వల్ల రాబోయే కాలంలో ధీమాగా ఉండవచ్చునని అమరాపురం పోస్ట్ మాస్టర్ రాజశేఖర్ తెలిపారు. గురువారం తపాల ఎస్పీ, ఐపిఓ ఆదేశాల మేరకు అమరాపురం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆఫీస్ నందు తపాలా భీమా పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఈ సమావేశాలకు ప్రజలు తప్పకుండా హాజరు కావాలని. ఈ సందరరేగా పోస్టుమాస్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ తక్కువ ప్రీమియంతో ఎక్కువ బోనస్ తీసుకొని భవిష్యత్తులో పాలసీ తీసుకున్న వ్యక్తి అకస్మాత్తుగా ఏదైనా జరిగితే మంచి భీమా మొత్తం వస్తుందని తెలిపారు. దీనివల్ల కుటుంబానికి ఆర్థిక తోడ్పాటు ఉంటుందని, దీనిని మండలంలోని ప్రజలు అన్ని పోస్ట్ ఆఫీస్ లో తపాలా బీమా ను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ తపాల సిబ్బంది అగ్రహారం చంద్రశేఖర్, వలస నాగేంద్ర ప్రసాద్, తమ్మడేపల్లి నగే గౌడ, మద్దనకుంట హనుమంతరాయ, హల్కూరు మధుసూదన్, చిట్నడుకు పనింద్ర, ఆలదపల్లి భానుప్రియ, ప్రజలు పాల్గొన్నారు.



# తిరుపతి శ్రీ తాతయ్య గుంట గంగమ్మ తల్లి జాతరను సాంప్రదాయ బద్దంగా నిర్వహించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలి

**తిరుపతి, చీఫ్ బ్యూరో ఏప్రిల్ 16 పల్లె వెలుగు**మే 6 తేదీ నుంచి 14 వ తేదీ వరకు జరిగే శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతరను సాంప్రదాయ బద్దంగా నిర్వహించేలా సంబంధిత శాఖల విభాగాలు సమన్వయంతో ప్రణాళిక బద్దంగా ఏర్పాట్లను చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.

బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరము నందు తిరుపతి శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు, తిరుపతి మున్సిపల్ కమిషనర్ శ్రీమతి మౌర్య, అడిషనల్ ఎస్పీ లా అండ్ ఆర్డర్ రవి మనోహరా చారి, సంబంధిత శాఖల అధికారులతో కలిసి తిరుపతి శ్రీ తాతయ్యగుంట గంగమ్మ తల్లి జాతర ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..శ్రీ తాతయ్య గుంట గంగమ్మ తల్లి జాతర కు అధిక స%శీ%ఖ్యలో భక్తులు అమ్మవారి దర్శనం కోసం వచ్చే అవకాశం ఉన్నదున ఎలాంటి అసౌకర్యం, అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా వారికి మంచి అనుభూతి కలిగేలా దర్శన సౌకర్యం కల్పించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జీ ఓ నంబర్ 9 మేరకు శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో భక్తుల రద్దీ దృష్ట్యా సంబంధిత శాఖలు సమన్వయంతో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జాతర సందరరేగా శానిటేషన్ నిర్వహణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. క్యూ లైన్ నియంత్రణ, కంట్రోల్ రూం ఏర్పాటుతో పర్యవేక్షణ, పార్కింగ్, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, పోలీస్ బందోబస్తు, మెడికల్ క్యాంపు లు ఏర్పాటు, అంబులెన్స్ లు అందుబాటులో ఉంచడం, త్రాగు నీరు, విద్యుత్తు సరఫరా లో అంతరాయం లేకుండా చూడాలని, ఫైర్ సేఫ్టీ, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ అనౌన్స్మెంట్, రవాణా సౌకర్యం తదితర అంశాలపై ప్రణాళిక బద్దంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. శానిటేషన్, పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాట్లపై మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతర ముగింపు రోజులలో భక్తుల రద్దీ ని దృష్టిలో పెట్టుకొని వారికి ఎటువంటి ఆటంకం కలగకుండా, తోపులాటలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ప్రముఖుల పర్యటనల వలన దర్శన కోసం వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా తగినట్లు దర్శన సౌకర్యం కల్పించాలని తెలిపారు. తిరుపతి ఎం.ఎల్.ఏ మాట్లాడుతూ మే 6వ తేదీ నుంచి 14 వ తేదీ వరకు జరిగే శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతర సందరరేగా అమ్మవారి దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో వచ్చు భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. సంబందిత అధికారులు భక్తులకు ఎలాంటి అసౌకార్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జాతర సందరరేగా భక్తులకు త్రాగు నీటి వసతి, తగినన్ని మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. తిరుపతి నగరపాలక కమిషనర్ మాట్లాడుతూ .. శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతర సందరరేగా పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించి తగినన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు.

**గంగమ్మ జాతర ఉత్సవములు వివరాలు** మే 6 మంగళవారం చాటింపు, 7 వ తేదీ బుధవారం బైరాగి వేష%శీ%, 8 వ తేది గురువారం బండ వేష%శీ%, 9వ తేది శుక్రవారం తోటి వేష%శీ%, 10 వ తేది శనివారం దొర వేశ%శీ%, 11 వ తేదీ ఆదివారం మాతంగి వేషం, 12 వ తేది సోమవారం సున్నపు కుండలు, 13 వ తేది మంగళవారం గంగమ్మ జాతర సప్పరం, మే 14 వ తేది బుధవారం విశ్వరూప దర్శనం ఉంటుందని అందుకు తగినట్లు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్ డి ఓ రామ్మోహన్, అడిషనల్ ఎస్.పి లా అండ్ ఆర్డర్ రవి మనోహరా చారి, తాతయ్య గుంట గంగమ్మ తల్లి ఆలయ ఈ ఓ జయకుమార్, జిల్లా దేవదాయ శాఖ అధికారి వెంకట కృషా? రెడ్డి, జిల్లా అగ్ని మాపక అధికారి రామయ్య, సెట్విన్ సి ఈ ఓ మోహన్ కుమార్, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్ , విద్యుత్ శాఖ ఈ ఈ చంద్ర శేఖర్ రావు తదితర అధికారులు పాల్గొన్నారు



# సీఐ ను కలిసిన టీడీపీ నేతలు



నంద్యాల జిల్లా శిరివెళ్ళ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా దస్తగిరి బాబు ఇటీవల బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో శిరివెళ్ల కు చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బోరెల మహమ్మద్ రఫీ , నంద్యాల అబూబకార్ సిద్దిక్ , యూనుస్ లు సీఐ కార్యాలయం కు వెళ్లి శాలువ కప్పి , పుష్ప గుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శిరివెళ్ళ మేజర్ పంచాయతీలో నెలకొన్న సమస్యలను వారు సీఐ కి తెలియజేశారు. పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలు అరికట్టేందుకు పోలీసులకు సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నేతలు , తదితరులు పాల్గొన్నారు.

# భూమిలో పోషకాలు పెంచుకోండి



ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 17 పంట సాగులో రసాయనిక ఎరువులు ఆధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం ఆవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. కర్నూల్ జిల్లా, ఎమ్మిగనూరు మండలంలో నాగలాపురం గుడికల్లు గ్రామాలలో ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు.

సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీా%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఖీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్,

# పెండింగ్ డి.ఏలను వెంటనే చెల్లించాలి

## గుళ్లగట్టు సంజీవ, టి. ఈ ఏ ములుగు జిల్లా అధ్యక్షులు



ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 16( పల్లె వెలుగు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న మొత్తం 5 డి ఏ లను వెంటనే చెల్లించాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు గుళ్లగట్టు సంజీవ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగులో కార్యక్రమంలో మాట్లాడుతూ మరి కొన్ని రోజుల్లో ఆరవ డి ఏ పరిమితి కూడా దగ్గరికి వస్తున్నది. ఇప్పటికే చెల్లించాల్సిన 5 డి.ఏ 15.47% శాతంగా ఉన్నది. కేంద్రప్రభుత్వం సమయం ప్రకారం ఉద్యోగ,పెన్షన్ దారులకు డి. ఏ చెల్లిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఇప్పటికి కారణాలు చెబుతూ డి.ఏ లను చెల్లించకుండా కాలయాపన చేస్తున్నదని వారు అన్నారు. ఎన్నికలలో హామీ ప్రకారం పెండింగ్ డి ఏ లతో పాటుగా పి ఆర్ సి కూడా ఇస్తామన్న ప్రభుత్వం ఇప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని ఉద్యోగులే ఆలోచించుకోవాలని అనడం సరైంది కాదని అన్నారు. ఇప్పటికే పి ఆర్ సి వాయిదాలతో, డి ఏ చెల్లింపులు చేయకపోవడం వల్ల ఒక్కో ఉద్యోగి ఉపాధ్యాయుడు వేల రూపాయలు ఆర్థికంగా నష్టపోయారు అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి పెండింగ్ డి ఏ లను చెల్లించడంతో పాటు పి ఆర్ సి కమిటీ ఏర్పాటు చేసి మెరుగైన పి ఆర్ సి నీ ప్రకటించాలని కోరారు. ప్రజాప్రభుత్వ ఏర్పాటులో ఉద్యోగ ఉపాధ్యాయుల పాత్రను ముఖ్యమంత్రి ఉద్యోగుల డిమాండ్స్ పట్ల సానుకూలంగా స్పందించి వారిచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ కోరారు

# మానవత్వం చాటుకున్న మాజీ సర్పంచ్ మూక్తాల శేఖర్ ఆర్థిక సహాయం





వెల్దండ మండలం కుప్పగండ్ల గ్రామానికి చెందిన ఓగ్గు కిరణ్ సన్నాఫ్ పోశయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడడం జరిగింది విషయం తెలుసుకున్న కుప్పగండ్ల బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ శ్రీ మొక్తల శేఖర్ గారు పరామర్శించి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అదేవిధంగా అన్నివేళలా కుటుంబానికి అండగా ఉంటానని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో కుప్పగండ్ల మాజీ వార్డ్ మెంబర్ గోరేటి పారేశా. గోరేటి కుమార్. అంబేద్కర్ వైస్ ప్రెసిడెంట్ గోరేటి శ్రావణ్ కుమార్. గోరేటి దశరథం. ఊర జంగయ్య. కిన్నెర శివకుమార్. బూత్కూర్ కిరణ్ కుమార్. గోరేటి బుజ్జయ్య చలిచీమల జంగయ్య. గోరేటి సైదులు. గోరేటి బాలస్వామి. గోరటి లక్ష్మయ్య. గోరేటి రాజు. గోరటి రాములు. మరియు టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# వెల్దండ పలు కార్యక్రమాలో పాల్గొన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి





వెల్దండ మండలం చెదురుపల్లి గ్రామ పంచాయతీ, పోచమ్మ గడ్డ తాండ, ఉబ్బలగట్టు తాండలలో జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మరియు వెల్దండ మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు, %ఖ+దీఎ% విద్యాలయానికి మరియు మోడల్ స్కూల్ లకు 5.00 కోట్ల రూపాయల నిధులతో మరియు తాంద్ర గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 5.00 కోట్ల రూపాయల నిధులతో పనులకు శంకుస్థాపన చేసినారు. కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు. వెల్దండ మాజీ సర్పంచ్ ఎన్నం భూపతిరెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ కల్వకుర్తి మార్కెట్ చైర్మన్ వావిల్ల సంజీవకుమార్ యాదవ్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మూతిలాల్ పర్వత్ రెడ్డి కొయ్యల పుల్లయ్య బస్నామోని శ్రీను మట్ట భరత్ గౌడ్ దాసరి మహేష్ గుద్దటి నారాయణ పాల్గొన్నారు

# నియోజకవర్గంలో పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వాదించిన...







**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు...**

**ఈరోజు నియోజకవర్గంలో పర్యటించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు...**

తలకొండపల్లి మాజీ ఎంపీటీసీ అనేమోని జంగయ్య యాదవ్ కుమారుడి వివాహ వేడుక,

కల్వకుర్తి మండలం జిల్లెల గ్రామం కాంగ్రెస్ నాయకులు ఎముక రవి సోదరుడి వివాహ వేడుక ఆమనగల్ మున్సిపాలిటీ జంగారెడ్డిపల్లి గ్రామం

దుడ్డు పర్వతాలు కుమార్తె వివాహ వేడుక,

దుడ్డు మహేష్ యాదవ్ వివాహ వేడుకలతో పాటు

ఎకడ్తల్ రావిచెడ్ గ్రామం బిక్షపతి ముదిరాజ్ గారి కుమార్తె వివాహ వేడుకలకు హాజరై...

నూతన వధూవరులను ఆశీర్వాదించి,వారికి శుభాకాంక్షలు తెలియజేశారు...

**ఈ కార్యక్రమాలలో...** వెంకటాపూర్ మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్,జిల్లెల కాంగ్రెస్ నాయకులు ఎముక రవి,జంగారెడ్డిపల్లి నాయకులు దుడ్డు కృష?,పాపయ్య,రాజు, సిద్దు,రావిచెడ్ వంశీలతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రమేష్ నాయక్,శ్రీపతి,శేఖర్,రవి యాదవ్,శ్రీను నాయక్,జావేద్,నాగిళ్ళ శివ,కళ్యాణ్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సన్ రైజర్స్ హై స్కూల్ నందు మెరిట్ స్కాలర్షిప్ టెస్ట్-2025 నిర్వహణ

ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 16( పల్లె వెలుగు ములుగు జిల్లా కేంద్రంలో బుధవారం రోజున సన్ రైజర్స్ హై స్కూల్ నందు మెరిట్ స్కాలర్షిప్ టెస్ట్-2025 నిర్వహణ జరిగినది. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి, పేద విద్యార్థుల ఉన్నత చదువు చదవడానికి ఈ పరీక్ష నిర్వహించామని పాఠశాల కరస్పాండెంట్ శ్రీ పెట్టం రాజు అన్నారు. ఈ పరీక్షలో వివిధ పాఠశాలకు చెందిన బాల బాలికలు 218 మంది హాజరు కావడం జరిగింది. ప్రతి తరగతిలో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు సంవత్సరం మొత్తం స్కూల్ ఫీజు మినహాయింపు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ బలుగూరి జనార్ధన్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు




# ఎస్ కే ఎస్ సి డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో జాబ్ మేళా



ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 16 స్థానిక ఎస్ కే సి డిగ్రీ కళాశాల ఏపీ సివిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారు కళాశాల యాజమాన్య ము ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు ఈ జాబ్ మేళాకు ప్రముఖ కంపెనీలు అయినా కియా మోటార్స్.. ఐసిఐసిఐ బ్యాంక్ హెచ్డిఎఫ్సి బ్యాంక్ మొదలగునవి 15 కంపెనీలు పాల్గొన్నారు ఎస్ఎస్సి ఇంటర్ డిగ్రీ బి.టెక్ అర్హతలతో సుమారు గా 463 మంది యువతి యువకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సెలెక్ట్ అయిన ప్రతి ఒక్కరిని కళాశాల చైర్మన్ నంద్యాల వరదరారెడ్డి కరస్పాండెంట్ నంద్యాల కొండారెడ్డి మరియు అభినందనలు తెలిపారు కళాశాల సిబ్బంది అందరూ కలిసి ఈ జాబ్ మేళాను విజయవంతం చేసినందుకు యాజమాన్యం వారు ధన్యవాదములు తెలియజేశారు

# రైతులకు జీవ శిలీంద్రా మరియు బ్యాక్టీరియా పై అవగాహన



సిద్ధవటం ప్రతినిధి పల్లె వెలుగు ఏప్రిల్ 16 సిద్ధవటం మండలం వంతాటిపల్లి గ్రామంలో గ్రామీణ అవగాహన కార్యక్రమంలో భాగంగా ఎస్ రాజంపేట గ్రామంలో ఈరోజు రైతులకు జీవ శిలీంద్రాల మరియు జీవ జన్య బ్యాక్టీరియా యొక్క ప్రాముఖ్యత మరియు ఉపయోగాల గురించి శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ విశ్వవిద్యాలయం, తిరుపతి విద్యార్థులు రైతులకు వివరించడం జరిగినది జీవ శిలింద్రాలు అయినటువంటి ట్రైకోడెర్మా విరిడి మరియు బ్యాక్టీరియా సూడోమోనస్ రైతులు ఉపయోగించడం ద్వారా మట్టిలో ఉన్నటువంటి హానికరమైన బ్యాక్టీరియా, శిలీంద్రాలను నశింపజేస్తాయి తద్వారా పంటలకు ఆశించే తెగుళ్లు తగ్గుతాయి. జీవ శిలింద్రాలతో విత్తన శుద్ధి రైతులు తప్పనిసరిగా చేసుకోవాలి. విత్తన శుద్ధి చేసుకునే విధానం: 1.10 గ్రాముల ట్రైకోడెర్మ విరిడిని ఒక కిలో విత్తనంతో కలిపి వాడాలి. 1కిలో ట్రైకోడెర్మవిరిడీని 100 కిలోల పశువుల ఎరువులతో కలిపి కల్చర్ తయారు చేసుకుని ఎకరా భూమిలో చల్లుకోవాలి. వరి పంటలో నారుమడిని ప్రధాన పొలంలో నాటే ముందు 10 నుండి 15 నిమిషాలు ట్రైకోడెర్మా విరిడి నీటిలో వరి నాట్లను వేర్లు తడిచేలా ముంచి తర్వాత నాటుకోవాలి. గ్రామీణ అవగాహన పని అనుభవ కార్యక్రమంలో (%=ూఔజ్రూ%) భాగంగా పంటలుకు ఆశించే తెగులు మరియు కీటకాల గురించి రైతులకు క్లుప్తంగా వివరించడం జరిగింది. మరియు జీవ శిలింద్రాల మరియు బ్యాక్టీరియా గురించి కూడా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల విద్యార్థులు మరియు గ్రామ సహాయ వ్యవసాయ సహాయకులు ప్రేమ్ పాల్గొన్నారు

# సిరివెళ్ల మండలం సీఐ, ఎస్సై హెచ్చరికలు.



సిరివెళ్ల (పల్లె వెలుగు సిరివెళ్ల మండల పరిధిలోని గ్రామాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ దస్తగిరి బాబు హెచ్చరించారు. బుధవారం సిరివెళ్ల సర్కిల్ పరిధిలోని బోయలకుంట్ల గ్రామ ప్రజలకు సీఐ దస్తగిరి బాబు, ఎస్సై చిన్న పీరయ్య రోడ్డు ప్రమాదాలు, ఫోక్సో, బాల్య వివాహాలపై బోయలకుంట్ల గ్రామ ప్రజలకుఅవగాహన నిర్వహించారు. ప్రతి ఒకరు తప్పనిసరిగా రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. నేరాలకు, ఘర్షణలకు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పాలకొండలో అరుదైన వన్యప్రాణులు

సిద్ధవటం ప్రతినిధి పల్లె వెలుగు ఏప్రిల్ 16 కడప ఫారెస్ట్ రేంజ్ పరిధి పాలకొండ అటవీ ప్రాంతంలో అరుదైన వన్యప్రాణులు ఫారెస్ట్ అధికారులు అమర్చిన కెమెరాల్లో చిక్కినాయి మండలంలోని కడప ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని కనుములోపల్లి, భాకరాపేట, కేజీ కొండ మామిళ్ళపల్లి, మద్దిమడుగు అటవీ ప్రాంతాలైన, టైగర్ కారడాన్ ఫారెస్ట్ బీట్ లలో అరుదైన వన్యప్రాణులు సీసీ కెమెరాల్లో పొడదుప్పి, ముళ్ళ పంది, నెమలి, వెలుగుబంటి, చిరుతలు అడవి కుక్కలు, అడవి పిల్లులు మొదలగు వన్యప్రాణులు పాలకొండలో అరుదైన వన్యప్రాణులు పచ్చని ఆహ్లాదమైన ప్రదేశంలో సంచరిస్తున్నాయి ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాద్ బుధవారం మాట్లాడుతూ సిద్ధవటం మండలంలోని పాలకొండ దట్టమైన అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల కోసం దహ దార్తి తీర్చడానికి భాకరాపేట, కనుములోపల్లి మద్దిమడుగు అటవీ ప్రాంతాలలో నీటి కుంటలు ఏర్పాటు చేశామని వన్యప్రాణుల సంరక్షణ కొరకై ప్రతి ఒక్కరూ తోడ్పడాలని రాత్రి వేళలో కడప చెన్నై జాతీయ రహదారి సిద్ధవటం మండలంలోని జె ఎం ఏ కాలేజ్ సమీపము నుండి మాధవరం సమీపం వరకు వన్యప్రాణుల కదలికపై ప్రత్యేక దృష్టి పెట్టామని వేసివిని దృష్టిలో పెట్టుకుని వన్యప్రాణులు గ్రామాల్లో సంచరిస్తే మాకు సమాచారం తెలపాలని అటవీ సంపద సంరక్షణ వన్యప్రాణుల మనుగడకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన అన్నారు

# సాంకేతిక సమస్య పరిష్కరించి రైతులకు రుణమాఫీ చేయాలి:ఎంఎల్ఏ



కేసముద్రం, ఏప్రిల్ 16( పల్లె వెలుగు మహబూబాబాద్ నియోజకవర్గంలో సాంకేతిక సమస్య పరిష్కరించి 2లక్షల లోపు ఉన్న రైతులకు రుణమాఫీ అయ్యేలా చేయాలని మహబూబాబాద్ ఎంఎల్ఏ డా.భూక్య మురళీ నాయక్ వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావును కోరారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో రెండు లక్షల లోపు ఉన్న రైతులకు ఎవరెవరికి రుణమాఫీ కాలేదో ఆ రైతుల యొక్క జాబితాను అధికారుల నుండి సేకరించి బుధవారం సచివాలయంలో అగ్రికల్చర్ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావును కలిసి రైతుల జాబితా అందజేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన సెక్రెటరీ రఘునందన్ రావు ఈ నెల 21న జరగనున్న బ్యాంకర్ల సమావేశంలో మహబూబాబాద్ నియోజక వర్గానికి సంబంధించిన రైతుల సమస్యను బ్యాంకర్ల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరలో రైతులకు రుణ మాఫీ అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ తెలిపారు.

# 27న జరిగే సిల్వర్ జూబ్లీ సభకు 10 లక్షలు. మించకూడదు ..

## నియోజకవర్గ నాయకులకు టార్గెట్

వరంగల్, ఏప్రిల్ 16:(పల్లె వెలుగు ) ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా 10లక్షలు, అంతకు ఎక్కువ అయినా పర్వాలేదు కానీ లెక్క మాత్రం తక్కువ కాకూడదు. షేర్ ఖాన్. అనే విధంగా నియోజవర్గ నాయకులకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ నేతలకు ఫిక్స్ వేసిన టార్గెట్ ఇది. ఈ నెల 27న వరంగల్ లో నిర్వహిస్తున్న పార్టీ సిల్వర్ జూబ్లీ సభకు 10 లక్షల జన సమీకరణ చేయాలని గులాబీ బాస్ ఆదేశించారంట. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో వరంగల్ కు 10 లక్షల మంది జనాన్ని తరలించగలమా అన్న అనుమానాలను వ్యక్తం చేస్తున్నారట గులాబీ పార్టీ నేతలు, గులాబీ పార్టీ రజతోత్సవ సంబురాలకు సిద్ధమవుతోంది. పార్టీ 24 ఏళ్ల పూర్తి చేసుకుని 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందరరేగా ఈ నెల 27న వరంగల్లో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేసింది.. ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో జిల్లాల వారిగా నిర్వహించిన సన్నాహక సమావేశాల్లో లీడర్లకు దిశానిర్దేశం చేసిన కేసీఆర్ 10 లక్షల మందితో రజతోత్సవ సభను గ్రాండ్ సక్సెస్ చేయాలని ఆర్డర్ పాస్ చేశారంట. అధికారంలో లేకపోయినా భారీ జన సమీకరణతో కనీవినీ ఎరుగని రీతిలో బహిరంగ సభను నిర్వహించి పార్టీ సత్తా ఏంటో నిరూపించాలని చెప్పారంట కేసీఆర్, దీంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్స్వయంగా జిల్లా పర్యటనలు చేసి మరీ ఓరుగల్లు సభకు సన్నాహాలు చేస్తున్నారు.. మరోవైపు హరీష్ రావు, కవిత సైతం సైతం రంగంలోకి దిగారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. వరంగల్ సభకు జన సమీకరణపైనో పార్టీ వర్గాల నుంచి అనుమానాలు వ్యక్తమవుతున్నాయట. ఒక్కో నియోజకవర్గం నుంచి 10వేల మంది జనాన్ని తరలించేలా ప్లాన్ చేస్తున్నారట. అయితే కనీసం 3వేల నుంచి 5వేల మందిని తరలించడం కూడా కష్టమేననే టాక్ వినిపిస్తోందట. అలా ఒక్కో నియోజకవర్గం నుంచి 5వేల మందిని తరలించినా 100 నియోజకవర్గాలకు 6 లక్షల మందే అవుతారు. కానీ కేసీఆర్ టార్గెట్ ఫిక్స్ చేసింది 10 లక్షల జనసమీకరణ కోసం. మరి అంత మందిని వరంగల్ సభకు ఎలా తరలించాలనేది అర్థంకాక తలలు పట్టుకుంటున్నారంట గులాబీ పార్టీ నేతలు, అందులోనూ మెజార్టీ ఎమ్మెల్యేలు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే ఉన్నారని.. హైదరాబాద్ నుంచి జనాన్ని తరలించడం సాధ్యం కాదని సిటీ ఎమ్మెల్యేలు ఇంటర్నల్ గా చెబుతున్నారట. అసలే సమ్మర్ సీజన్ కావడంతో గ్రామీణ ప్రాంతాల నుంచి సైతం జనాన్ని తరలించడం అంత ఈజీ కాదని అంటున్నారంట. ఐతే ఏ గ్రామం నుంచి ఎంత మంది వస్తారో ఇప్పటి నుంచే లెక్కలు వేసుకుని... వచ్చే వాళ్లు చేజారిపోకుండా



సభకు. తీసుకొచ్చేందుకు కసరత్తు చేస్తున్నారట గులాబీ లీడర్లు, 10 లక్షల మందితో వరంగల్ సభను గ్రాండ్ సక్సెస్ చేయాలని టార్గెట్ ఫిక్స్ చేసిన కేసీఆర్.. జనసమీకరణ బట్టే నియోజకవర్గాల్లో నాయకుల సత్తా ఏంటో తెలుస్తుందని చెప్తున్నారంట. రాబోయే రోజుల్లో పార్టీ పదవులు, ఎన్నికల్లో టిక్కెట్లు, మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత నామినేటెడ్ పోస్టుల వంటి వాటిని పరిగణలోకి తీసుకుంటామని పరోక్షంగా స్పష్టం చేస్తున్నారని పార్టీవర్గాల్లో చర్చ జరుగుతోంది. అందుకే వరంగల్ సిల్వర్ జూబ్లీ సభకు భారీ ఎత్తున జనాన్ని తరలించి తమ సత్తా చాటుకోవాలని నేతలు ప్రయత్నిస్తున్నారంట. మరి గులాబీ బాస్ కేసీఆర్ ఇచ్చిన టార్గెట్ ను పార్టీ నేతలు రీచ్ అవుతారా లేదా అన్నది తెలియాలంటే ఈనెల 27 వరకు ఆగాల్సిందే. వరంగల్ జిల్లా హనుమకొండలో బీఆర్ఎస్ నిర్వహించతలపెట్టిన రజతోత్సవ సభపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. హనుమకొండలో సభకు పోలీసులు అనుమతి ఇవ్వడం లేదంటూ బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించగా.. విచారణ జరిపి కోర్టు.. ప్రతివాదులకు కీలక అదేశాలు ఇచ్చింది. ఈనెల 27న పార్టీ ఆవిరావే దినోత్సవం సందరరేగా హనుమకొండలోని ఎల్కతుర్తిలో రజతోత్సవ సభనిర్వహించాలని బీఆర్ఎస్ అధిష్టానం నిర?యించింది. భారీ ఎత్తున సభను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలో ఉదయం 10గంటల నుంచి రాత్రి 10గంటల వరకు సభ నిర్వహిస్తామని, అందుకు అనుమతి ఇవ్వాలని వరంగల్ పోలీసులను బీఆర్ఎస్ ఆశ్రయించింది. అయితే, అందుకు పోలీసుల నుంచి అనుమతి రాకపోవటంతో బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై ఈ ఇవాళ కోర్టులో విచారణ జరిగింది. సభకోసం బీఆర్ఎస్ పెట్టుకున్న పర్మిషన్ ను అనుమతించక పోవటం, దానిపై ఎలాంటి నిర?యం తీసుకోకపోవటం వల్లనే హైకోర్టులో పిటిషన్ వేసినట్లు బీఆర్ఎస్ తరపు న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. హెూంశాఖ ముఖ్య కార్యదర్శి, వరంగల్ సీపీ, కాజీపేట ఏసీపీని బీఆర్ఎస్ ప్రతివాదులుగా చేర్చింది. దీంతో ప్రతివాదులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయడానికి హెూంశాఖ తరపు న్యాయవాది సమయం కోరారు. ఈనెల 21 వరకు గడువు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన కోర్టు ఈనెల 17 నాటికి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది.

# వడగళ్ల వానతో పంట నష్టపోయిన రైతులు.

### అకాల వర్షం రైతుకు తెచ్చే నష్టం.





ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 పల్లె వెలుగు అకాల వర్షం కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని రైతులు కోరుతున్నారు ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయంలో చేజారి పోతే ఆ బాధ ఎలా ఉంటుందో రైతులను చూస్తే అర్థమవుతుంది ఎండనకా నీడనకా రేయనక పగలనక కష్టపడి పంట చేతికచే సమయంలో అకాల వర్షంతో దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి అని రైతులు కోరుతున్నారు

## ఉపాధి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలని ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ పిలుపునిచ్చారు..

ములుగు జిల్లా ప్రతిని ధి ఏప్రిల్ 16 పల్లె వెలుగు ఏటురూనాగారం మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూలర్ సెల్ ఎంప్లైర్మెంట్ ట్రై నింగ్ ఇన్స్టిట్యూట్ సహకారంతో సాయిబాబా దేవాలయం ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత మహిళలకు ఉపాధి అవకాశం కల్పించడం ఎంతో



సంతోషకరమని వారికి క ృతజ్ఞతలు తెలుపుతూ మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుండాలని వారు కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎండి ఖాజా పాషా, కాకులమర్రి ప్రతీప్ రావు గారు, సాయిబాబా గుడి చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ గారు, తాడూరి రఘు, వావిలాల ముత్తయ్య, ట్రైనింగ్ మహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది

# ధరణి పోర్టల్ కు భూమాత పోర్టల్ కు చాలా తేడా.

## నూతన చట్టంలో మరో 14 అంశాలను చేర్చిన ప్రభుత్వం. పూర్తి వివరాలను సేకరించిన అనంతరమే రిజిస్ట్రేషన్లు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 16( పల్లె వెలుగు )

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన భూమాత పోర్టల్ కు గతంలోని ధరణి పోర్టల్ కు చాలా తేడా ఉందని, భూముల విషయంలో ప్రజలకు ఇబ్బందులు కలగవద్దని ఉద్దేశంతో ప్రభుత్వం మరో 14 అంశాలను పొందుపరిచిందని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. బుధవారం కలెక్టరేట్ కానారేన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చట్టం, దాని పద్ధతులు అనే రెండు అంశాలను ప్రభుత్వం ఆధారంగా తీసుకొని భూమాతను ఏర్పాటు చేయడం జరిగిందని, భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడిన సంవత్సర కాలంలో పరిష్కరించుకోవడానికి అవకాశం కల్పించిందని వివరించారు. భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించే వారని నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ (ఏ) ను ఏర్పాటు చేసి భూమి విలువ 5 లక్షల లోపు ఉన్నపక్షంలో ఆర్డీవో స్థాయి,

5 లక్షలకు పైగా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం కల్పించారని తెలిపారు. భూమి విషయంలో దరఖాస్తు చేసుకున్న వ్యక్తి ఆరోజు నుండి సంవత్సరకాలం లోపు సమస్యను పరిష్కరించడం జరుగుతుందని, కలెక్టర్ స్థాయిలో సమస్య పరిష్కారం కాని పక్షంలో సీసీఎల్ఏ కు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. ప్రభుత్వ, దేవాదాయ, వక్ఫ్ బోర్డు భూములను ఎవరైనా ఆక్రమించి పట్టాలు చేసుకున్న పక్షంలో కేసులను నమోదు చేయడం జరుగుతుందని, గుడ్డిగా రిజిస్ట్రేషన్ చేసే అవకాశాలు ఏ మాత్రం ఉండవని అన్నారు. ప్రస్తుతం మండల తహసీల్దార్లు, సబ్ రిజిస్టర్ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారని, ఇకనుండి చేసే రిజిస్ట్రేషన్ లను అన్ని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియను ముగిస్తారని తెలిపారు. జిల్లాలో వెంకటాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని ఆ మండలంలోని అన్ని గ్రామాలలో రెవిన్యూ సదస్సులు నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నామని, మే ఒకటి నుండి 31 వరకు పరిశీలన చేసిన అనంతరం జూన్ 2వ తేదీన పట్టాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా లోని మిగతా మండల కేంద్రాల్లో అవగహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఒక గ్రామ పరిధిలోని భూముల వివరాలు పూర్తిగా




తహసిల్దార్, ఆర్డీఓ, కలెక్టరేట్, ఖజానా కార్యాలయంలో పొందుపరచడం జరుగుతుందని, జమాబంధు తరహాలో భూమాత పోర్టల్ కొనసాగుతుందని అన్నారు. అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరించడానికి జిల్లా యంత్రాంగం క ృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు.

## యుడైస్ వివరాలపై థర్డ్ పార్టీ సర్వేను పరిశీలన

కేసముద్రం, ఏప్రిల్ 16 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 15 నుండి 21 వరకు రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని సౌకర్యాలు, యు డైస్ లో తెలిపిన వివరాలపై థర్డ్ పార్టీతో నిర్వహిస్తున్న సర్వే బుధవారం మండలం లోని తాళ్లపూసపల్లి జడ్పీ హైస్కూల్, యుపీఎస్ రంగాపురం, యుపీఎస్ అన్నారం, ధర్మారం తండ, తాళ్లపూసపల్లి, పెద్దమోరి తండ, సర్వాపురం ప్రాథమిక



పాఠశాలల్లో నిర్వహించారు. ఈ సందరరేగా తాళ్లపూసపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య ధర్మారం తండ ప్రాథమిక పాఠశాలను సందర్శించి సర్వే తో పాటు పాఠశాలలోని వివిధ రికార్డులను, వార్షిక పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. థర్డ్ పార్టీకి చెందిన ఛాత్రోపాధ్యాయుడు రాజ్ కుమార్ ఆయా పాఠశాలల్లోని కనీస సౌకర్యాలతో పాటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు యుడైస్ లో తెలిపిన వివరాల ప్రకారం పాఠశాలల్లో సౌకర్యాలు, విద్యార్థులు, ఉపాధ్యాయుల వివరాల ఉన్నాయా..? వ్యత్యాసం ఉందా..? అని పరిశీలించి నమోదు చేసుకున్నారు. ఈ సందరరేగా స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య మాట్లాడుతూ పాఠశాలల్లో నెలకొన్న సదుపాయాలపై రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టినట్టు తెలిపారు. ప్రస్తుతం బీఈడీ, డీఈడీ చదువుతున్న విద్యార్థులతో పాఠశాలల్లో సర్వేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ నేరెళ్ల పద్మ, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గోపాల శ్రీధర్, బత్తుల శ్రీధర్, నాగనబోయిన వెంకటేశ్వర్లు, ప్రమీల, గట్టు కోటేశ్వర్, ఎదునూరి అశోక్, లక్ష్మణ మూర్తి, విజయ్ కుమార్ తో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భవణ నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును ఎత్తివేసే కుట్రలను విరమించు కోవాలి,




## సహజ,ప్రమాధ మరణాలకు ఒకేరకమైన పరిహారాలు అందించాలని డిమాండ్,,, , ఏఐటియుసి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్

ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 16( పల్లె వెలుగు)

బుధవారంతెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం ములుగు జిల్లా ద్వితీయ మహాసభ కామ్రేడ్.పి. కొండయ్య అధ్యక్షతన ములుగు జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవణములో జరిగినది ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐటియుసి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును ఎత్తివేసే కుట్రలను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు అనేక పోరాటాల ఫలితంగా భవనిర్మాణ సంక్షేమ బోర్డు ఏర్పాటు జరిగినది అన్నారు దాని ద్వారా బోర్డు లో సభ్యత్వం పొందిన కార్మికులకు పరిహారాలు అతి తక్కువగా ఉన్నాయి అలాగే సహజ మరణానికి ఒక రకం,ప్రమాధ మరణాలకు మరో రకంగా పరిహారాల చెల్లిస్తున్నారు ఇది అన్యాయం అన్నారు మరణాలు ఎలా జరిగినా మనిషి కనిపించడు కాబట్టి ఎలాంటి మరణం సంబవించినా రూ, పది లక్షలు చెల్లించాలని అలాగే వివాహలకు,ప్రసూతికి రూ, లక్ష యాభై వేలు , అంగవైకల్యానికి రూ, ఆరు – లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు అలాగే భవణ నిర్మాణ కార్మికులకు రోగనిర్ధారణ పరీక్షల పేరుతో కోట్లాది రూపాయలు ప్రైవేటు సంస్థలకు దొచిపెట్టే విధానాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు దాని మూలంగా సంక్షేమ బోర్డు లోని డబ్బులు దుర్వినియోగం అవడమే కాకుండా ఆ పరీక్షల వలన కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేదు అన్నారు అనంతరం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది ,భవణ నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గా పోలం కొండయ్య, ప్రధాన కార్యదర్శి గా కొక్కుల రాజేందర్,గారలతో పాటుగా మొత్తం తొమ్మిది మంది తో ఎన్నుకోవడం జరిగినది,ఈ సమావేశంలో పాల్గొన్న వారు, సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కార్యదర్శి బండి నర్సయ్య, జిల్లా కోశాధికారి శ్యామల దేవేందర్, సిపిఐ ములుగు మండలం కార్యదర్శి ముత్యాల రాజు,జక్కుల అయిలయ్య,శ్యాంసుందర్, ఇంజం కొమురయ్య, సర్వేశ్వరరావు,కంగల రామయ్య, అజయ్, దేవేందర్, మల్లమ్మ,కొయ్యడ లక్ష్మి, పద్మ,స్వరూప,రవి, దేవేందర్,మల్లు, తదితరులు పాల్గొన్నారు

## ఛత్తీస్‌గఢ్‌దండకారణ్యంలో మరోసారి కాల్పుల మోత మోగింది.

### ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి పోలీసులుకు మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు...

### ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్ లో మావోయిస్టు అగ్రనేతలు మృతి

ములుగు జిల్లా బ్యూరో ఏప్రిల్ 16( పల్లె వెలుగు) రాయ్‌పుర్: ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మరోసారి కాల్పుల మోత మోగింది. బస్తర్ ప్రాంతంలోని అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టు కీలక నేతలు మ ృతిచెందారు. వీరి తలలపై రూ.13లక్షల రికార్డు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. కొండగావ్-నారాయణ్‌పుర్ సరిహద్దులోని అడవుల్లో మావోయిస్టులు నక్కినట్లు సమాచారం రావడంతో భద్రతా సిబ్బంది యాంటీ-నక్సల్స్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో బలగాలను చూసిన మావోయిస్టులు కాల్పులు జరిపారు. భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరపడంతో వారు పరారయ్యారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో రెండు మ ృతదేహాలు, ఏకే-47 తుపాకీని బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మ ృతులను మావోయిస్టు అగ్ర నేత, కమాండర్ హల్దార్, ఏరియా కమిటీ సభ్యుడు రామి అని గుర్తించారు. హల్దార్‌పై రూ.8లక్షలు, రామిపై రూ.5లక్షల రివార్డు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఈ అటవీ ప్రాంతంలో గాలింపు కొనసాగుతోందని బస్తర్ రేంజ్ ఐజీ పి.సుందర్‌రాజ్ వెల్లడించారు. తాజా ఎన్‌కౌంటర్‌తో కలిపి ఈ ఏడాది ఇప్పటివరకు 140 మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్లలో మ ృతిచెందారు. వీరిలో ఒక్క బస్తర్ డివిజన్‌లోనే 123 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు.



# వెల్దండ మండల వాసికి గిన్నిస్ రికార్డు

వెల్దండ మండల కంటోనిపల్లి గ్రామానికి చెందిన అయినాల దేనియల్ రాజు 2024 డిసెంబర్ 1 న హైదరాబాదులోని అగస్టీన్ దండంగి వేణుగోపాల్ హల్లేల్ సంగీత పాఠశాలలో1046 మందితో ఒకే టైంలో గంటపాటు ఆన్లైన్లో నాన్ స్టాప్ కీబోర్డు ప్లే ఈవెంట్ ను హల్లెలు మ్యూజిక్స్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది అనంతరం గిన్నిస్లో చోటు కోసం పంపింది దీంతో



గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధులు అయినాల దేనియల్ రాజుని ఎంపిక చేయడంతో హైదరాబాదులోని మణికొండ లో నిర్వహించిన ప్రోగ్రాంలో సంస్థ ప్రతినిధుల చేతుల మీదుగా అయినాల దేనియల్ రాజు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్స్ అండ్ మెడల్ ని అందుకోవడం ఎంతో గర్వకరణం అన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com